అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్లపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:06 సంచిక :35 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 12 - అక్టోంబర్ - 2025

## చొరబాట్ల వల్లే ముస్లిం జనాభా అసాధారణంగా పెరుగుతోంది: అమిత్ షా



- దేశంలో కొన్ని ప్రాంతాల్లో జనాభా మార్పులకు చొరబాట్లే కారణమన్న అమిత్ షా
- కొన్ని పార్టీలు చొరబాటుదారులను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయని ఆరోపణ
- అసోం, పశ్చిమ బెంగాల్‌లో ముస్లిం జనాభా అసాధారణ వృద్ధి అని వెల్లడి
- చొరబాట్లు దేశ భద్రతకు, ప్రజాస్వామ్యానికి పెను ముప్పుగా అభివర్ణన
- సరిహద్దు భద్రతలో రాష్ట్ర ప్రభుత్వాల సహకారం తప్పనిసరి అని స్పష్టీకరణ

2లో

# పప్పుధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి లక్ష్యంగా...

## 'ఆత్మనిర్భరత మిషన్' ప్రారంభం

2లో

2030-31 నాటికి పప్పుధాన్యాల ఉత్పత్తిని 350 లక్షల టన్నులకు పెంచడమే లక్ష్యం.

సాగు విస్తీర్ణాన్ని పెంచడానికి 88 లక్షల ఉచిత విత్తన కిట్‌లను రైతులకు అందించాలని ప్రణాళిక.

కందులు, మినుములకు కనీస మద్దతు ధర పై 100% కొనుగోలుకు హామీబీ 1,000 ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు లక్ష్యం.




ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశంలో పప్పుధాన్యాల ఉత్పత్తిని పెంచడానికి మరియు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి ఉద్దేశించిన 'పప్పు ధాన్యాల ఆత్మనిర్భరత మిషన్'ను ఈ రోజు (అక్టోబర్ 11, 2025) లాంఛనంగా ప్రారంభించింది. ఈ ప్రతిష్ఠాత్మక మిషన్ యొక్క మిగతా..2లో

## నాకేమీ తొందర లేదు, నా తల రాత ఏమిటో నాకు తెలుసు


2

- ఈ ఏడాది చివరలో సీఎం మార్పు ఉంటుందని ప్రచారం
- అన్నింటికి కాలమే సమాధానం చెబుతుందన్న డీకే శివకుమార్
- ముఖ్యమంత్రి పదవి చేపట్టాలనే ఆశ ఉందని పరోక్షంగా తెలియజేసిన డీకే

తనకేమీ తొందర లేదని, తన తలరాత ఏమిటో తనకు బాగా తెలుసని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు. కొంతకాలంగా కర్ణాటకలో ముఖ్యమంత్రి మిగతా..2లో

## పొత్తుకు నో అన్నారని... బీహార్‌లో భారీ ప్లాన్‌తో బరిలోకి ఒవైసీ ఎంఐఎం పార్టీ!


2

- బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం సంచలన నిర్ణయం
- ఏకంగా 100 స్థానాల్లో పోటీ చేసేందుకు ప్రణాళిక
- 'ఇండియా' కూటమి నుంచి పొత్తుకు స్పందన కరవు
- రాష్ట్రంలో మూడో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగడమే లక్ష్యం
- గత ఎన్నికల్లో ఐదు స్థానాలు గెలుచుకున్న ఎంఐఎం

బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఎంఐఎం పార్టీ కీలక నిర్ణయం తీసు కుంది. రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో ఏకంగా 100 స్థానాల్లో పోటీ చేయాలని యోచిస్తు న్నట్లు ప్రకటించింది. 'ఇండియా' కూటమి నుంచి పొత్తు కోసం చేసిన ప్రయత్నాలు ఫలించక పోవడంతో, ఒంటరిగా తమ బలాన్ని మిగతా..2లో

# బీసీ రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే


- 42% కోటా కోసం సుప్రీంకోర్టుకు వెళ్లనున్న తెలంగాణ ప్రభుత్వం
- 42% రిజర్వేషన్ల జీవో పై హైకోర్టు మధ్యంతర స్టేబీ ట్రిపుల్ టెస్ట్ ఉల్లంఘనపై అభ్యంతరం.
- హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం.
- రిజర్వేషన్ల అంశం తేలేవరకు, 50% మించకుండా పాత విధానంలో స్థానిక ఎన్నికలు నిర్వహించుకోవచ్చని కోర్టు స్పష్టం.




: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే

విధించిన నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లాల ని నిర్ణయించింది. స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతు లకు (బీసీలకు) 42 శాతం రిజ ర్వేషన్లు కల్పిస్తూ ప్రభు త్వం జారీ చేసిన జీఓ 9 పై హైకోర్టు మధ్యంతర ఉత్త ర్వులు జారీ చేయడంతో ఈ వివాదం మొదలైంది. ఈ రిజ ర్వేషన్ల పెంపుతో గతా..2లో

## ఏపీలో లక్ష కోట్లకు పైగా పెట్టుబడులు


2లో

భారీ పరిశ్రమలు, పర్యాటక రంగంలో నవ శకానికి కేబినెట్ ఆమోదం

- దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్ హబ్‌గా విశాఖకు స్థానం
- రక్షణ, తయారీ రంగాలలో నూతన పరిశ్రమల ఏర్పాటు
- గ్రీన్ ఎనర్జీ, పర్యాటక రంగానికి ఊతం
- రాజధాని నిర్మాణంతో పాటు పాలనా సంస్కరణలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. ముఖ్య మంత్రి అధ్యక్షతన సమావేశమైన మంత్రిమండలి, ఏకంగా రూ. 1.27 లక్షల కోట్లకు పైగా విలువైన భారీ పెట్టుబడుల ప్రతిపాదనలకు మిగతా..2లో

## రష్యా, చైనా కీలక ప్రతినిధుల సమక్షంలో... అత్యంత శక్తిమంతమైన క్షిపణిని ప్రదర్శించిన ఉత్తర కొరియా


2

- వర్కర్స్ పార్టీ 80వ వార్షికోత్సవం సందర్భంగా ఉత్తర కొరియా భారీ సైనిక కవాతు
- పరేడ్‌లో అత్యంత శక్తిమంతమైన హ్వాసోంగ్-20 క్షిపణి ప్రదర్శన
- తమ సైనికులపై కిమ్ జాంగ్ ఉన్ ప్రశంసలు

## పాక్ హనీట్రాప్‌లో చిక్కిన రాజస్థాన్ వ్యక్తి.. ఆర్మీ రహస్యాల లీక్!


2

- రాజస్థాన్‌లో పాక్ ఐఎస్ఐ ఏజెంట్‌గా పనిచేస్తున్న వ్యక్తి అరెస్ట్
- సోషల్ మీడియా హనీట్రాప్‌లో చిక్కుకున్న నిందితుడు మంగత్ సింగ్
- అల్వార్ ఆర్మీ కంటోన్మెంట్ రహస్యాలు పాకిస్థాన్‌కు లీక్
- సమాచారం అందించినందుకు భారీగా డబ్బులు అందుకున్న వైనం
- అఫీషియల్ సీక్రెట్స్ యాక్ట్ కింద కేసు నమోదు చేసిన అధికారులు

## దుర్గగుడి చీరల వేలంలో రికార్డు.. ఏకంగా రూ. 8.15 కోట్లకు టెండర్ ఖరారు


2

- దుర్గమ్మ చీరల టెండర్‌తో భారీగా పెరిగిన ఆలయ ఆదాయం
- ఏడాదికి రూ. 8.15 కోట్లకు టెండర్ కైవసం చేసుకున్న గుంటూరు సంస్థ
- గతంతో పోలిస్తే ఏకంగా రూ. 2.50 కోట్లకు పైగా అదనపు రాబడి
- పారదర్శకంగా బహిరంగ వేలం నిర్వహించిన ఆలయ అధికారులు
- రాబోయే రెండేళ్లపాటు చీరల సేకరణ బాధ్యత కొత్త సంస్థదే

# అన్నదాతకు ఊరట

## అమరావతి రైతులకు పెండింగ్ కౌలు నిధులు విడుదల చేసిన ప్రభుత్వం

- భూ సమీకరణ రైతులకు చెల్లించాల్సిన వార్షిక కౌలులో పెండింగ్‌లో ఉన్న బకాయిలను ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది.
- దాదాపు 495 మంది రైతులకు సంబంధించి రూ. 6.64 కోట్లకు పైగా కౌలు నిధులను వారి బ్యాంకు ఖాతాల్లో సీఆర్‌డీఏ జమ చేసింది.
- సాంకేతిక కారణాలు, వారసత్వ సమస్యలతో నిలిచిన 9వ, 10వ, 11వ సంవత్సరాల కౌలు మొత్తాలను ఇప్పుడు పరిష్కరించి చెల్లించారు.
- రాజధాని నిర్మాణం తిరిగి ప్రారంభమైన నేపథ్యంలో, భూములిచ్చిన అన్నదాతలకు హామీల అమలులో జాప్యం జరగదని ప్రభుత్వం స్పష్టం చేసింది.
- ఖాతాల్లోకి కౌలు నిధులు జమ, పెండింగ్ సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం




2లో

అమరావతి : రాజధాని అమరావతి నిర్మాణానికి భూములను త్యాగం చేసిన రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీపికబురు అందించింది. భూ సమీకరణ పథకం కింద భూములిచ్చిన రైతులు, భూ యజమానులకు చెల్లించాల్సిన వార్షిక కౌలు బకాయిలను ప్రభుత్వం మిగతా..2లో

## 'ఆమె సూర్యుడిని కబళించింది' పుస్తకాన్ని ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్




- లక్ష్మీ పురి రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించిన పవన్
- పుస్తకాలు చదవడం వల్లే మానసిక పరిపక్వత వస్తుందన్న పవన్
- పవన్ కల్యాణ్ తన అభిమాన నాయకుడని చెప్పిన మంత్రి సత్యకుమార్

2లో

అమరావతి : పుస్తకాలు చదవడం ద్వారానే మానసిక పరిపక్వత సాధ్యమవుతుందని, తన జీవితంపై పుస్తకాల ప్రభావం ఎంతో ఉందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఏ విషయంలోనైనా సమతుల్యత పాటించడం చాలా ముఖ్యమని, తన ఆలోచనలను ఇతరు లతో మిగతా..2లో

## కల్తీ మద్యం గుర్తించేందుకు కొత్త యాప్ తీసుకువస్తున్నాం : మంత్రి కొల్లు రవీంద్ర


2

- కల్తీ మద్యం గుర్తింపునకు ఏపీఏటీఎస్ ప్రత్యేక యాప్
- బాటిల్ లేబుల్ స్కాన్ చేస్తే తయారీ తేదీ, క్వాలిటీ వివరాలు
- మాజీ మంత్రి పేర్ని నానిపై కొల్లు రవీంద్ర తీవ్ర విమర్శలు
- ఓటమి తర్వాతే పేర్ని నాని మానసిక దెబ్బతింది
- కల్తీ మద్యం కేసుపై నాలుగు స్వతంత్ర బృందాలతో దర్యాప్తు
- ఫేక్ న్యూస్ వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

## రష్యా, చైనా కీలక ప్రతినిధుల సమక్షంలో...

## అత్యంత శక్తిమంతమైన క్షిపణిని ప్రదర్శించిన ఉత్తర కొరియా

అంతర్జాతీయంగా తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నప్పటికీ ఉత్తర కొరియా తన సైనిక శక్తిని ప్రదర్శించడంలో వెనక్కి తగ్గడం లేదు. రష్యా, చైనా వంటి అగ్రరాజ్యాల మద్దతుతో మరింత ధీమాగా కనిపిస్తున్న ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్, తాజాగా తన అమ్ములపొదిలోని అత్యంత శక్తిమంతమైన ఆయుధాన్ని ప్రపంచానికి పరిచయం చేశారు. అధికార వర్కర్స్ పార్టీ 80వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం రాత్రి ప్యాంగ్యాంగ్‌లో భారీ స్థాయిలో నిర్వహించిన సైనిక కవాతులో ఈ ఆయుధ ప్రదర్శన చోటుచేసుకుంది. ఈ కార్యక్రమానికి రష్యా, చైనాలకు చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధులు హాజరుకావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భారీ సైనిక కవాతులో 'హ్వాసోంగ్-20' అనే సరికొత్త ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని (ఐసీబీఎం) ఉత్తర కొరియా ప్రదర్శించింది. దీనిని తమ వద్ద ఉన్న 'అత్యంత శక్తిమంతమైన అణ్వస్త్ర వ్యూహాత్మక ఆయుధ వ్యవస్థ'గా అక్కడి ప్రభుత్వ మీడియా అభివర్ణించింది. ఈ క్షిపణితో పాటు సుదూర లక్ష్యాలను ఛేదించే క్రూయిజ్ క్షిపణులు, డ్రోన్ లాంచ్ వాహనాలు, భూమి నుంచి గగనతలానికి, భూమి నుంచి భూమికి ప్రయోగించే ఇతర క్షిపణులను కూడా కవాతులో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి రష్యా భద్రతా మండలి డిప్యూటీ హెడ్ దిమిత్రి మెద్వెదేవ్, చైనా ప్రధాని లీ చియాంగ్, వియత్నాం నేత టో లామ్ వంటి వారు కిమ్ పక్కనే కూర్చొని వీక్షించారు. ఈ సందర్భంగా కిమ్ జాంగ్ ఉన్ మాట్లాడుతూ, తమ సైన్యం అజేయమైనదని, దేశ భవిష్యత్తు కోసం పార్టీ చేస్తున్న ప్రయత్నాలకు రెట్టింపు బలాన్ని ఇస్తోందని అన్నారు. అంతర్జాతీయ న్యాయం కోసం విదేశీ యుద్ధ క్షేత్రాల్లో తమ దళాలు ప్రదర్శిస్తున్న వీరోచిత పోరాట స్ఫూర్తి అద్భుతమని ఆయన పరోక్షంగా ఉక్రెయిన్‌లో రష్యా తరపున పోరాడుతున్న ఉత్తర కొరియా సైనికులను ఉద్దేశించి ప్రశంసలు కురిపించారు. రష్యా కోసం పోరాడుతూ దాదాపు 600 మంది ఉత్తర కొరియా సైనికులు మరణించారని, వేలమంది గాయపడ్డారని దక్షిణ కొరియా గతంలో వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ సైనిక ప్రదర్శనను కేవలం ఒక వేడుకగా కాకుండా, ఈ ప్రాంతంలో మారుతున్న రాజకీయ సమీకరణాలకు బలమైన సంకేతంగా చూడాలని హార్వర్డ్ యూనివర్సిటీ ఆసియా సెంటర్ విజిటింగ్ స్కాలర్ సియాంగ్-హ్యాన్ లీ విశ్లేషించారు. అమెరికాతో దక్షిణ కొరియా బంధం బలపడిన కొద్దీ, దానికి ప్రతిగా తమ గడ్డపై కూడా ఒక శక్తిమంతమైన త్రైపాక్షిక కూటమి ఏర్పడుతోందనే గట్టి హెచ్చరికను ఈ కవాతు పంపుతోందని ఆయన అభిప్రాయపడ్డారు.

## పాక్ హనీట్రాప్‌లో

## చిక్కిన రాజస్థాన్ వ్యక్తి.. ఆర్మీ రహస్యాల లీక్!

పాకిస్థాన్ ఐఎస్ఐ కోసం గూఢచర్యం చేస్తున్నాడన్న ఆరోపణలతో రాజస్థాన్‌లోని అల్వార్‌కు చెందిన ఒక వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. సోషల్ మీడియాలో ఒక మహిళ వలపు వలలో చిక్కుకున్న అతడు దేశ భద్రతకు సంబంధించిన కీలక సమాచారాన్ని పాకిస్థాన్‌కు చేరవేసినట్లు అధికారులు గుర్తించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అల్వార్ నివాసి అయిన మంగత్ సింగ్ అనే వ్యక్తి గత రెండేళ్లుగా పాకిస్థాన్ హ్యాండ్లర్లతో సంబంధాలు కొనసాగిస్తున్నట్లు రాజస్థాన్ ఇంటెలిజెన్స్ వర్గాలు తెలిపాయి. జాతీయ రాజధాని ప్రాంతంలో అత్యంత కీలకమైన అల్వార్ ఆర్మీ కంటోన్మెంట్‌తో పాటు, ఇతర వ్యూహాత్మక ప్రాంతాల వివరాలను అతను శత్రుదేశానికి పంపినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. సోషల్ మీడియాలో 'ఇషా శర్మ' అనే నకిలీ పేరుతో ఒక పాకిస్థానీ మహిళా ఏజెంట్ మంగత్ సింగ్‌ను వలవేసినట్లు దర్యాప్తులో తేలింది. మాటలతో నమ్మించి, డబ్బు ఆశ చూపి, అతని నుంచి సైనిక రహస్యాలను రాబట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సమాచారం అందించినందుకు గాను, అతనికి పెద్ద మొత్తంలో డబ్బు ముట్టినట్లు ఆధారాలు లభించాయి. రాష్ట్రంలోని వ్యూహాత్మక ప్రదేశాల వద్ద అనుమానాస్పద కార్యకలాపాలపై నిఘా పెట్టిన ఇంటెలిజెన్స్ అధికారులు, మంగత్ సింగ్ కదలికలను పసిగట్టారు. అతని ఫోన్‌ను టెక్నికల్‌గా విశ్లేషించిన తర్వాత, అక్టోబర్ 10న అతడిని అరెస్ట్ చేశారు. "అరెస్ట్ అయ్యేంత వరకు కూడా అతను పాక్ హ్యాండ్లర్లకు సమాచారం పంపుతూనే ఉన్నాడు. రెండు పాకిస్థానీ నంబర్లతో నిరంతరం టచ్‌లో ఉన్నాడు. నిధులు ఎలా అందాయనే దానిపై దర్యాప్తు చేస్తున్నాం" అని ఇంటెలిజెన్స్ డీజీ రాజేశ్ మీల్ తెలిపారు.

## దుర్గగుడి చీరల వేలంలో రికార్డు..

## ఏకంగా రూ. 8.15 కోట్లకు టెండర్ ఖరారు

ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ అమ్మవారికి భక్తులు సమర్పించే చీరల ద్వారా ఆలయానికి వచ్చే ఆదాయం రికార్డు స్థాయిలో పెరిగింది. పూర్తి పారదర్శకంగా నిర్వహించిన బహిరంగ వేలం ద్వారా ఆలయ ఖజానాకు భారీగా రాబడి సమకూరింది. గతంతో పోలిస్తే ఏడాదికి ఏకంగా రూ. 2.50 కోట్లకు పైగా అదనపు ఆదాయం రావడం గమనార్హం. శుక్రవారం ఆలయ మహామండపంలో నిర్వహించిన చీరల సేకరణ టెండర్ల ప్రక్రియలో గుంటూరుకు చెందిన శ్రీ పావని కలెక్షన్స్ సంస్థ ఏడాదికి రూ. 8.15 కోట్లకు టెండర్‌ను దక్కించుకుంది. రాబోయే రెండేళ్లపాటు అమ్మవారికి భక్తులు సమర్పించే పట్టు, కాటన్, సాధారణ చీరలతో పాటు జాకెట్ ముక్కలను ఈ సంస్థ సేకరించనుంది. ఈ టెండర్ ప్రక్రియలో మొత్తం మూడు సంస్థలు పోటీపడగా, శ్రీ పావని కలెక్షన్స్ అత్యధిక మొత్తానికి పాడి దక్కించుకుంది. గతంలో రెండేళ్ల కాలానికి ఓ ప్రైవేటు సంస్థ ఏడాదికి కేవలం రూ. 5.50 కోట్ల చొప్పున మాత్రమే చీరల సేకరణ కాంట్రాక్టును అప్పగించారు. అయితే, తాజాగా నిర్వహించిన పారదర్శక వేలం పాటతో ఆలయ ఆదాయం ఒక్కసారిగా 35 శాతం పెరిగింది. ఈ వ్యూహాత్మక చర్యతో రాబోయే రెండేళ్లలో ఆలయానికి సుమారు రూ. 16.30 కోట్ల ఆదాయం సమకూరనుంది. కమిషనర్ రామచంద్రమోహన్ సూచన మేరకు పక్కా ప్రణాళికతో, పూర్తి పారదర్శకంగా ఈ టెండర్లను నిర్వహించామని ఆలయ ఈఓ శ్రీనాయక్ తెలిపారు. గతంలో ఈ టెండర్ల విషయంలో లాబీయింగ్ జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్న నేపథ్యంలో ఈసారి ఎలాంటి విమర్శలకు తావివ్వకుండా బహిరంగ వేలం నిర్వహించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

## అన్నదాతకు ఊరట: అమరావతి రైతులకు

## పెండింగ్ కౌలు నిధులు విడుదల చేసిన ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

తాజాగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. సాంకేతిక లోపాలు, ఇతర పరిపాలనాపరమైన చిక్కుల కారణంగా గత కొన్ని నెలలుగా నిలిచిపోయిన ఈ చెల్లింపులు పూర్తి కావడంతో రాజధాని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ ఈ చెల్లింపులకు సంబంధించిన ప్రకటనను విడుదల చేసింది. రైతులకు కౌలు చెల్లింపు ప్రక్రియలో గతంలో అనేక సాంకేతిక సమస్యలు తలెత్తాయి. ముఖ్యంగా, రైతుల బ్యాంకు ఖాతాల అనుసంధానంలో లోపాలు, కొంతమంది రైతులు తమ ప్లాట్లను విక్రయించడం, అలాగే మరణించిన రైతుల వారసులకు సంబంధించిన ధ్రువపత్రాలు సకాలంలో అధికారులకు అందకపోవడం వంటి కారణాల వల్ల దాదాపు 495 మంది రైతులకు 9వ, 10వ, 11వ సంవత్సరాలకు సంబంధించిన కౌలు సొమ్ము పెండింగ్‌లో ఉంది. అధికారులు ఈ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి, పెండింగ్‌లో ఉన్న రూ. 6.64 కోట్లకు పైగా మొత్తాన్ని తాజాగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, రాజధాని పనులు తిరిగి ప్రారంభమైన నేపథ్యంలో, భూములను త్యాగం చేసిన రైతులకు న్యాయం చేయడంలో ఎలాంటి జాప్యం జరగకూడదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ చెల్లింపులు పూర్తవడంతో, తమకు రావాల్సిన ఆర్థిక సహాయం అందిందని రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రాజధాని ప్రాంతంలో అభివృద్ధి పనులు వేగం పుంజుకుంటున్న ఈ తరుణంలో, ప్రభుత్వ తాజా నిర్ణయం అమరావతి రైతాంగానికి మరింత భరోసా కల్పిస్తోంది.

## నాకేమీ తొందర లేదు, నా తల రాత ఏమిటో నాకు తెలుసు

మొదటి పేజీ తరువాయి

మార్పు అంశంపై చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది చివరలో ముఖ్యమంత్రి మార్పు ఉండవచ్చనే కథనాలు వస్తుండగా డీకే శివకుమార్ స్పందించారు. రెండున్నరేళ్ల అనంతరం ముఖ్యమంత్రి పీఠం మార్పు ఉంటుందని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రచారం జరుగుతోంది.అన్నింటికీ కాలమే సమాధానం చెబుతుందని డీకే శివకుమార్ అన్నారు. తనకు ముఖ్యమంత్రి పదవిని చేపట్టాలనే ఆశ ఉందని ఆయన పలుసార్లు చెప్పారు. ప్రస్తుతం రెండున్నరేళ్లు పూర్తి చేసుకున్న 50 శాతం మంది మంత్రులను తొలగించి కొత్త వారికి అవకాశం ఇస్తారనే కథనాలు వినిపిస్తున్నాయి. నవంబర్ నెలలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి మార్పు అంశం మరోసారి తెరపైకి వచ్చింది.

## పొత్తుకు నో అన్నారని...

## బీహార్‌లో భారీ ప్లాన్‌తో బరిలోకి ఒవైసీ ఎంఐఎం పార్టీ!

మొదటి పేజీ తరువాయి

నిరూపించుకోవాలని ఆ పార్టీ నిర్ణయించింది. ఈ పరిణామం బీహార్ రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఐదు రెట్లు ఎక్కువ స్థానాల్లో పోటీకి దిగుతున్నామని ఎంఐఎం బీహార్ రాష్ట్ర అధ్యక్షుడు అఖ్తరుల్ ఇమాన్ శనివారం వెల్లడించారు. రాష్ట్రంలో ఎన్డీఏ, మహాఘట్‌బంధన్ (ఇండియా కూటమి) కూటములకు ప్రత్యామ్నాయంగా మూడో రాజకీయ శక్తిగా ఎదగడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. "మా ఉనికిని ఇటు ఎన్డీఏ, అటు మహాఘట్‌బంధన్ గుర్తించేలా చేస్తాం. మా బలాన్ని తక్కువ అంచనా వేయలేరు" అని ఆయన అన్నారు. పొత్తు కోసం గతంలో ఆర్జేడీ అధినేతలు లాలూ ప్రసాద్ యాదవ్, తేజస్వి యాదవ్‌లకు తాను లేఖ రాసినా వారి నుంచి ఎలాంటి సమాధానం రాలేదని అఖ్తరుల్ ఇమాన్ తెలిపారు. "వారి నుంచి స్పందన లేనప్పుడు, మా పార్టీ బలాన్ని విస్తరించుకోవడానికి మేము అన్ని విధాలా ప్రయత్నించాలి. ఇప్పటికే కొన్ని భావసారూప్యత కలిగిన పార్టీలతో మూడో ఫ్రంట్ ఏర్పాటు విషయమై చర్చిస్తున్నాం. మరికొన్ని రోజుల్లో దీనిపై పూర్తి స్పష్టత వస్తుంది" అని ఆయన వివరించారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఐఎం ఐదు స్థానాల్లో గెలిచి అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే, ఆ తర్వాత నలుగురు ఎమ్మెల్యేలు ఆర్జేడీలో చేరడంతో ప్రస్తుతం అఖ్తరుల్ ఇమాన్ మాత్రమే పార్టీ ఏకైక శాసనసభ్యుడిగా కొనసాగుతున్నారు. బీహార్‌లో 17 శాతానికి పైగా ఉన్న ముస్లిం జనాభాలో లక్ష్యంగా చేసుకుని ఎంఐఎం తమ వ్యూహాలను పదునుపెడుతోంది. ఇటీవల పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ కూడా సీమాంచల్ ప్రాంతంలో పర్యటించి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. బీహార్‌లోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఎంఐఎం పోటీతో సెక్యులర్ ఓట్లు చీలి బీజేపీకి లాభం చేకూరుతుందని విపక్షాలు ఆరోపిస్తుండగా, తమ పార్టీ ఏ కూటమికి 'బీ-టీమ్' కాదని ఎంఐఎం నేతలు స్పష్టం చేస్తున్నారు.

# పప్పుధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి లక్ష్యంగా...

మొదటి పేజీ తరువాయి




ప్రధాన లక్ష్యం 2030-31 నాటికి పప్పుధాన్యాల ఉత్పత్తిలో దేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడం. ఈ మిషన్ 2025-26 ఆర్థిక సంవత్సరం నుండి 2030-31 వరకు ఆరు సంవత్సరాల పాటు అమలు చేయబడుతుంది.ఈ మిషన్ కోసం కేంద్ర కేబినెట్ మొత్తం ? 11,440 కోట్ల భారీ పెట్టుబడిని ఆమోదించింది. మిషన్ ద్వారా 2030-31 నాటికి పప్పుధాన్యాల ఉత్పత్తిని 350 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు, ఇది ప్రస్తుత అంచనా ఉత్పత్తి కంటే గణనీయంగా ఎక్కువ. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి, పప్పుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని 275 లక్షల హెక్టార్ల నుండి 310 లక్షల హెక్టార్లకు పెంచాలని మరియు పంట ఉత్పాదకతను హెక్టారుకు 1,130 కేజీలకు పెంచాలని ప్రణాళిక రూపొందించారు. ఈ పథకం కింద రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. అధిక దిగుబడినిచ్చే మరియు తెగుళ్లను తట్టుకునే రకాల విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడానికి సుమారు 88 లక్షల ఉచిత విత్తన కిట్లను రైతులకు పంపిణీ చేయనున్నారు. సాగు విస్తీర్ణాన్ని పెంచడానికి, ముఖ్యంగా వరి పండించిన తర్వాత ఖాళీగా ఉండే పొలాలలో మరియు ఇతర అనుకూలమైన భూముల్లో అదనంగా 35 లక్షల హెక్టార్లలో పప్పుధాన్యాల సాగును ప్రోత్సహిస్తారు. ఉత్పత్తితో పాటు, పంట కోత అనంతర నష్టాలను తగ్గించడానికి కూడా ఈ మిషన్ దృష్టి సారిస్తుంది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా సుమారు 1,000 ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ యూనిట్లకు గరిష్ఠంగా ? 25 లక్షల వరకు ప్రభుత్వ సబ్సిడీని కూడా అందించనున్నారు. అంతేకాకుండా, మార్కెట్ హెచ్చుతగ్గుల నుండి రైతులను రక్షించడానికి, రాబోయే నాలుగు సంవత్సరాలలో కందులు, మినుములు మరియు మసూర్ వంటి ముఖ్యమైన పప్పుధాన్యాలను కనీస మద్దతు ధర (ఎమ్మెస్పీ) కు 100% కొనుగోలు హామీని ప్రభుత్వం అందిస్తుంది. తద్వారా దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, రైతులకు ఆర్థిక భద్రత కల్పించడం ఈ మిషన్ యొక్క అంతిమ లక్ష్యం.

# ఏపీలో లక్ష కోట్లకు పైగా పెట్టుబడులు

మొదటి పేజీ తరువాయి



ఆమోదం తెలుపుతూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఐటీ, విద్యుత్, తయారీ, రక్షణ మరియు పర్యాటక రంగాలలో ఈ పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయి. ఈ నిర్ణయంతో దాదాపు 70 వేలకు పైగా యువతకు కొత్తగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ముఖ్యంగా, విశాఖపట్నం కేంద్రంగా అపారమైన డేటా సెంటర్లను నెలకొల్పడానికి గూగుల్ టెక్ దిగ్గజ సంస్థల అనుబంధ సంస్థలకు అనుమతులు ఇవ్వడం రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిగా (ఎఫ్‌డీఐ) పరిగణించబడుతోంది. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఉత్తేజాన్ని, పారిశ్రామిక వేత్తలకు నమ్మకాన్ని ఇస్తుందని ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్రంలో డేటా మరియు డిజిటల్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే లక్ష్యంతో, కేబినెట్ అత్యంత భారీ ప్రాజెక్టుకు ఆమోదముద్ర వేసింది. గూగుల్ టెక్నాలజీ దిగ్గజానికి చెందిన అనుబంధ సంస్థ దాదాపు రూ. 87 వేల కోట్లకు పైగా వ్యయంతో విశాఖపట్నం కేంద్రంగా మూడు క్యాంపస్‌లలో మెగా డేటా సెంటర్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్ట్ రాష్ట్రానికి వచ్చిన అత్యధిక విదేశీ పెట్టుబడిగా రికార్డు సృష్టించనుంది. ఈ నిర్ణయం ద్వారా విశాఖ నగరం 'డేటా వ్యాలీ'గా రూపాంతరం చెందనుంది. ఈ భారీ పెట్టుబడి ఐటీ రంగంలో, అటు ఇతర అనుబంధ సేవల రంగంలో వేలాది మందికి ఉపాధి కల్పించి, రాష్ట్ర సాంకేతిక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయనుంది. ప్రభుత్వం నిర్దేశించిన వివిధ ప్రాంతాలలో కొత్తగా పరిశ్రమలు స్థాపించేందుకు మంత్రిమండలి అనుమతి ఇచ్చింది. ముఖ్యంగా, రక్షణ రంగంలో దేశంలోనే కీలకమైన సంస్థ అయిన బీడీఎల్ (భారత్ డైనమిక్స్ లిమిటెడ్) సంస్థకు రక్షణ ఉత్పత్తి యూనిట్ ఏర్పాటు కోసం ప్రకాశం జిల్లాలో భూమిని కేటాయించడం జరిగింది. అదే విధంగా, రిలయన్స్ వంటి బహుళజాతి సంస్థలకు కర్నూలు జిల్లా ఓర్వకల్లులో ఫుడ్ ప్రాసెసింగ్ మరియు ఎఫ్ఎంసీజీ (ఎఫ్ఎంసీజీ) ఉత్పత్తుల తయారీ యూనిట్లకు అనుమతి ఇచ్చారు. ఈ పరిశ్రమల స్థాపనతో స్థానికంగా వేలాది మందికి ఉద్యోగావకాశాలు మెరుగుపడటంతో పాటు, ఆయా ప్రాంతాల పారిశ్రామిక అభివృద్ధి వేగవంతం కానుంది. రాష్ట్రంలో పర్యావరణహిత విద్యుత్ ఉత్పత్తిని పెంచేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. దీనిలో భాగంగా, సౌర విద్యుత్ మరియు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దాదాపు 12 వేల కోట్లకు పైగా విలువైన ఈ శక్తి ప్రాజెక్టులు రాష్ట్ర విద్యుత్ అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషించనున్నాయి. మరోవైపు, రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారు. హోటళ్లు, రిసార్టులు ఏర్పాటు చేసే సంస్థలకు ప్రోత్సాహకాలు కల్పించేందుకు పర్యాటక పాలసీలో సవరణలు చేశారు. ఈ చర్యలు అంతర్జాతీయ పర్యాటక సంస్థల పెట్టుబడులను ఆకర్షించి, పర్యాటక రంగాన్ని రాష్ట్ర ఆదాయ వనరులలో ప్రధాన స్థానంలో నిలపడానికి దోహదపడతాయి. రాష్ట్రంలో పాలనా సౌలభ్యం, రాజధాని పునర్నిర్మాణంపై కూడా కేబినెట్ దృష్టి సారించింది. అమరావతిలో రాజ్‌భవన్ (గవర్నర్ నివాసం) నిర్మాణానికి అవసరమైన నిధులకు ఆమోదం లభించింది. అదే విధంగా, రాష్ట్రంలో వ్యాపారానుకూలతను (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) మెరుగుపరిచేందుకు వివిధ సాంకేతిక పాలసీలలో సవరణలు చేశారు. ఈ సవరణల ద్వారా ఐటీ కంపెనీలు తక్కువ సమయంలో తమ కార్యకలాపాలను ప్రారంభించేందుకు అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుంది. జలవనరుల శాఖ ఆధ్వర్యంలో పలు భారీ, మధ్యస్థాయి ప్రాజెక్టులకు నిధులు కేటాయించడం ద్వారా రాష్ట్రంలో నీటిపారుదల రంగాన్ని బలోపేతం చేసేందుకు కూడా కీలక నిర్ణయం తీసుకున్నారు.


## బీసీ రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే

మొదటి పేజీ తరువాయి

మొత్తం రిజర్వేషన్లు 50 శాతం పరిమితిని మించుతున్నాయని పిటిషనర్లు హైకోర్టులో అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది సుప్రీంకోర్టు 'ట్రిపుల్ టెస్ట్' నిబంధనలకు విరుద్ధమని వాదించారు. ఈ వాదనను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు, 42 శాతం రిజర్వేషన్ల జీవోపై స్టే విధించింది. అయితే, పాత విధానంలో (50% రిజర్వేషన్లు మించకుండా) ఎన్నికలను నిర్వహించుకోవచ్చని కోర్టు స్పష్టం చేసింది. దీంతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరిగిన చర్చల అనంతరం, 42 శాతం రిజర్వేషన్ల లక్ష్యానికి కట్టుబడి ఉన్నామని ప్రభుత్వం ప్రకటించింది. హైకోర్టు స్టేను సవాలు చేస్తూ, త్వరలో (సోమవారం నాటికి) సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ) దాఖలు చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలో నిర్వహించిన కుల సర్వే డేటాను ఆధారంగా చేసుకుని ఈ రిజర్వేషన్లు కల్పించామని సుప్రీంకోర్టులో వాదనలు వినిపించడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ న్యాయపరమైన పోరాటం స్థానిక సంస్థల ఎన్నికల భవితవ్యాన్ని నిర్ణయించనుంది.

## చొరబాట్ల వల్లే ముస్లిం జనాభా

## అసాధారణంగా పెరుగుతోంది: అమిత్ షా




దేశంలోని కొన్ని ప్రాంతాలలో ముస్లిం జనాభా అసాధారణంగా పెరగడానికి అక్రమ చొరబాట్లే ప్రధాన కారణమని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది కేవలం రాజకీయ సమస్య కాదని, దేశ భద్రతకు, ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదంగా పరిణమించిందని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. 'దైనిక్ జాగరణ్' మాజీ సంపాదకుడు నరేంద్ర మోహన్ స్మారకోపన్యాసంలో అమిత్ షా ఈ మేరకు మాట్లాడారు. కొన్ని రాష్ట్రాల్లోని జనాభా లెక్కలను ఉటంకిస్తూ అమిత్ షా తన వాదనను వినిపించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం అసోంలో ముస్లిం జనాభా పదేళ్లలో 29.6 శాతం పెరిగిందని, చొరబాట్లు లేకుండా ఈ స్థాయిలో వృద్ధి అసాధ్యమని స్పష్టం చేశారు. అదేవిధంగా పశ్చిమ బెంగాల్‌లోని పలు జిల్లాల్లో ముస్లిం జనాభా వృద్ధి రేటు 40 శాతం వరకు, సరిహద్దు ప్రాంతాల్లో ఏకంగా 70 శాతం వరకు ఉందని తెలిపారు. ఇవన్నీ గతంలో జరిగిన చొరబాట్లకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు తమ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చొరబాటుదారులకు ఆశ్రయం కల్పిస్తున్నాయని అమిత్ షా తీవ్రంగా ఆరోపించారు. "గుజరాత్, రాజస్థాన్‌లకు కూడా సరిహద్దులు ఉన్నాయి. మరి అక్కడ నుంచి చొరబాట్లు ఎందుకు జరగడం లేదు?" అని ఆయన ప్రతిపక్షాలను ప్రశ్నించారు. చొరబాట్లను అడ్డుకోవడం కేవలం కేంద్ర ప్రభుత్వం లేదా సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) బాధ్యత మాత్రమే కాదని ఆయన స్పష్టం చేశారు. భౌగోళిక పరిస్థితుల కారణంగా అన్ని సరిహద్దు ప్రాంతాల్లో కంచె వేయడం సాధ్యం కాదని, అలాంటి చోట్ల రాష్ట్ర ప్రభుత్వాల సహకారం అత్యంత కీలకమని అమిత్ షా వివరించారు. అక్రమంగా దేశంలోకి ప్రవేశించిన వారిని స్థానిక జిల్లా యంత్రాంగం గుర్తించడంలో విఫలమైతే చొరబాట్లను ఎలా అరికట్టగలమని ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్ నుంచి వస్తున్న చొరబాట్లు కారణంగానే ఝార్ఖండ్‌లో ఆదివాసీ జనాభా గణనీయంగా తగ్గిపోతోందని కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

## 'ఆమె సూర్యుడిని కబళించింది'

## పుస్తకాన్ని ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

మొదటి పేజీ తరువాయి

పంచ కోవడానికి పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి పూర్వ సహాయ సెక్రటరీ జనరల్ లక్ష్మీ మూర్తేశ్వర్ పురి రచించిన 'ఆమె సూర్యుడిని కబళించింది' అనే పుస్తకాన్ని విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ఒక పుస్తకం చదువుతున్నప్పుడు ఎన్నో కొత్త విషయాలు నేర్చుకుంటాం. ఏదైనా సాధించాలంటే పట్టుదల చాలా అవసరం. ఈ పుస్తకంలోని మాలతి పాత్ర నాకు ఎంతగానో స్ఫూర్తినిచ్చింది. ఆ పాత్రలో ధైర్యసాహసాలు, మేధస్సు, స్వాతంత్ర్య కాలం నాటి భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు కనిపిస్తాయి" అని వివరించారు. తన తల్లి వంట గది నుంచే ప్రపంచాన్ని చూశారని గుర్తుచేసుకున్నారు. భారతీయ ఆలోచనా విధానం నుంచే తాను వచ్చానని, మన దేశంలో స్త్రీకి అత్యున్నత గౌరవం ఉందని పవన్ స్పష్టం చేశారు. జనసేన పార్టీ మహిళా విభాగానికి 'ఝాన్సీ వీర మహిళ' అని పేరు పెట్టినట్లు గుర్తుచేశారు. ఇదే వేదికపై పవన్ కల్యాణ్ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల త్వరలోనే అమలు చేయబోతున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, "పవన్ కల్యాణ్ నా అభిమాన నాయకుడు. నేను ఈ రోజు మంత్రిగా కాకుండా సాధారణ వ్యక్తిగా వచ్చి ఉంటే, మీ అందరితో కలిసి కింద కూర్చుని 'పవర్ స్టార్', 'ఓజీ' అని గట్టిగా అరిచేవాడిని" అని తన అభిమానాన్ని చాటుకున్నారు. మంత్రి వ్యాఖ్యలతో సభలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

## కల్తీ మద్యం గుర్తించేందుకు

## కొత్త యాప్ తీసుకువస్తున్నాం : మంత్రి కొల్లు రవీంద్ర

రాష్ట్రంలో కల్తీ మద్యం విక్రయాలను శాశ్వతంగా అడ్డుకట్ట వేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంకేతికతను ఆయుధంగా ప్రయోగిస్తోంది. వినియోగదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని 'ఏపీటీఏట్స్' పేరుతో ఒక ప్రత్యేక మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఈ యాప్ తో మద్యం బాటిల్‌పై ఉన్న లేబుల్‌ను స్కాన్ చేయడం ద్వారా దాని పూర్తి వివరాలను తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. శనివారం విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆయన ఈ కీలక విషయాన్ని ప్రకటించారు. 'ఏపీటీఏట్స్' యాప్‌ను ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకుని, మద్యం బాటిల్ లేబుల్‌ను స్కాన్ చేస్తే చాలు, ఆ మద్యం ఎప్పుడు తయారైంది, దాని నాణ్యత ప్రమాణాలు, గడువు తేదీ వంటి కీలక సమాచారం మొత్తం క్షణాల్లో కనిపిస్తుందని మంత్రి రవీంద్ర వివరించారు. ఈ ఆధునిక విధానంతో కల్తీని గుర్తించడం తేలికవుతుందని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో ఇది ఒక విప్లవాత్మక మార్పు తీసుకువస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్య కల్తీ మద్యం వ్యాపారుల గుండెల్లో గుబులు పుట్టించడం ఖాయమని పేర్కొన్నారు.

**పేర్ని నాని మతిస్థిమితం కోల్పోయారు!**

అంతకుముందు, మాజీ మంత్రి పేర్ని నాని చేస్తున్న ఆరోపణలపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల్లో వైసీపీ ఓటమి తర్వాత పేర్ని నాని మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని సంచలన ఆరోపణలు చేశారు. "గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కల్తీ మద్యం కేసులో జైలుకు వెళ్లిన విషయాన్ని నాని మరిచిపోయినట్టున్నారు. ఇప్పుడు మా ప్రభుత్వంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు" అని రవీంద్ర విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తమకు సంయమనం, క్రమశిక్షణ నేర్పించారని, అందుకే ఓపిక పట్టామని, అయితే పేర్ని నాని హద్దులు దాటితే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్రంలో ఏ మరణం సంభవించినా దాన్ని మద్యానికి ముడిపెట్టి శవ రాజకీయాలు చేయడం సిగ్గుచేటని మంత్రి మండిపడ్డారు. శవాలతో రాజకీయాలు చేసే జగన్ కు అలవాటేనని ఆయన ఎద్దేవా చేశారు. కల్తీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి ఇప్పుడు సీబీఐ విచారణ కోరడం ఒక రాజకీయ నాటకమని కొట్టిపారేశారు. కల్తీ మద్యం వ్యవహారంపై ప్రస్తుతం నాలుగు స్వతంత్ర బృందాలు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తున్నాయని, నిందితులు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్, తప్పుడు ప్రచారాలు చేసే కఠిన చర్యలు తప్పవని ఆయన

# రాపర్తి నగర్ లో కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ





**అక్షర విజేత ఖమ్మం :** స్థానిక 51 మరియు 58 వ డివిజన్ల నందు వ్యవసాయ శాఖామ%శీ%త్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులు నగర మేయర్ పునుకొల్లు నీరజ , పాలనాధికారి శ్రీనివాసరావుచేతుల మీదుగా అందించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఇన్ చార్జ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు, నాంపల్లి శంకరయ్య, బిక్కసాని చారి, కందుల శంకర్, బత్తుల శ్రీను, చెరుకూరి సత్యనారాయణ ఉష మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పదేళ్లలో బీసీల కోసం బీఆర్ఎస్ బీజేపీ ఏం చేసింది..?

### కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్



**అక్షర విజేత ఖమ్మం:-** బీసీ రిజర్వేషన్ లపై హైకోర్టు స్టే విధించడంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ శనివారం స్పందించారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు పదిఏండ్లు అధికారంలో ఉండి బీసీ రిజర్వేషన్ల మీద కనీసం బిల్లు కూడా పాస్ చేయించుకోలేని బిఆర్ఎస్ నాయకులంతా గొప్ప గొప్ప మేధావులంటా బిల్లు ఎలా పెట్టాలో తెలుసంట ఆర్డినెన్సులు ఎలా తీసుకురావాలో తెలుసు.. కేంద్రంతో ఎలా కోట్లాడలో తెలుసుని అంటున్నారు. మరి ఇన్ని తెలిసి పదేండ్లు అధికారంలో ఉండి బిసిల పట్ల మీరు చూపించిన నీతి ఏంటని ప్రశ్నించారు. దేశంలో స్వాతంత్రం నుంచి పేదల పట్ల చట్టాలు చేసిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ పార్టీనే అని బిసి రిజర్వేషన్ల బిల్లు కూడా సాధించి తీరుతుందన్నారు.

# అనారోగ్యంతో ఉన్న జాతీయ పక్షి నెమలను కాపాడిన శివ

### అభినందించి సన్మానం చేసిన గోపాల్పేట ఎస్సై నరేష్ కుమార్, గ్రామస్తులు



**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్:** వనపర్తి జిల్లా గోపాల్పేట మండల పరిధిలోని ఏదుట్ల గ్రామంలో నడిపిగుట్ట దగ్గర అనారోగ్యంతో నడవలేని స్థితిలో ఉన్నటువంటి కొన్ని నేమ్మలను గొల్ల లోడుగు శివ జాగ్రత్తగా వాటిని కాపాడడం జరిగింది. సమాచారం తెలుసుకున్న గోపాల్పేట ఎస్సై నరేష్ కుమార్. వెంటనే స్పందించి వాటిని కాపాడినందుకు గ్రామస్తులు అలాగే పోలీస్ సిబ్బంది అతనిని అభినందించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సహదేవుడు, ఏదుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజ వర్ధన్ రెడ్డి, మహేష్, నాగ సేసి, శివ, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# యధావిధిగా ప్రజావాణి కార్యక్రమం

### కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతీ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని సమావేశ మందిరంలో కొనసాగుతున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 13వ తేదీ నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండడం వల్ల తాత్కాలికంగా ప్రజావాణి కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం స్థానిక ఎన్నికల నిర్వహణ ప్రక్రియ నిలిచిపోయినందున ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు.

# స్పీకర్ పై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదు

### స్పీకర్ పై చేసిన ఆరోపణలు అవాస్తవం

### గీత కార్మికుల వృత్తిని రాజకీయాలలోకి లాగరాదు

### కల్లు గీత కార్మిక సంఘం నాయకులు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పై నిరాదార ఆరోపణలు చేయడం తగదని కల్లుగీత కార్మిక సంఘం నాయకులు అన్నారు. శనివారం కల్లుగీత కార్మిక సంఘం నాయకులు వికారాబాద్ జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ స్పీకర్ పై చేసిన ఆరోపణలు అవాస్తవమని అన్నారు. కల్లుగీత కార్మికుల వృత్తిని రాజకీయాలలోకి లాగరాదని హితవు పలికారు. కల్లు గీత కార్మిక సంఘం నాయకులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఆనంద్ దగ్గరికి వెళ్లి ఫిర్యాదు చేయలేరని, ఆయన మా వృత్తి గురించి మాట్లాడడం తగదని అన్నారు. స్పీకర్ కళ్ళు గీత కార్మికుల సంఘానికి ఎల్లప్పుడూ అండగా ఉండే వ్యక్తి అని, ఆయన మమ్ములను ఎప్పుడు ఇబ్బందులకు గురి చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం నాయకులు కొంపల్లి శ్రీనివాస్ గౌడ్, సుధాకర్ గౌడ్, బుచ్చి బాబు గౌడ్, అనంత రాములు గౌడ్, మల్లేశం గౌడ్, నారాయణ గౌడ్, నగేష్ గౌడ్, దత్తు గౌడ్, రాజు గౌడ్, అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ పార్టీ

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ అంటేనే అవినీతి కేరాఫ్ అడ్రస్ అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా అభివృద్ధి పనులు ఎక్కడా కనిపించడం లేదని, అవినీతి మాత్రమే విస్తరిస్తోందని ఆయన అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి దృష్టికి పలు సార్లు అంశాలు తీసుకువెళ్లినా, ప్రభుత్వం వాటిని పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన తెలిపారు. ముఖ్యంగా బీజేపీ ఎమ్మెల్యేల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్బన్ నియోజకవర్గ అభివృద్ధిపై వివక్ష కొనసాగితే ఇక మేము మౌనంగా ఉండము. రోడ్లపైకి వచ్చి ప్రజలతో కలిసి నిరసన చేస్తామని ఆయన హెచ్చరించారు. శుక్రవారం జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రిః రేవంత్ రెడ్డిని కలిసి, నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి నిధులు సత్వరమే మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశామని, అందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. అయినా ప్రజా సమస్యలపై ప్రభుత్వం మరింత నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ఇక ప్రజలతో కలిసి ఉద్యమం చేయక తప్పదని ఆయన స్పష్టం చేశారు.

**రైతుల పరిస్థితి దయనీయంగా . . .**

రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని, ఇటీవల వరదల వల్ల పంటలు నాశనం అయినా ప్రభుత్వం ఇప్పటికీ నష్టపరిహారం చెల్లించలేదని ఆయన విమర్శించారు. "కాంగ్రెస్ రైతు పక్ష పార్టీ కాదు ఎ రైతు బక్ష పార్టీ" అని ఆయన వ్యాఖ్యానించారు. గృహనిర్మాణం, మౌలిక వసతులపై డిమాండ్ అర్హులైన లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందించాలని, గత 12 సంవత్సరాలుగా బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని విమర్శించారు. అలాగే నిజామాబాద్ లోని ప్రధాన బస్టాండ్ శిథిలావస్థకు చేరి ప్రజలకు అసౌకర్యంగా మారిందని, అందుల్ల ప్రభుత్వం వెంటనే ప్రజలకు అన్ని సౌకర్యాలతో కూడిన కొత్త బస్టాండ్ నిర్మాణం తక్షణం చేపట్టాలని ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిపారు. నగరంలో మౌలికవసతుల కల్పనకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని సిఎంను కోరినట్లు అర్బన్ ఎమ్మెల్యే తెలిపారు. అలాగే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంఆర్ఐ యంత్రం, డాక్టర్ల కొరత నివారణ, అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

**కేంద్ర నిధుల దుర్వినియోగంపై వ్యాఖ్యలు . . .**

ఆర్ఓబీ పనులకు కేంద్రం నిధులు కేటాయించినప్పటికీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు కాంట్రాక్టర్లకు నిధులు విడుదల చేయకుండా పనులను నిలిపివేయడం వారి చేతకానితనానికి నిదర్శనమని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బీజేపీ సీనియర్ నాయకులు న్యాలం రాజు, బీజేపీ మండల అధ్యక్షులు ఆనంద్ రావు, నాగరాజు, తారక్ వేణు, భూపతి బీజేపీ తాజా మాజీ కార్పొరేటర్లు మాస్టర్ శంకర్, సాయివర్ధన్, బట్టు రాఘవేందర్, నిచ్చేంగ్ లతా కృష్ణ, పుట్ట వీరేందర్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిసిసి చీఫ్ ను కలిసిన పద్మశాలి మహిళా సంఘం ప్రతినిధులు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలిశారు. మహేష్ కుమార్ గౌడ్ జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా వారు శనివారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా పద్మశాలి సంఘం అధ్యక్షురాలు చాట్ల అన్నపూర్ణ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం ప్రతినిధులు పలు సమస్యలను మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి సంఘం సెంట్రల్ కమిటీ సభ్యులు దాసరి నర్సింలు, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మైసల నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు గంగా ప్రసాద్, సహాయ కార్యదర్శి పద్మ సుభాష్, మహిళా సంఘం ఉపాధ్యక్షులు బైస రమాదేవి, ప్రచార కార్యదర్శి గిరిజ, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శించిన డాక్టర్ పగడాల కాళీప్రసాద్



**అక్షర విజేత :** పరకాల ప్రతినిధి పరకాల నియోజకవర్గం దామెర మండలం పసరగొండ గ్రామానికి చెందిన శనిగరపు లక్ష్మీ ఇటీవల మరణించగా నేడు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేసిన అండగా నేనున్నానని బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి.జిల్లా కౌన్సిల్ మెంబర్ పౌడాల మధుకర్, మండల ప్రధాన కార్యదర్శి సూర చందర్, బూత్ అధ్యక్షులు చెక్క సతీశ్, మంద మనోజ్, మండలంపాటి నాయకులు కొట్టే రమేష్, సీనియర్ నాయకులు కొట్టే సంజీవ, మేడిపల్లి రంగారావు, మాజీ బూత్ అధ్యక్షులు మేడిపల్లి శ్రీనివాస్, మేడిపల్లి శ్రీశైలం, మంద కట్టయ్య పరికరాల గణేష్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యధా విధిగా ప్రజావాణి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వివిధ సమస్యల పై ప్రజల అర్జీలు ఇచ్చేందుకు ఈ నెల 13వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని యధా విధిగా నిర్వహించడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి ,వివిధ సమస్యల పై ఫిర్యాదులు ఇచ్చేందుకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి రావొచ్చని తెలిపారు.

# పోకిరిల ఆగడాలకు చెక్ పెట్టే ఆలోచనలో ఓ సిటీ కమిటీ

### ప్రెసిడెంట్ సొల్లేటి శ్రీధర్ రెడ్డి.




**అక్షర విజేత వరంగల్ జిల్లా ప్రతినిధి :** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ 19 డివిజన్ ఓసిటిలో కార్లు బైకుల్లో వచ్చి మద్యం సేవించడం, అనుమతులు లేకుండా ఫోటోషూట్లు గుర్తుతెలియని వాహనాల పార్కింగ్,రేసింగ్ లకు పాల్పడుతున్న యువకుల మీద చర్యలు తీసుకోవాలని వరంగల్ మట్టేవాడ అడిషనల్ ఎస్పీ శుభం సర్ ని కలిసి నైట్ పెట్రోలింగ్ పెంచి పోకిరిలను కంట్రోల్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా యాచకులను అక్కడి నుండి పంపించాలని వినతిపత్రం ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో ఓసిటి అసోసియేషన్ అధ్యక్షులు సొల్లేటి శ్రీధర్ రెడ్డి ఉపాధ్యక్షులు గై సంజీవరావు కాలనీవాసులు ఓలం ఉపేందర్రావు మద్దోజు రమేష్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంలో 8 లక్షల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** మంచాల మండలం నోముల గ్రామంలో ప్రజాపాలన అభివృద్ధిలో భాగంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో డి.ఎం.ఎఫ్ నుండి మంజూరైన 8లక్షల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పల్లాటి రవీందర్, మాజీ సర్పంచ్ మేద మల్లేష్, మండల సీనియర్ నాయకులు ప్రేమకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పల్లాటి భాస్కర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పల్నాటి జంగయ్య, గంట కృష్ణ, ఎం.డి రియాజ్, యూత్ అధ్యక్షులు మాదర మోని హరీష్, సీనియర్ నాయకులు పాశం వెంకటేష్, కందకట్ల జయపాల్ రెడ్డి, ఎంపల తిరుమల్ రెడ్డి, కసరమోని రాజేష్ రాజేష్ యాదవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన కిషోర్ రెడ్డి



**అక్షర విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని చర్చి గాగిల్లాపూర్ లో నివసిస్తున్న ఒక మైనారిటీ యువతికి ఇటీవల మెదడులో రక్తం గడ్డకట్టే (బ్లడ్ క్లాట్) సమస్య తలెత్తింది. కుటుంబ ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో, తగిన వైద్యం అందించడం కష్టంగా మారింది.ఈ విషయం తెలిసిన వెంటనే తెలంగాణ రాష్ట్ర యువ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు. యువతికి సిఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్ఒసి రూపంలో అవసరమైన వైద్య చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు.వైద్యం విజయవంతంగా పూర్తయి, యువతి ప్రస్తుతం ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అవడంతో, కిషోర్ రెడ్డి స్వయంగా ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించారు. యువతికి ధైర్యం చెప్పడంతో పాటు, కుటుంబానికి ?10,000 పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ, సేవాభావంతో ముందుకు వస్తున్న బొంగునూరి కిషోర్ రెడ్డి ఉదారత ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. సామాజిక సేవకు ఆయన చూపిస్తున్న కట్టుబాటు ప్రజలలో విశ్వాసాన్ని పెంచుతోంది.ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నవీన్ రెడ్డి, ఉమ్మడి ఖుత్బుల్లాపూర్ మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్, శ్రీశైలం ముదిరాజ్, దొంతి మహేష్ ముదిరాజ్, క్రిష్ణ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

### అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

### గుడిసెవాసుల జనరల్ బాడీ సమావేశంలో ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్






**అక్షర విజేత వరంగల్ జిల్లా ప్రతినిధి :** వరంగల్ నగరంలో నివసించే పేదల కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించి ఆదుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇంటి జాగాలు పట్టాలు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు. శనివారంరోజు వరంగల్ నగరంలోని గుడిసెవాసుల జనరల్ బాడీ సమావేశం ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ సభ్యుడు గణిపాక ఓదేలు అధ్యక్షతన స్థానిక అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని పార్టీ జిల్లా కార్యాలయ ఆవరణలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథి హాజరైన ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ నిలువ నీడ లేని పేదలు రేక్కాడితే తప్ప డొక్కాడని పరిస్థితిలో అక్కడ పుట్ట చేత పట్టుకొని వేలాదిమంది పట్టణాలకు వలస వస్తున్నారని అలాంటి వారికి స్థలాలు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని కానీ ఆ బాధ్యతను పాలకులు విస్మరిస్తున్నారని దశాబ్దాల తరబడి ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసి నివసిస్తున్న పేదలకు ఇప్పటికీ కనీస సదుపాయాలు కల్పించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్న పట్టించుకునే నాధుడు లేరని ఇలాంటి పరిస్థితుల్లో తక్షణమే జక్కలోద్ది గుడిసెవాసుల కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించాలని లేకపోతే పెద్ద ఎత్తున ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆందోళన పోరాటాలు చేపడతారని హెచ్చరించారు. పార్టీ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ మాట్లాడుతూ పోరాడితే తప్ప పేదల సమస్యలు పరిష్కారం కావాలని ఆ దిశలో స్థానిక సమస్యలపై ఉద్యమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. అధికార యంత్రాను ఇప్పటికైనా పేదల నివసిస్తున్న కాలనీలకు సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నగర నాయకులు నర్ర ప్రతాప్ మంద రవి కన్నం వెంకన్న కుసుంబ బాబురావు సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి మలోత్ ప్రత్యూష మహమ్మద్ మెహబూబ్ భాష తాటికాయల రత్నం కలకొట్ల యాదగిరి ఎగ్గైన మల్లికార్జున్ రాయినేని ఐలయ్య నలివెల రవి దాసారపు అనిల్ స్వప్న కోటేశ్వర్ యాకన్న వెంకన్న సునీత ప్రమీల స్వప్న జమీల్ ఉపేందర్ రఘుపతి భరత్ సలీం కలమ్మ దివ్య నదియా కోటి శ్యామ్ పూలమ్మ ఆశ బేగం వెలుగు మాధవి ఎం లావణ్య ఎండి మైరునిషా లావణ్య ముంతాజ్ కైసర్ బేగ%శీ% సంతోష్ జమునమ్మ సల్మా లక్ష్మీ రవి తదితరులతోపాటు వందలాదిమంది పేదలు పాల్గొన్నారు.

# బంగారు నంది అవార్డు అందుకున్న రాజీపేట నాగేష్ ముదిరాజ్!



### మక్స్ గ్లోబల్ పౌండేషన్ ఆధ్వర్యంలో నంది అవార్డు అందజేత!!






**అక్షరవిజేత ,శివంపేట :** మండల కేంద్రమైన శివ్వంపేటకు చెందిన జర్నలిస్ట్ అక్షరవిజేత పత్రిక విలేకరి రాజీపేట నాగేష్ ఉత్తమ జర్నలిస్ట్ గా బంగారు నంది అవార్డు ను అందుకున్నారు. శుక్రవారం మక్స్ గ్లోబల్ పౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని నందమూరి తారకరామారావు కళా ప్రాంగణం లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ వేడుకలలో తెలంగాణ సంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్,ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ రావు దంపతుల చేతుల మీదుగా జర్నలిస్ట్ నాగేష్ కు ఉత్తమ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతిక సారధి చైర్మన్ వెన్నెల గద్దర్ మరియు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రతి నిత్యం ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఎనలేని కృషి చేసిన జర్నలిస్టు సేవలను గుర్తించిన మక్స్ గ్లోబల్ పౌండేషన్ ఉత్తమ అవార్డులను అందించడం అభినందనీయమని అన్నారు. అవార్డు అందుకోవడమంటే మరింత బాధ్యతలు పెరిగినట్లేనని అందుకు అనుగుణంగా ప్రజల అవసరాలను గురించి వార్త కథనాలను తయారు చేయాలనీ సూచించారు. బంగారు నంది అవార్డు గ్రహీత రాజీపేట నాగేష్ మాట్లాడుతూ అవార్డు అందుకోవడం తనకేంతో సంతోషంగా ఉందని, అవార్డు అందించిన మక్స్ గ్లోబల్ పౌండేషన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో గ్లోబల్ పౌండేషన్ ఎగ్జి క్యూటివ్ డైరెక్టర్ దినేష్ చర్లపల్లి, ఫౌండర్ కాజా సాబ్ , ప్రెసిడెంట్ నీరజ గోని,మా టీవీ బిగ్ బాస్ 7 విన్నర్ పల్లవి ప్రశాంత్, అక్షర విజేత పత్రిక పేపర్ ఎడిటర్ డాక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి



**అక్షర విజేత గజ్వేల్:** అకాల వర్షాల వల్ల నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర మాజీ ఎఫ్ డీ సి చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జి వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. ?శనివారం జగదేవపూర్ మండలంలోని అలీరాజ్ రాపేట గ్రామంలో దెబ్బతిన్న పత్తి పంటలను మండల నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసంవత్సరం అధిక వర్షాల కారణంగా తెలంగాణలో అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా సిద్దిపేట జిల్లాలోని జగదేవపూర్ మండలంలో పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పెట్టుబడులు పెట్టి పంట చేతికొచ్చే సమయానికి అధిక వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. సాధారణంగా ఎకరాకు 15 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా ఇప్పుడు కేవలం ఒకటి లేదా రెండు క్వింటాళ్లకు మించి వచ్చే పరిస్థితి లేదన్నారు. వర్షాల వల్ల పత్తి చెట్లు ఏపుగా పెరిగినా, కాయలు కుళ్లిపోవడంతో రైతులు అయోమయ స్థితిలో ఉన్నట్లు తెలిపారు.నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కింద 25000 వేల రూపాయల వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మండలలో సి సి పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల మాజీ ఎంపీపీ బాలేశం గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్,మాజీ ఎంపీటీసీ కవిత,మాజీ కో ఆప్షన్ ఏక్ బాల్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గుప్తా,యాదవ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ భూమయ్య, జగదేవపూర్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు గణేష్,మండల నాయకులు శ్రీను,అలిమ్, వంశి,మహేష్, భాస్కర్, వెంకట చారి, సురేష్, బాల్ రెడ్డి,బాపు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి విలువ మానవ విలువ











### కుమ్మరి కథనం

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** దీపాలను వెలిగించి వేడుకలు నిర్వహించుకునే పండగ దీపావళి, ఆ వెలుగుల కోసం ప్రామిదలు అవసరం. ఆ ప్రమిదలు లేకుండా దీపాలు లేవు. ప్రమిదల తయారీ వెనకాల ఉన్న కష్టం తెలిస్తే, ఆ మట్టి విలువ ఆ పర్యావరణం విలువ తెలు స్తుంది. అంతేకాదు ఆ కుమ్మరి కష్టం ఆయనలో దాగి ఉన్న నైపుణ్యాన్ని గుర్తించవచ్చు. పనికిరాని మట్టి అంటూ చెప్పుకునే కొందరికి ఆ మట్టిని మలిచి అద్భుతంగా తీర్చిదిద్ది వెలుగులు చిందించేందుకు ప్రమిదలుగా, కుండలుగా, కురాడు కుండగా, దంతులుగా బొమ్మల కొలువులో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని కుమ్మరి జంగయ్య తెలిపారు. ఈ దీపావళి పండుగ సందర్భంగా ప్రమిదలు తయారు చేస్తూ భక్తులకు భగవంతునికి అనుసంధానం చేస్తున్నారు. ప్రమిదల తయారీ కోసం ఏ విధంగా శ్రమిస్తారో ఓసారి తెలిస్తే వాటిని వినియోగించాలి అన్న ఆలోచన తప్పకుండా వస్తుంది. చెరువులోని మట్టిని తెచ్చి సారిపై పోసి చేతులతో అందంగా తీర్చిదిద్ది ఆకట్టుకునే ప్రమిదలుగా కుండలుగా ప్రాణం పోస్తున్నారు కుమ్మరులు. కులవృత్తిని నమ్ముకొని కుటుంబాన్ని నెట్టుకొస్తూ జీవిత పోరాటంలో సాగిపోతున్నాడు. కార్పొరేట్ శక్తులు ఎన్ని ఎదురైనా వాటిని లెక్క చేయకుండా తన వృత్తి తనకు ఉపాధి కల్పిస్తుందన్న ధీమ ఆయనలో కనిపిస్తుంది. తరతరాలుగా వస్తున్న ఈ వృత్తిని వదులుకోబోమని తనతో పాటు తన కుమారులకు సైతం ఈ కళను పంచుతున్నట్లు వెల్లడించారు. ఎవరి అవసరాలకు అనుగుణంగా మట్టితో పాత్రలను తయారు చేసి అందజేస్తున్నారు. ఒకవైపు పర్యావరణ హితం, మరోవైపు అవసరాలు తీర్చుకునే విధంగా మట్టి పాత్రలను రూపుదిద్ది అందిస్తున్నారు. తాజాగా దీపావళి పండుగ కోసం ప్రమిదలు దొంతులు మట్టి బొమ్మలు ఇలా రూపొందించి వినియోగదారులకు అందజేస్తున్నారు. అయితే నేడు మట్టి లభించడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువుల్లో నీళు నిండిపోయి నల్ల మట్టి దొరకడం లేదంటూ, మరోవైపు ఎర్ర మట్టి కొనుగోలు చేయాల్సి వస్తుందని బోరున విలిపించారు. ఇక ప్రభుత్వ సహాయం తమకు ఏమీ లేదని వాపోయారు. కులవృత్తులకు ఉచిత కరెంటు ఇస్తున్న ప్రభుత్వం కుమ్మరులకు మాత్రం ఆ సౌకర్యం కల్పించలేదని వెల్లడించారు. ప్రభుత్వం సహకారం అందించి, ఆర్థికంగా ఆదుకుంటే బ్యాంకు లోన్ తీసుకుని ఈ వృత్తిని కాపాడుకుంటూనే పర్యావరణహితమైన కుండలు ప్రమిదలు దుంతులు కళ్ల గురిగిలు ఇలా అనేక రకాల మట్టి పాత్రలు రూపొందించి వినియోగదారులకు అందిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మనిషి పుట్టుక మొదలు చావు వరకు కుండ లేకుండా ఏం సాగదు అని కుమ్మరులు తెలిపారు. పెళ్లయిన,గృహప్రవేశమైన, బొమ్మల కొలువైన వేడుకలు ఏదైనా కుండకున్న ప్రాధాన్యత ప్రత్యేక మన్నారు. ఇక వేసవికాలం వచ్చిందంటే మట్టికుండని సామాన్యుడి ఫ్రిడ్జ్ అని వివరించారు. పాలు పెరుగుగా మారాలంటే మట్టి కుండలు మన పూర్వీకులు వినియోగించారు, వంటలు చేసుకునేందుకు మట్టి పాత్రలుగా ఆనాడు కుండల వాడారని స్పష్టం చేశారు. ప్రపంచీకరణ తో ముందుకు సాగుతున్న నేడు ప్రజలు తిరిగి కుండల వైపు మల్లుతున్నారు అని వివరించారు. అంటే మట్టి పాత్రలకు ఉన్న ప్రాధాన్యత పర్యావరణహితం, ఆరోగ్యానికి ఎటువంటి హాని చేయదు అని చెప్పక తప్పదు. ఇన్ని ప్రయోజనాలు ఉన్న మట్టి పాత్రలను మనం వినియోగించి కుమ్మరన్నకు బాసటగా నిలిచి పర్యావరణహితంగా నిలుద్దామని ఈ దీపావళి పర్వ దినోత్సవం ప్రతిజ్ఞ చేయాల్సిన మనందరి పైన ఉంది. మన పూర్వీకులు దీపావళిని ఏ విధంగా నిర్వహించుకునే వారు తెలుసా? ఇదిగో ఈ చిన్న కుండలో పొత్తును నింపి అందులో పొటాషియం సల్ఫర్ ను నింపి టపాసులుగా కాల్చుకునేవారు. తాజాగా వచ్చిన మార్పులతో విదేశీ విధానంలో తయారుచేసిన బాంబులను వినియోగించి దీపావళి వేడుకలు నిర్వహించుకుంటున్నాం కానీ పర్యావరణ హితమైన ఈ చిన్న మట్టికుండను సైతం పటాసులు కాల్చుకునేందుకు అవకాశం ఉంది. ఈ దీపావళి పర్యావరణ హితమైన పండుగగా నిర్వహించుకోవాల్సిన అవసరము బాధ్యత మన పైన ఉంది. మనం నిర్వహించే ప్రతి వేడుకలో కుమ్మరి పరోక్షంగా భాగమయ్యారు కాబట్టి వారిని ప్రోత్సహిస్తూ మన అవసరాలను తీర్చుకుంటూ కులవృత్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది. ఈ దీపావళి సందర్భంగా మట్టి ప్రమిదలు,కుండలు, దొంతులను వినియోగించి వేడుక చేసుకుందాం.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేయాలి




**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో శనివారం రోజు ముగ్గురు పిల్లల నిబంధనను ఎత్తివేయాలి అని తల్లిదండ్రులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన రద్దుచేసి, ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలు ఉన్నవారు ప్రతి ఒక్కరికి ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేయడం జరిగిందని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే నిర్ణయం తీసుకొని ముగ్గురు పిల్లలు ఉన్నవారికి అవకాశం కల్పించాలి రాష్ట్ర ప్రభుత్వాన్ని మర్కూక్ మండల నాయకులు డిమాండ్ చేశారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మాకు న్యాయం చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ముగ్గురు పిల్లల తల్లిదండ్రుల జేఏసీ ఏర్పాటు చేసి ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బాలచంద్రం,కనకయ్య, సత్యం, శ్రీశైలం,మంకేష్ స్వామి చాకలి సత్యం, బాబు, వెంకట్,మొండి స్వామి,మహేష్, నరేందర్, భాస్కర్, నరసింహారెడ్డి,రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కలిసిన బిజెపి పార్టీ నాయకులు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** చేవెళ్ల బిజెపి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డినీ మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నంలను శనివారం కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించామని ఎస్సీ మోర్చా వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు బి గాలయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్లకొండ గేట్ నుండి ఎల్లకొండ గ్రామం మీదుగా గొల్లగూడ రైల్వే స్టేషన్ కి వెళ్లే రోడ్డును ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద నిర్మించాలని వినతిపత్రం అందజేశామని అన్నారు. బిజెపి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమైతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు ఉన్నారు.

# ప్రధాన న్యాయమూర్తి పై దాడిని ఖండిస్తున్నాం

### గజ్వేల్ జేఏసి నాయకులు



**అక్షర విజేత గజ్వేల్ :** భారతదేశ ప్రధాన న్యాయమూర్తి సిజెఐ జస్టిస్ గవాయి పై మతోన్మాదులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ గజ్వేల్ పట్టణంలో విస్తృతస్థాయిలో నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీకి వివిధ ప్రజా సంఘాలు,ఉపాధ్యాయ సంఘాలు,గజ్వేల్ జేఏసీ ప్రాతినిథ్యం వహించాయి.ర్యాలీలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ పై జరుగుతున్న ఈ విధమైన దాడులు దేశ ప్రగతికి గండి కొడుతున్నాయని ఇది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు మొత్తం న్యాయవ్యవస్థను లక్ష్యంగా చేసుకున్న కుట్ర అని అన్నారు.ప్రధాన న్యాయమూర్తి పై దాడి జరుగుతుందంటే అది భారత ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా భావించాలని,దేశ ప్రజలందరూ ఈ దాడిని ఖండించి దోషులను కఠినంగా శిక్షించి,దేశ బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు.ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున గజ్వేల్ ప్రజలు పాల్గొని తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.వారు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థకు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి పౌరుడుపై ఉంటుంది ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

# తెలంగాణ కాంగ్రెస్ లో కీలక కదలికలు

### జిల్లా అధ్యక్షుల నియామకానికి ఏఐసీసీ వ్యూహం




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల నియామక ప్రక్రియను ఏఐసీసీ ప్రారంభించింది. ఈ మేరకు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఏఐసీసీ అబ్జర్వర్‌గా అంజలి నింబాల్కర్ నియమితులయ్యారు. శనివారం ఆమె అధ్యక్షతన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్‌తో పాటు అన్ని నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, కీలక నాయకులు పాల్గొన్నారు.బిసభలో అంజలి నింబాల్కర్ ఆశావహుల నుండి జిల్లా అధ్యక్ష పదవికి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం సీనియారిటీ, సిన్సియారిటీ, నిజాయితీ ఆధారంగా తగిన అభ్యర్థులను ఎంపిక చేస్తామని ఆమె స్పష్టం చేశారు. జిల్లా స్థాయి నాయకులతో అంజలి ముఖాముఖీగా సమావేశమై, పార్టీ బలోపేతం కోసం తగు వ్యూహరచన చేయాలని సూచించారు. కాంగ్రెస్ పునరుత్థానం కోసం క్రమబద్ధమైన కార్యకర్తల సమన్వయం అవసరమని ఆమె అన్నారు.

# బీజేపీలో చేరిన కాంగ్రెస్ పార్టీ

### సీనియర్ నాయకుడు.



**అక్షరవిజేత:రఘునాథపల్లిబీ :** ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ మేడిపల్లి వెంకటేశ్వర్లు భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా కార్యాలయంలో పార్టీలో చేరగా జిల్లా అధ్యక్షులు సౌద రమేష్ కండువా కప్పి ఆహ్వానించారు.

**జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ....**

నరేంద్ర మోడీ గారు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై, గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని బిజెపిలో చేరుతున్నారని, అలాగే బీసీ రిజర్వేషన్ పై కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న మోసపూరిత వైఖరికి నిరసనగా బీసీలు కాంగ్రెస్ పార్టీని వీడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుప్పాల వేణు కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కావటి ముత్యాలు, జిల్లా కార్యదర్శి వల్లాల వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి ఉడుత రంజిత్ యాదవ్, కట్ల సదానందం తదితరులు పాల్గొనడం జరిగింది.

# నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి



అక్షర విజేత గజ్వేల్: అకాల వర్షాల వల్ల నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర మాజీ ఎఫ్ డీ సి చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జి వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. ?శనివారం జగదేవపూర్ మండలంలోని అలీరాజ్ రాపేట గ్రామంలో దెబ్బతిన్న పత్తి పంటలను మండల నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసంవత్సరం అధిక వర్షాల కారణంగా తెలంగాణలో అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా సిద్దిపేట జిల్లాలోనీ జగదేవపూర్ మండలంలో పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.పెట్టుబడులు పెట్టి పంట చేతికొచ్చే సమయానికి అధిక వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. సాధారణంగా ఎకరాకు 15 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా ఇప్పుడు కేవలం ఒకటి లేదా రెండు క్వింటాళ్లకు మించి వచ్చే పరిస్థితి లేదన్నారు. వర్షాల వల్ల పత్తి చెట్లు ఏపుగా పెరిగినా, కాయలు కుళ్లిపోవడంతో రైతులు అయోమయ స్థితిలో ఉన్నట్లు తెలిపారు.నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కింద 25000 వేల రూపాయల వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మండలలో సి సి పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల మాజీ ఎంపీపీ బాలేశం గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్,మాజీ ఎంపీటీసీ కవిత,మాజీ కో ఆప్షన్ ఏక్ బాల్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గుప్తా,యాదవ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ భూమయ్య, జగదేవపూర్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు గణేష్,మండల నాయకులు శ్రీను,అలిమ్, వంశి,మహేష్, భాస్కర్, వెంకట చారి, సురేష్, బాల్ రెడ్డి,బాపు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహంకాళి అమ్మ 25వ వార్షికోత్సవ వేడుకలు







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ లో శ్రీ మహంకాళి అమ్మ 25 వ వార్షికోత్సవం వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తనయుడు యువ నాయకుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం దేవాలయం లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంల్లో పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మల్లికార్జున్ యాదవులు ఆలయ నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు జనార్ధన్,జనరల్ సెక్రెటరీ శివకుమార్, దానయ్య, రాజు,శంకర్, పెంటయ్య, సంజీవ,శ్రీనివాస్, అశోక్, నర్సింగ్,విజయ్, సంతోష్, వీరేష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# బీసీల జీవితాలతో చెలగాటమాడితే సహించేది లేదు


### జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్



**అక్షర విజేత గజ్వేల్ :** స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్య, ఉద్యోగ నియామకాల్లో కలిసిరాని రాజకీయ పార్టీలకు పుట్టగతులు ఉండవని జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ హెచ్చరించారు. శనివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోర్టులను అడ్డం పెట్టుకొని 42 శాతం రిజర్వేషన్ అడ్డుకున్న వారి రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా బీసీల జీవితాలతో చెలగాటమాడితే ఊరుకునేది లేదని హెచ్చరిస్తూ, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధిని అడ్డుకుంటున్న రాజకీయ పార్టీలకు తగిన బుద్ధి చెప్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 శాతం రాజకీయ రిజర్వేషన్ తో పాటు విద్య, ఉద్యోగ నియామకాల బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆరు నెలలవుతుందని గుర్తు చేశారు. అసెంబ్లీ,కౌన్సిల్ ఆమోదం పొందినప్పటికీ బిల్లులు గవర్నర్, రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉండడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాత%శీ% రిజర్వేషన్ అమలు కోసం జీవో నెంబర్ 9 తేగా రాజకీయ పార్టీల అండతో కొన్ని దుష్టశక్తులు అడ్డుకున్నట్లు విమర్శించారు. అయితే రాష్ట్రపతి,గవర్నర్ వద్ద ఉన్న పెండింగ్ బిల్లుల ఆమోదం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నించకపోవడం తగదని నిలదీస్తూ వారిపై సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే వరకు ఎన్నికలు నిర్వహించవద్దని, ఇందుకోసం ప్రజలను చైతన్యం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నరేష్, న్యాయవాది శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆవులరాజిరెడ్డిసహకారంతోమూడు న్నర లక్షల రూపాయలు ఎల్ ఓ సి అందజేసిన పి, నవీన్ గుప్తా !!




VEMULA SRINIVASULU,
LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

CHIEF MINISTER'S OFFICE

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SMT SUREKHA KONDA, Hon'ble MINISTER FOR ENVIRONMENT & FORESTS, ENDOWMENT

The Hon'ble Chief Minister desires that the treatment of M JYOTHI , W/O RAJU , 4-17, SHIVAMPET, MEDAK DISTRICT , MEDAK to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.3,50,000/- (Rupees Three Lakh Fifty Thousand Only) to undergo ANY OTHER LIFE THREATENING CONDITION.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SMT SUREKHA KONDA,
Hon'ble MINISTER FOR ENVIRONMENT & FORESTS, ENDOWMENT

Copy to:
M JYOTHI ,
W/O RAJU ,
4-17, SHIVAMPET, MEDAK DISTRICT , MEDAK

**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండల కేంద్రానికి చెందిన జంగం రాజు భార్య జంగం జ్యోతి అనారోగ్యంతో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. వారి విజ్ఞప్తి మేరకు వైద్య ఖర్చుల నిమిత్తం నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ ఆవుల రాజిరెడ్డి సహకారంతో. 3,50,000=00( మూడు లక్షల యాభై వేలు) ఎల్ ఓ సి నీ అందజేసిన శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా. అడగగానే ఆపదలో ఆదుకొని సహాయం చేసిన ఆవుల రాజు రెడ్డి కి నవీన్ గుప్తా కు జంగం రాజు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాష్ట్రంలో మొట్టమొదటిసారి సైబర్ నేరాల మీద పి.డి యాక్ట్ కేసు నమోదు

### శాంతి భద్రతలకు విఘాతం కలిగించేవారిపై కఠిన చర్యలు తప్పవు

### పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య వెల్లడి



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : రాష్ట్రంలో మొట్టమొదటిసారి సైబర్ నేరాలు చేయిస్తున్న ప్రధాన నిందితుడైన సుచిత్ర, జీడిమెట్ల (హైదరాబాద్) ప్రాంతానికి చెందిన కోలనాటి నాగశివ (36) అనే వ్యక్తిపై పి.డి యాక్ట్ కేసు నమోదు చేయడం జరిగిందని, తరుచు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ, దొంగతనాలకు పాల్పడుతూ, ప్రజలలో తరచు భయాందోళలను కలిగించే వారిపై సాధారణంగా చట్ట ప్రకారం చర్యలు తీసికోవడం జరుగుతుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య హెచ్చరించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని కొంత మంది నిరుద్యోగ యువతకు కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి లావోస్, థాయిలాండ్ దేశాలకు పంపించి అక్కడ సైబర్ నేరాలకు పాల్పడేలా బలవంతం చేస్తున్న ఓ వ్యక్తిని నిజామాబాద్ పోలీసులు అరెస్టు చేశారని సిపి వెల్లడించారు. ప్రస్తుతం పోలీసుల సమాచారం ప్రకారం సైబర్ నేరాలు చేయిస్తున్నప్రధాన నిందితుడైన సుచిత్ర, జీడిమెట్ల (హైదరాబాద్) ప్రాంతానికి చెందిన కోలనాటి నాగశివ (36) అనే వ్యక్తిపై పలువురు బాధితుల నుంచి ఫిర్యాదులు రాగా 4 కేసులు నమోదు చేయడం జరిగిందని సిపి తెలిపారు. ఈ గ్యాంగ్ అంతర్జాతీయ స్థాయిలో కార్యకలాపాలు నిర్వహిస్తోందని, ఇందుకు గాను ప్రధాన సూత్ర దారుడైన కోలనాటి నాగశివను గత నెల 13వ తేదీన పి.డి యాక్ట్ -1986 తెలంగాణ (ప్రివెన్షన్ డిటెన్షన్)ను ప్రయోగించి చెంచల్ గూడా జైలుకు తరలించడం జరిగిందని సిపి తెలిపారు. అదే విధంగా నిజామాబాద్ జిల్లా నుండి జారీ చేసిన పి.డి ఆర్డర్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కన్ఫర్మేషన్ చేస్తుందని తెలియజేయడం జరిగిందని సిపి తెలిపారు. నిందితుడు కొందరు వ్యక్తులను నియమించుకుని యువతకు మంచి ఉద్యోగాలు, అధిక వేతనాలు ఇస్తామని చెప్పి వారిని లావోస్, థాయిలాండ్ దేశాలకు పంపించేవాడని, అయితే అక్కడకు తీసుకవెళ్లిన తర్వాత వారి పాస్పోర్టులు స్వాధీనం చేసుకుని చట్ట విరుద్ధమైన సైబర్ మోసాలకు బలవంతంగా పని చేయిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన కోలనాటి నాగశివ (తండ్రి సత్యనారాయణ రాజు) పిడి యాక్ట్ నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇలాంటి వారు మరోకసారి అటువంటి నేర ప్రవృత్తికి పాల్పడకుండా కేసులు వేసి కోర్టుల ద్వారా శిక్షించడం జరుగుతుందని. అయినప్పటికీ కొంత మంది తమ ప్రవృత్తిని మార్చుకోకుండా తిరిగి అదే తరహ నేరాలకు పాల్పడుతూ సమాజానికి ఒక చీడపురుగులా మారతారని తెలిపారు. ఇలాంటి నేరస్థులు బయట ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ ఉంటే సమాజానికి నష్టం జరుగుతుందని, అమాయక ప్రజలు వీరి బారిన పడి నష్టపోతారని సిపి పేర్కొన్నారు. అందుకే వీరిని కొంతకాలం పాటు బయటకి రాకుండా నిరోధించడానికి ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతానికి నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో నేరస్థుల వివరాలను వెలికితీయాలని అన్ని పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ లకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని సిపి వెల్లడించారు. ఎక్కడైనా ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిని చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిని, సమాజ శాంతికి భంగం కలిగించే వారిపైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేశామని, అలాంటి వారిపై సత్వరం పి.డియాక్టు చట్టం క్రిందికి తీసుకురావడం జరుగుతుందని సిపి హెచ్చరించారు.

# విశాఖపట్నం టు నాగపూర్ నిషేధిత గంజాయి తరలింపు

### నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న ముఠా అరెస్ట్

### సుమారు ఒక కోటి పదకొండు లక్షల రూపాయల విలువ గల 222 కిలోల ప్రభుత్వ నిషేదిత గంజాయిని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ మరియు అశ్వారావుపేట పోలీసులు






**అక్షరవిజేత.అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో ఉదయం 08:30 గంటల సమయంలో అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పేపర్ బోర్డు సమీపం లోని జంగారెడ్డి గూడెం రోడ్ నందు విశ్వసనీయ సమాచారం మేరకు కొత్తగూడెం టాస్క్ ఫోర్స్ పోలీసులు మరియు అశ్వారావుపేట పోలీసులు వాహన తనిఖిలు చేస్తుండగా అనుమానాస్పదంగా జంగారెడ్డిగూడెం వైపు నుండి అశ్వారావుపేట వైపు నకు పారిపోతున్న స్విఫ్ట్ డిజైర్ కారును వెంబడించి కొద్ది దూరంలో ఆపి విచారించగా హైదరాబాద్ కు చెందిన ఎ1)ఊంగరాల సరిన్ కుమార్ (2)బెల్లంపల్లికి చెందిన బాబర్ ఖాన్లు ట్రాన్స్పోర్టరుగాలుగా గుర్తించి వారి కార్ లో ఉన్న 222 కిలోల బరువు గల 111 ప్యాకెట్ల నిషేదిత గంజాయిని స్వాదిన%శీ% చేసుకోవడమైనది. ఎ3)విశాఖపట్నం నకు చెందిన పంగి శ్రీను సప్లయర్ వద్ద 4 లక్షల రూపాయలకు కొనుగోలు చేసి, ఎ6)మహారాష్ట్ర రాష్ట్రం నాగపూర్ కు చెందిన ఇంతియాజ్ రికవరుకు కు ఎక్కువ మొత్తానికి అమ్మడానికి వెళ్తుండగా పోలీస్ వారు పట్టుకోవడమైనది. స్థానిక సంస్థల ఎన్నికల నేపద్యంలో వాహనాల తనిఖీలు ఎక్కువగా ఉన్నాయని భావించి ఎ1-సరిన్ కుమార్ స్నేహితులైన ఎ -4 హైదరాబాద్ కు చెందిన ఎండి ఫిరోజ్ ఎ 5) హైదరాబాద్ కు చెందిన సంతోష్ పైలెట్లులు ఇట్టి గంజాయి వాహనానికి ఇన్నోవా కారును పైలట్ వాహనంగా గా కూడా పెట్టుకున్నారు.గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వాహనాన్ని చాకచక్యంగా పట్టుకున్న అశ్వారావుపేట పోలీసు అధికారులు మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.పట్టుబడిన నిందితులపై అశ్వారావుపేట పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 250/2025,వందర్ సెక్షన్వందర్ సెక్షన్8(సి) ఆర్/ డబ్ల్యూ 20బి డబ్ల్యూ(%ఱఱ%)(సి), 27(ఎ),29యాక్ట్ క్రింద సీఐ నాగరాజు రెడ్డి కేసు నమోదు చేయడం జరిగింది.గంజాయిని తరలించడానికి ఉపయోగించిన వాహనం మారుతి షిఫ్ట్ కారు నెం : ఏపీ 09 బీవీ 5868,మరియు నిందితులు ఉపయోగించిన సెల్ ఫోన్లు/నగదు: రెండు సెల్ ఫోన్ లు, జియో రూటర్ మరియు, .4000 రూపాయల నగదును కూడా స్వాదీనం చేసుకోవడం జరిగింది.ఇద్దరు నిందితులు అరెస్ట్ చేయడమైనది,మరో నలుగురు పరారీలో వున్నారు.అరెస్ట్ అయినవారిలో ఎ1 పై గతములో రెండు ఎన్ డి పి ఎస్ కేసులు కూడా కలవు.

**పట్టుబడిన నిందితుల వివరములు**

ఎ 1). హైదరాబాద్ కు చెందిన ఊంగరాల సరిన్ కుమార్ (ట్రాన్స్పోర్టర్)

ఎ 2). బెల్లంపల్లి కి చెందిన బాబర్ ఖాన్ (ట్రాన్స్పోర్టర్)

పరారీలో ఉన్న నిందితుల వివరములు

ఎ3). విశాఖపట్నం నకు చెందిన పంగి శ్రీను ( సప్లయర్)

ఎ4). హైదరాబాద్ కు చెందిన ఎండీ ఫీరోజ్ (పైలట్)

ఎ5). హైదరాబాద్ కు చెందిన సంతోష్ (పైలట్)

ఎ6). మహారాష్ట్రా నాగపూర్ కు చెందిన ఇంతియాజ్ (రిసీవర్)

వాహన తనిఖీలలో పాల్గొన్న అధికారులు.

టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రమాకాంత్,ఎస్సైలు ప్రవీణ్,రామారావు మరియు అశ్వారావుపేట ఎస్సై రామ్మూర్తి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# "పర్ణశాలల పండుగ" 4వ మహోత్సవము









### "యాషువ మెస్సీయ" (క్రీస్తు) జన్మదినమే 'పర్ణశాలల పండుగ'

### బైబిల్ గ్రంధంలో 'పర్ణశాలల పండుగ' గూర్చి 359 సార్లు వ్రాయబడినది

### ప్రవక్తలు, మెస్సీయ (యేసుక్రీస్తు), శిష్యులు, అపోస్తులలు 'పర్ణశాలల పండుగ'ను ఆచరించారు

### బైబిల్ గ్రంధాన్ని పరిశుద్ధంగా ఆచరించే జనులందరూ 'పర్ణశాలల పండుగ'ను తప్పక ఆచరించాలి

### యావె సమాజ ప్రార్ధన మందిర పాస్టర్ పాలడుగు రత్నపాల్

**అక్షర విజేత ఖమ్మం :** లోక పాప పరిహారార్థమై, పాపులను రక్షించుటకొరకే యాషువ మెస్సీయ (యేసుక్రీస్తు) ఈ లోకములో జన్మించెను. ఆయన జన్మదినమే "పర్ణశాలల పండుగ" ఇది వెయ్యేండ్ల మహోత్సవము అని యావె సమాజ ప్రార్ధన మందిర పాస్టర్ పాలడుగు రత్నపాల్ అన్నారు. యాషువ మెస్సీయ జన్మదినాన్ని పురస్కరించుకుని 8 రోజుల పర్ణశాలల మహోత్సవాలలో భాగంగా ఖమ్మం నగరంలోని రమణగుట్టలో యావె సమాజ ప్రార్ధనా మందిరంలో "4వ రోజు పర్ణశాలల పండుగ" మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ రత్నపాల్ లు మాట్లాడుతూ.. పాప పరిహారార్థమై మానవులు చేసిన పాపాలను తొలగించి, సత్యమును గూర్చి సాక్ష్య మిచ్చుటకే యాషువ మెస్సీయ ఈ లోకములో జన్మించెనని తెలిపారు. ఆయన జన్మదినాన్ని గుర్తుచేసుకొని ఆచరించడమే "పర్ణశాలల పండుగ పరమార్థం" అన్నారు. నమ్మినవారు ధన్యులు. వారిదే పరలోక రాజ్యం అన్నారు. ఈ పర్ణశాలల పండుగ గూర్చి పరిశుద్ధ గ్రంథంలోని బైబిల్ క్యాలెండర్ 7వ నెల ఏతనీము 15వ తేదీన పుట్టాడని, దానినే పర్ణశాలల పండుగ అంటారని తెలిపారు. బైబిలంతటిలో ప్రవక్తలు, యాషువ మెస్సీయ, శిష్యులు, అపోస్తులలుతో పాటు బైబిల్ జ్ఞానమెరిగిన ఈ లోక జనులు పండుగను అనుసరిస్తూ ఆచరిస్తున్నారని పేర్కొన్నారు. ఇది 8 దినముల ఉత్సవముతో కూడిన పర్ణశాలల పండుగని, ఇది ఎలోహిం ప్రజలైన ఇశ్రాయేలీయుల ఆచారమన్నారు. పర్ణశాలల పండుగ గూర్చి బైబిల్ అంతటిలో 359 సార్లు గొప్పగా వ్రాయబడిందని, ఇది సెప్టెంబర్-అక్టోబర్లో వచ్చే పౌర్ణమికి దగ్గరగా ఉంటుందని తెలిపారు. పర్ణశాలల మహోత్సవాలలో ధర్మశాస్త్రములోని 613 ఆజ్ఞలను 8 రోజులలో ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన గొప్ప పండుగన్నారు. బైబిల్ పండుగలు, (సబ్బాత్) విశ్రాంతిదినం, నెలపొడుపు దినం, ధర్మశాస్త్రమును అనుసరించేవారే పరలోక రాజ్యానికి వారసులని స్పష్టం చేశారు. ధర్మశాస్త్రము కొట్టివేయబడలేదు, సబ్బాత్ నిజమైన ఆరాధన అని తెలియజేశారు. 1యోహాను 3:4 ప్రకారం 'ధర్మశాస్త్రము(ఆజ్ఞ) అతిక్రమమే పాపము. పాపము వలన వచ్చు జీతం మరణము' అన్నారు. ధర్మశాస్త్రమును అనుసరించే ఈ పండుగను ఆచరించాలన్నారు. పర్ణశాలల పండుగ(సుక్కోతు) పాత నిబంధన లేవియాకాండం 23:34, అలాగే జెకర్యా 14:18 ప్రకారం పర్ణశాల పండుగ ఆచరించుటకై రాని అన్యజనులకు, తాను నియమించిన తెగులుతో యావె వారిని మొత్తును అన్నారు. కొత్త నిబంధన మోహాను 7:2,8, ప్రకటన 1:3, 22:14లో పర్ణశాల పండుగ గురించి వ్రాయబడిందన్నారు. పరలోక రాజ్యం చాలా దగ్గరగా ఉందని దానికోసం సిద్ధపడాలన్నారు. కానీ కొందరు బైబిల్ లో లేని పండుగలు, దినాలు, సంఘాలను సృష్టించి, మానవ కల్పిత ఆచారాలను గ్రహించక అబద్దబోదను ఆచరిస్తున్నారని, ప్రకటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశుద్ధ గ్రంథమైన బైబిల్ ను ప్రామాణికంగా తీసుకొని హీబ్రు, గ్రీకు, ఆంగ్లం, తెలుగు భాషలు, చరిత్ర పుస్తకాలలో శాస్త్రీయంగా, క్షేత్రస్థాయిలో, నిశిత పరిశీలన చేసి భయభక్తులతో 'సత్యమైన వాక్యాన్ని' గ్రహించి ఆచరించాలని విజ్ఞప్తి చేశారు. పండుగలో విశ్వాసులు, యువకులు, చిన్నారులు భక్తి శ్రద్దలతో పాటలు పాడి పరమతండ్రిని కొనియాడారు. అనంతరం సువార్త సహకారులు, సంఘ పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ పర్ణశాలల పండుగ మహోత్సవంలో మోదుగు మోసే, బాసిపొంగు ప్రసాద్, అంబోజి ఐజక్, కొరకొప్పుల దేవిడ్, వంగూరి ఏలీయా, జిల్లా యోసేపు, జితేందర్, మోదుగు హానోకు, కొరకొప్పుల సునీత, జిల్లా ఉమారాణి, రూతు, స్వరూప, సుజాత, ప్రభావతి, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు చైర్మన్ నీడిగొండ నరేష్ కుమార్ ప్రజాపతి జన్మదిన వేడుకలు







### ముఖ్యఅతిథిగా హాజరైన టెక్ సిటి చైర్మన్ కొత్త శ్రీనివాస్.

**అక్షర విజేత ఖమ్మం:-** శాలివాహన ముద్దుబిడ్డ నిత్యం కులస్తుల శ్రేయస్సు కొరకు ఐకమత్యం కొరకు తపించే కృషివలుడు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ నిడిగొండ నరేష్ కుమార్ ప్రజాపతి జన్మదిన వేడుకలను ఖమ్మం నగరంలో శాలివాహన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భవిష్యత్తులో కులస్తులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని నిడిగొండ నరేష్ ప్రజాపతి ని భగవంతుడు నిండు నూరేళ్ల అష్టైశ్వర్య ఆయురారోగ్యాలతో చల్లగా చూడాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు దేర్ విద్యాసంస్థల అధినేత దరిపల్లి కిరణ్ శ్రీ దక్ష ప్రజాపతి సొసైటీ అధ్యక్షులు తెగుళ్ల వెంకటరమణ శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగుల రాధాకృష్ణ ట్రస్టు ప్రధాన కార్యదర్శి మొగిలిచర్ల వెంకట్ సంయుక్త కార్యదర్శి గుమ్మడిల్లి సైదారావు మీడియా విభాగం శాతరాజు పల్లి చందు ట్రస్టు గౌరవాధ్యక్షులు నాంపల్లి పాపారావు పొరల కృష్ణ వరికొల్లు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ సంస్థాగత ఎన్నికల సందర్భంగా విలేకరుల సమావేశం

### ముఖ్య అతిథిగా హాజరైన ఎఐ సిసి అబ్జర్వర్ మహేంద్ర న్.

**అక్షర విజేత ఖమ్మం టౌన్:-** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవ్ రెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ జావేద్, ల అధ్యక్షతన జరిగిన ప్రెస్ మీట్ లో ముఖ్యఅతిథిగా ఏఐసిసి అబ్జర్వర్ మహేంద్రన్, పిసిసి కోఆర్డినేటర్స్ డాక్టర్ పి.శ్రవణ్ కుమార్ రెడ్డి, రవళి రెడ్డి, రాజీవ్ రెడ్డి, చెక్కిలం రాజేశ్వరరావు, నగర కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ శాసనసభ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చోటా బాబా, అనుబంధ సంఘాల అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్, బొడ్డు బొందయ్య, పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, సయ్యద్ గౌస్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు యడ్లపల్లి సంతోష్, తదితర నాయకులు పాల్గొన్నారు..

**ఈ సందర్భంగా ఏఐసిసి అబ్జర్వర్ మహేంద్రన్ మాట్లాడుతూ..**

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి మరియు నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి కాంగ్రెస్ శ్రేణుల నుంచి దరఖాస్తులు అందజేయాలని కోరనైనది అనంతరం బ్లాక్ మండల పట్టణ అధ్యక్షులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు అదేవిధంగా నియోజకవర్గం లోని బ్లాక్ ల వారీగా సమావేశాలు నిర్వహిస్తామని అట్టి సమావేశాల్లో కూడా అబ్జర్వర్ కు మరియు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కమిటీ కాంగ్రెస్ అధ్యక్షుల వారికి దరఖాస్తులు అందజేయవలసిందిగా కోరనైనది ఇట్టి ఫార్మాట్ ను బ్లాక్, మండల, పట్టణ అధ్యక్షులకు అందజేయమైనది మరియు వాట్సాప్ గ్రూప్ లలో కూడా పంపించడం జరుగుతుంది.

**నియోజకవర్గాలలో బ్లాక్ ల వారీగా జిల్లా అబ్జర్వర్ పర్యటన వివరాలు**





12-10-2025 న ఉదయం 09:00 నుంచి సాయంత్రం 06:00 వరకు

ఖమ్మం నగరంలోని 60 డివిజన్ లోని,

13-10-2025 న ఉదయం 09: గంటల నుంచి 01:00 వరకు రఘునాథపాలెం మండలం,

13- 10- 2025 న మధ్యాహ్నం 02:00 గంటల నుంచి సాయంత్రం 06:00 గంటల వరకు జిల్లా మరియు నగర అనుబంధ సంఘాల అధ్యక్షులతో,

14-10-2025 న ఉదయం 09:00 గంటల నుంచి 01:00 గంటల వరకు పాలేరు నియోజకవర్గం లో ఏ బ్లాక్ మరియు 02:00 నుంచి 06:00 గంటల వరకు పాలేరు బి బ్లాక్,

సత్తుపల్లి నియోజవర్గంలోనీ ఏ బ్లాక్ లో 15-10- 2025 న ఉదయం 09.00 గంటల నుంచి 01:00 గంటల వరకు, మధ్యాహ్నం 02:00 గంటల నుంచి సాయంత్రం 06 గంటల వరకు బి బ్లాక్ లో

16-10-2025 న 09:00 నుంచి మధ్యాహ్నం 01:00 వరకు ఏ బ్లాక్ మరియు మధ్యాహ్నం 02:00 నుంచి సాయంత్ర 06:00 గంటల వరకు బి బ్లాక్ లో

17-10-2025 న మధిర నియోజకవర్గం లోనీ ఏ బ్లాక్ లో 09:00 గంటల నుంచి 01:00 వరకు, మధ్యాహ్నం 02:00 గంటల



నుంచి సాయంత్రం 06:00 గంటల వరకు బి బ్లాక్ లో

18- 10- 2025 న ఉదయం 09:00 గంటల నుంచి 01:00 గంట వరకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డాక్టర్స్, మరియు మేధావులతో, మధ్యాహ్నం 02:00 గంటల నుంచి 06:00 గంటల వరకు న్యాయవాదులు మరియు ప్రొఫెషనల్స్ తో.

19- 10- 2025 న జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో 09:00 గంటల సాయంత్రం 06:00 గంటల వరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షా పదవికి మరియు నగర కాంగ్రెస్ అధ్యక్షా పదవికి దరఖాస్తుదారులతో వన్ టు వన్ కార్యక్రమం నిర్వహించబడును కావున గమనించగలరు.

## కొమురం భీం సరిహద్దు గ్రామాల్లో రహదారి సెల్డవర్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు పరండోలి ముఖదంగూడా మహారాజుగూడా గ్రామాలకు రహదారి మరియు సెల్ ఫోన్ సిగ్నల్ సమస్య తమ గ్రామానికి ఉమ్రీ క్రాస్ రోడ్ నుంచి పరడోలీ గ్రామం వరకు బీటి రోడ్డు మంజూరు అయినప్పటికీ గతంలో పనులు జరుగుతున్న సమయంలో అటవీ శాఖ అధికారులు రోడ్డు వేయకుండా అడ్డుకున్నారని పరండోలి ముఖదం గూడా మహారాజుగూడా గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తమ గ్రామానికి వెళ్లే రహదారి సౌకర్యం సరిగా లేకపోవడంతో ఎన్నో ఏళ్లుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అంబులెన్స్ గ్రామానికి రాని పరిస్థితి ఉందని రోగులు గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పంచాయతీలో 1600 మంది ఓటర్లు ఉన్న తమను పట్టించుకోవడంలేదని గ్రామంలో కనీసం సెల్ఫోన్ నెట్వర్క్ కూడా లేదని ముఖదంగూడా మహారాజు గుడా గ్రామస్తులు ఇబ్బందులకు గురవుతున్నారు అత్యవసర సమయంలో సమాచారం అందించాలన్న పరండోలి గ్రామానికి వచ్చి సమాచారం అందించి వెళ్తున్నామని గ్రామంలో బిఎస్ఎన్ఎల్ సంస్థ వారు టవర్ నిర్మాణం కొరకు స్థలం సేకరించినప్పటికీ ఇప్పటివరకు పనులు మొదలు కాలేదని అధికారులు స్పందించి బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ చగన్ యూత్ అధ్యక్షుడు రాథోడ్ బాలకృష్ణ గ్రామస్తులు ఉన్నారు

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అక్టోబర్ 13న నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన

**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద రాజు మాదిగ అధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది,ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు,సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయ్ పై జరిగిన దాడిని దేశ వ్యవస్థ పై



జరిగిన దాడిగా భావిస్తూ,దాడి చేసిన రాకేష్ కిషోర్ పై లోతైన విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేస్తూ,అక్టోబర్ 13న రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన చేపట్టడం జరుగుతుంది,ఇల్లంతకుంట మండలములోని ఎమ్మార్పీఎస్ మండల కమిటీ నాయకులు,సీనియర్ నాయకులు అన్ని గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలగలరని కోరారు,ఈ కార్యక్రమంలో ఎంఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి గుండ్రేడ్డి రాజు, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి సావనపెల్లి శంకర్, సీనియర్ నాయకులు కాసుపాక శంకర్, సావనపెల్లి ప్రభాకర్, కాసుపాక రమేష్, సావనపెల్లి రాములు,తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయులు సురమోని సత్యనారాయణకు డాక్టరేట్ అవార్డ్



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ టీయూడబ్ల్యూజే (హెచ్ 143) యూనియన్ అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు సురమోని సత్యనారాయణ సాగర్ కు హర్యానా రాష్ట్రానికి చెందిన మ్యాజిక్ అండ్ ఆర్ట్స్ యూనివర్సిటీ సామాజిక రంగంలో అందించిన సేవలకు గాను శనివారం ఢిల్లీలో గౌరవ డాక్టరేట్ అవార్డును అందించి సన్మానించడం జరిగింది. సత్యనారాయణ పేరును మ్యాజిక్ బుక్ రికార్డులో నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుగా, జర్నలిస్టు నాయకునిగా తాను చేసిన సేవలకు తనకు ఇంత గొప్ప అవార్డును అందించిన మ్యాజిక్ అండ్ ఆర్ట్స్ యూనివర్సిటీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## వయో వృద్ధుల సంక్షేమానికి కృషి

### జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి

### ఘనంగా అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం







**అక్షర విజేత ఖమ్మం:-** వయో వృద్ధుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ఖమ్మం నగరంలోని మేకల భిక్షమయ్య ఫంక్షన్ హాల్లో జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజషన్ జిల్లా అధ్యక్షులు వెలిగేటి చంద్రమోహన్ -అధ్యక్షతన జరిగిన సభలో రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ వయో వృద్దుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. వారి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వృద్ధాప్యంలో ఉన్న వారిని పట్టించుకోని కేసుల్లో సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. ఇటీవల సుప్రీం కోర్టు కూడా తల్లిదండ్రులను పట్టించుకోని కుమారులకు సంబంధించి వారికి ఇచ్చిన ఆస్తిని కూడా వెనక్కి తీసుకునే అవకాశం కల్పించిందన్నారు. వయో -వృద్దులు కోరుకునేది ఆప్యాయత మాత్రమేనని వారికి కుటుంబ సభ్యులు చేదోడు వాదోడుగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందిస్తున్న పలువురు ప్రముఖులు కూతురు కృష్ణమూర్తి, పరిశ పుల్లయ్య, కేదాసు నర్సయ్య, రచ్చా రామారావు, వై. రామలింగా రెడ్డి, గణపతిరాజు, రాయల వెంకటేశ్వర్లు, గాదె వాసుదేవరెడ్డి, వి. రాంమనోహర్, సోమిరెడ్డి దామోదర్ తదితరులు సన్మానించారు. అదేవిధంగా అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ఎస్. జనార్ధన్రావు, కోశాధికారి కె. సత్యనారాయణరెడ్డి, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ రమేష్, కళ్యాణం కృష్ణయ్య, డిపిసిరావు, ఎం. సుబ్బయ్య, -మహబూబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె. సోమిరెడ్డి, జి. దామోదర్, సైబర్ క్రైమ్ ఎస్ఐ విజయ్, వయో వృద్దులు తదితరులు పాల్గొన్నారు.

## బన్సీలాల్ పేట్ లో సంఘం రాష్ట్ర నాయకుల పరిశీలన



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** బన్సీలాల్ పేట్ లో కురుమ కులస్తులకు చెందిన స్మశాన వాటిక స్థలం కబ్జా ఘటనపై కురుమ సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ స్థలం కోసం న్యాయపరమైన పోరాటానికి సిద్ధమవుతున్నట్లు



కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎగ్గే మల్లేష్ తెలిపారు. కబ్జా వెనుక ఎవరున్నా వదిలిపెట్టేది లేదని ఆయన స్పష్టం చేశారు. శనివారం ఆయన నేతృత్వంలో కురుమ సంఘం రాష్ట్ర నాయకులు, స్థానిక నాయకులు కలిసి స్మశాన వాటిక ప్రాంతాన్ని పరిశీలించారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం ఈ స్మశాన వాటికకు 16 గుంటల భూమి ఉన్నట్లు అధికారులు వెల్లడించినట్టు తెలిపారు. అయితే ఇటీవల ఓ వ్యక్తి ఆ స్థలంలో నిర్మాణ పనులు ప్రారంభించడంతో, స్థానిక కురుమ సంఘం నాయకులు ఆందోళన చేపట్టారు. దీనికి ప్రతిగా నిర్మాణదారుడు కోర్టు నుండి స్టే ఆర్డర్ తెచ్చుకున్నట్లు సమాచారం. అధికారులు ఈ నేపథ్యంలో జోక్యం చేసుకోలేమని చెప్పడంతో, కురుమ సంఘం న్యాయపరమైన చర్యలు తీసుకోవడానికి సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా ఎగ్గే మల్లేష్ మాట్లాడుతూ కోర్టు స్టే 350 గజాల స్థలానికి మాత్రమే ఉంది, మిగతా 1600 గజాల స్మశాన భూమిపై ఎలాంటి స్టే లేదు, అక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ ధృవపత్రాలతో జిహెచ్ఎంసి అనుమతులు పొందిన భవన నిర్మాణంపై విచారణ జరిపి అనుమతులను రద్దు చేయాలని ఆయన కోరారు. ఈ అంశంపై త్వరలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ను కలిసి నివేదిక అందజేస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షుడు చీర శ్రీకాంత్, నాయకురాలు మంత్రి కళావతి, సంతోష్, ప్రవీణ్, మంత్రి సునీల్, దినేష్, బన్సీలాల్ పేట్ డివిజన్ అధ్యక్షుడు శివ ప్రసాద్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## పుంజుమేరగూడ వట్టివాగు కెనాల్ రోడ్డు తాత్కాలిక మరమ్మతులు చేయించిన కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** రెబ్బెన మండలం పుంజుమేరగూడలో పొలాలు చెనులకు వెళ్ళే కెనాల్ రోడ్డు బురద కావటంతో రైతులకు ఇబ్బందులకు గురవుతున్నారు కుమురంభీం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు సూచనతో మాజీ ఎంపీటీసీ సభ్యులు పెసరి మదునయ్య కాంగ్రెస్ మండల అధ్యక్షులు లావుడ్య రమేష్ రైతుల ఇబ్బందులు గమనించి కెనాల్ రోడ్డు కు జెసిబి పెట్టి గుంతలలో మట్టి పూడ్చి తాత్కాలికంగా మరమ్మతులు చేయించారు రైతులు శాశ్వత రోడ్డు కోసం ప్రయత్నం చేయాలని మండల అధ్యక్షులు లావుడ్య రమేష్ ను కోరారు రైతులు గుర్లే ఇసయ్య నగేష్ భీంరావ్ పాల్గొన్నారు

## ముగ్గురు పిల్లలు ఉన్న వారికి కూడా స్థానిక ఎన్నికలలో పోటీకి అవకాశం కల్పించాలి

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోకల్ కర్ హరినారాయణ జీ.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలంగాణలో బీసీ వాదం, ఎస్సీ ఎస్టీ వాదం రిజర్వేషన్లు కొరకై చేస్తున్న సమయంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టులో స్టే విధించడం చాలా విచారకరమని, అలాగే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయాలంటే ఒకరు లేదా ఇద్దరు పిల్లలలు ఉంటేనే ఎన్నికల్లో పోటీ చేయాలనే నిబంధన సవరించాలని ఇబ్రహీంపట్నం మండలం, దండుమైలారం గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోకల్ కర్ హరినారాయణ జీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ముగ్గురు పిల్లలు ఉన్నటువంటి వారికి కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి వీలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేదంటే ఎంతో అనుభవం ఉన్న మంచి నాయకులు ప్రజాసేవ చేసే అవకాశాన్ని కోల్పోతున్నారు అని అన్నారు.

## దుర్గాదేవి ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ



**అక్షర విజేత దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ దుండిగల్ మున్సిపాలిటీ, బహదూర్ పల్లి బహదూర్ పల్లి 12వ వార్డు ఇందిరమ్మ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదం పొందారు. కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, “అమ్మవారి ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ పవిత్ర సందర్భం గ్రామ ప్రజలకు శాంతి, అభివృద్ధి, ఐశ్వర్యం చేకూర్చాలి” అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, మాజీ సర్పంచ్ కొమురయ్య యాదవ్, తాజా మాజీ కౌన్సిలర్ శివనూరి మల్లేష్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కుమార్తె వివాహ వేడుక

### హాజరైన ప్రముఖ నేతలు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మసూద్ అహ్మద్ (ఎజాజ్) కుమార్తె వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఆయన కుమార్తెను ఇక్బాల్ అహ్మద్ కుమారుడు జఫర్ అహ్మద్ తో వివాహం జరిపించారు. అహ్మద్ పురా కాలనీలోని మక్కా మసీదులో నిఖా జరుగగా, నగరంలోని ఏ.ఎన్ గార్డెన్స్ లో శుక్రవారం రాత్రి నిర్వహించిన వివాహ విందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, సియాసత్ ఉర్దూ దినపత్రిక సంపాదకులు ఆమీర్ అలీ ఖాన్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా ఛైర్మన్ కేశ వేణు, నిజామాబాద్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముప్ప గంగారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జావేద్ అక్రమ్, మాజీ జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, మైనారిటీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, ముస్లిం మత పెద్దలు, క్రిస్టియన్ మత పెద్దలు తదితరులు విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు. పెళ్ళికి హాజరైన అతిథులను వధువు కుటుంబీకులు ముఖీత్ అహ్మద్ (మారూఫ్, ఎన్.ఆర్.ఐ), జాకీర్ హుస్సేన్, జావేద్ అహ్మద్ అన్సారీ, సాకిబ్ తదితరులు స్వాగతం పలికారు. ఎంతో విలువైన సమయాన్ని వెచ్చించి వివాహ వేడుకకు హాజరైన అతిథులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న ఆవుల రాజు రెడ్డి.!

### మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి, నవీన్ గుప్తా.!!





**అక్షర విజేత, శివంపేట :** ఇటీవలి భారీ వర్షాల కారణంగా సింగూరు జలాలు విడుదల కావడంతో మంజీరా నది తీరంలో ఉన్న ప్రధాన పైప్‌లైన్ లీకేజీ కారణంగా మిషన్ భగీరథ ద్వారా నర్సాపూర్ నియోజకవర్గంలో తాగునీటి సరఫరా అంతరాయం ఏర్పడింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి హైదరాబాద్‌లో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి నీ కలిసి వినతిపత్రం అందజేశారు. నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ఆవుల రాజిరెడ్డి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి వివేక్ వెంకటస్వామి నీటి సరఫరా సమస్యను పరిష్కరించేందుకు జిల్లా ఇంజనీర్-ఇన్‌చీఫ్ కృపాకర్ రెడ్డి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. తదనంతరం సంబంధిత శాఖాధికారులు, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది పర్యవేక్షణలో మరమ్మత్తు పనులు వేగవంతంగాజరుగుతున్నాయి. తద్వారా నర్సాపూర్ నియోజకవర్గంలో తాగునీటి సరఫరా త్వరలోనే పునరుద్ధరించబడుతుందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. అని శివంపేట మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి ,నవీన్ గుప్తా అన్నారు.

## అంతర్జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సంఘ సేవకులు!

### తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్!!



**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అంతర్జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా బాలికలకు అందరికీ పేరుపేరునా అంతర్జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు అని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టే ప్రతి ఆడబిడ్డ సగర్వంగా వివక్షకు అసమానతలకు తావు లేని ప్రేమ ఆప్యాయతలతో కూడిన స్వేచ్ఛాయుత సమాజంలోకి అడుగుపెట్టి ఆకాశాన్ని అందుకునేలా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.

# ఈ నెల 13వ తేదీ నుండి ప్రజావాణి కొనసాగింపు: జిల్లా కలెక్టర్



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 13వ తేదీ నుండి యధావిధిగా కొనసాగించడం జరుగుతుందని పేర్కొన్నారు జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం యధాతధంగా నిర్వహించడం జరుగుతుందని అర్జీదారులు ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమ సమస్యల పరిష్కారం కొరకు దరఖరాస్తు చేసుకోవాలని సూచించారు

# కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం





**అక్షర విజేత ఖమ్మం :** ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో ఓట్ చోరీ సంతకాల కార్యక్రమం పై కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న మంత్రి తుమ్మల.



**ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ**

రాజ్యాంగ విరుద్ధంగా బీజేపీ చేస్తున్న వికృత చేష్టలకు నిరసనగా దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఓట్ చోరీ నిరసనలు.మోడీ అండ్ అమిత్ షా దొంగ ఓట్లతోనే అధికారంలోకి వచ్చారు భారత ప్రజల ఆత్మ గౌరవం కాపాడాలంటే ఉద్యమ రూపంలో వెళ్లాలని రాహుల్ గాంధీ నిర్ణయం తీసుకున్నారు.ఏ ఐ సీసీ.. పిసిసి ఆదేశాల మేరకు ఖమ్మం నియోజక వర్గ వ్యాప్తంగా ఇంటింటికి వెళ్లి ఓట్ చోరీ సంతకాలు కార్యక్రమం చేపట్టాలి.మనకు నచ్చిన వారిని ఎన్నికల్లో ఎన్నుకోవాలంటే రాజ్యాంగ సంస్థలను కాపాడుకోవాలి.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అబివృద్ధి సంక్షేమ పథకాలతో తెలంగాణ ప్రగతి బాటలో ఉంది.బీసీ రిజర్వేషన్ పై సీఎం రేవంత్ పట్టుదలగా ఉన్నారు బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రాహుల్ గాంధీ ఉక్కు సంకల్పంతో ఉన్నారు ఓట్ చోరీ సంతకాలు కార్యక్రమం ప్రజా ఉద్యమంలా.సాగాలి.

# పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన దేవీరోడ్డు వ్యాపారస్తులు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** వన్ వే తో తమ వ్యాపారం నష్ట పోతున్నామని దేవిరోడ్డులో వ్యాపారులు శనివారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు బంటు బలరాం ఆధ్వర్యంలో శనివారం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసారు. నగరంలోని దేవీ రోడ్డులో ట్రాఫిక్ ఇబ్బందుల దృష్ట్యా నగరంలో వన్ వే ఏర్పాటు చేశారన్నారు. నగరంలోని ఖలీల్ వాడి, ద్వారక్ నగర్, దేవి రోడ్డు, ప్రగతినగర్ లలో వన్ వేలు ఏర్పాటు చేశారన్నారు. నిర్వహించారు. దేవిరోడ్డులో సైతం వన్ వే ఏర్పాటు చేయడంతో తమ వ్యాపారం నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులతో కలిసి సమస్య పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని మహేష్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు.

# ప్రజా నాయకులు పల్లె గోపాల్ గౌడ్ కు డాక్టరేట్ అవార్డు

## సామాజిక రంగంలో చేసిన సేవలను గుర్తించిన మ్యాజిక్ అండ్ ఆర్ట్స్ యూనివర్సిటీ.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రజలకు చేసిన సామజిక సేవకు గుర్తింపుగా రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపల్ కు చెందిన ఆదిబట్ల మాజీ ఉప సర్పంచ్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లె గోపాల్ గౌడ్ కు హర్యానా రాష్ట్రానికి చెందిన మ్యాజిక్ అండ్ ఆర్ట్స్ యూనివర్సిటీ సామాజిక రంగంలో అందించిన సేవలకు గాను శనివారం ఢిల్లీలో గౌరవ డాక్టరేట్ అవార్డును అందించి సన్మానించడం జరిగింది. గోపాల్ గౌడ్ పేరును మ్యాజిక్ బుక్ రికార్డులో నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గోపాల్ గౌడ్ మాట్లాడుతూ సామాజికంగా, రాజకీయంగా తాను చేసిన సేవలకు తనకు ఇంత గొప్ప అవార్డును అందించిన మ్యాజిక్ అండ్ ఆర్ట్స్ యూనివర్సిటీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# హలో శ్రీనివాస్.... చలో కరీంనగరం



**అక్షరవిజేత,రాయికల్ :** శ్రీనివాస అనే పేరుతో ఉన్న ప్రతి ఒక్కరూ ఒకే వేదికపై ఏకశక్తిని చాటేందుకు సిద్ధమవుతున్నారు. 2025 అక్టోబర్ 26 ఆదివారంనాడు కరీంనగర్లో జరగబోయే శ్రీనివాసుల 'ద్వితీయ వార్షికోత్సవం' సందర్భంగా ప్రపంచ రికార్డును నేలకొల్పే ప్రయత్నం జరుగుతుందని, ఈ మహాసభకు "హలో శ్రీనివాస్.. చలో కరీంనగర్" పేరిట ఘనంగా కే వేదికపై కలుసుకోవడం జరుగుతుందన్నారు. ఈ మహాసభ కార్యక్రమానికి సంబంధించిన పోస్టరు ను రాయికల్ మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవనాథస్వామి ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. అనంతరం రాయికల్ మండల శ్రీనివాసుల సేవా సమితి ఇన్చార్జి కట్కాం శ్రీనివాస్ ఆర్.ఎం.పి మాట్లాడుతూ రాయికల్ మండలంలో ఉన్న ప్రతి ఒక్క శ్రీనివాసుడు తప్పకుండా ఈ ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా శ్రీనివాసులు ఒక వేదిక మీద 2000 నుండి 3000 మందితో 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్' నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క శ్రీనివాసుడు పాల్గొని విజయవంత చేయగలరని కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో శ్రీనివాస్, ఉడుత శ్రీనివాస్, గడ్డాల శ్రీనివాస్, మోర శ్రీనివాస్, అంకం శ్రీనివాస్, గుర్రాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ తెలంగాణ దిగ్గజం జెలమోని రవీందర్ కి డాక్టరేట్ అవార్డు

## మ్యాజిక్ అండ్ ఆర్ట్స్ యూనివర్సిటీ ద్వారా గౌరవ సత్కారం.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** సామాజిక, రాజకీయ రంగాలతోపాటు సంఘంలో మెరుగైన ప్రతిభను కనబరుస్తూ నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటూ, యువతను ప్రోత్సహిస్తూ, ప్రజలకు చేసిన సామజిక సేవకు గుర్తింపుగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కు చెందిన తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి జెలమోని రవీందర్ ముదిరాజ్ కు హర్యానా రాష్ట్రానికి చెందిన మ్యాజిక్ అండ్ ఆర్ట్స్ యూనివర్సిటీ సామాజిక రంగంలో అందించిన సేవలకు గాను శనివారం ఢిల్లీలో గౌరవ డాక్టరేట్ అవార్డును అందించి సన్మానించడం జరిగింది. రవీందర్ ముదిరాజ్ పేరును మ్యాజిక్ బుక్ రికార్డులో నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజికంగా, రాజకీయంగా, యువజన నాయకుడిగా తాను చేసిన సేవలకు తనకు ఇంత గొప్ప అవార్డును అందించిన మ్యాజిక్ అండ్ ఆర్ట్స్ యూనివర్సిటీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ హాస్టల్లో ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్ ను ఏర్పాటు చేసిన

## టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి,సహకారంతో ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్ ని ఏర్పాటు చేశారు, మాజీ మేయర్ మాట్లాడుతూ.పాలిటెక్నిక్ కళాశాల లో హాస్టల్ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయం తమ దృష్టికి రావడంతో ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్ ని ఏర్పాటు చేసాము అన్నారు. ఏ అవసరం ఉన్న తమకి తెలియజేయాల అన్నారు. విద్యాబోధన విషయంలో సైతం డిగ్రీ కాలేజీని బడంగ్ పేట్ లో మరొక చోటు కేటాయించేలా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ బంగారి బాబు, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, విచార్ విభాగ్ ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు గట్టు బాలకృష్ణ, దిండు శ్రీనివాస్ గౌడ్, పెద్దబావి బాబు, బద్దం రాము గౌడ్, జెల్ల రమేష్ గౌడ్, శివ కుమార్, గిరి ముదిరాజ్, కృష్ణ రెడ్డి, ఇక్కే శ్రీనివాస్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ, ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా గాంధీనగర్లో నూతన వీధి దీపాలు మరియు రిపేరు పనులు


## కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ఆధ్వర్యంలో..





**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి డివిజన్ లోని గాంధీనగర్లో నూతన వీధిదీపాల ఏర్పాటు మరియు రిపేర్ పనులు చేయించడం జరిగినది. గత కొంతకాలంగా గాంధీనగర్ లో పలుచోట్ల వీధిలైట్లు వెలగక, వీధుల్లో చీకట్లు కమ్ముకొని బస్తీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గాంధీనగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు-కాంగ్రెస్ నాయకులు జి సత్యనారాయణ డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి కి తెలపడంతో, కార్పొరేటర్ జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ విభాగం అధికారులకు తెలిపి, నూతన స్ట్రీట్ లైట్లు మరియు రిపేరు చేయించడం జరిగినది.తమ బస్తీ విద్యుత్ దీపాల సమస్యను తెలియపరిచిన వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించిన కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి గారికి తమ బస్తీ వాసులు ధన్యవాదములు తెలిపారు.

# అభివృద్ధి పనులకు అడ్డంకులు కలిగిస్తున్న అక్రమ నిర్మాణదారులు



**అక్షర విజేత వరంగల్ జిల్లా ప్రతినిధి :** వరంగల్ తూర్పు గిర్మాజీపేట 26వ డివిజన్ రామవారి వీధిలో ఇంటి నెంబర్ గల 10-6-52, 53 ,54 ఇంటి యజమానులైన రామ జయలక్ష్మి కుమారులు 10-7-124 ఇంటి యజమానులైన క్షీరసాగర రమేష్ ఇంటికి రెండు వైపులా రోడ్డును ఆక్రమించి నగరపాలక సంస్థ నిబంధనలను నిర్మాణ అనుమతులకు విరుద్ధంగా ఇళ్ల నిర్మాణం చేశారు ఇట్టి అక్రమ ఇంటి నిర్మాణాలను వలన రామవారి వీధి లోనికి అత్యవసర ప్రాణాపాయస్థితిలో వినియోగించే 108 అంబులెన్స్ వాహనాలు స్వచ్ఛభారత్ అగ్నిమాపక వాహనాలు ఆటోకార్లకి అంతరాయం జరుగుతుంది అంతేకాకుండా ఇటీవలే వీధిలో వరంగల్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో డ్రైనేజీ మరియు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమైనవి ఇట్టి నిర్మాణ పనులకు సదరు అక్రమ దారులు అడ్డంకులు కలిగిస్తూ నిర్మాణాలు తొలగించుకుంటూ సహకరించడం లేదు నిర్మాణ పనులను నిలిపివేయుటకు ప్రయత్నిస్తున్నారు మా మున్సిపల్ అధికారులు మార్కింగ్ చేసిన మూడు ఇల్లు మాత్రం అధికారులు మోరి కూల్చివేత పనులకు ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారు కావున తక్షణమే వరంగల్ మేయర్ గుండు సుధారాణి గ్రేటర్ వరంగల్ నగరపాలిక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే మున్సిపల్ సంబంధిత అధికారులు ప్రాంతాన్ని సందర్శించి విచారణ జరిపి అక్రమ నిర్మాణాలను తొలగించి అభివృద్ధికి సహకరించవలసిందిగా స్థానికులు ప్రజలు నాయకులు గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ అధికారులను అభ్యర్థిస్తున్నారు

# మహిళల స్వయం ఉపాధికి చేనేత ప్రదర్శన వేదికగా మారాలి

## మాజీమంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి







**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ మైత్రిపురం మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన చేనేత హస్తకళా ప్రదర్శనఅమ్మకాలను మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యేసబితా ఇంద్రారెడ్డి, ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇంట్లో నుండే వ్యాపారం చేసుకునే మహిళలకు, స్వయం ఉపాధి పొందాలనుకునే వారికి ఈ వేదిక గొప్ప అవకాశం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మైత్రిపురం మహిళా మండలి సభ్యులు భారీగా హాజరైన మహిళ సోదరీమణులు.

# బీసీలకు రిజర్వేషన్లు కోసం మరో పోరాటం తప్పదు

## సీనియర్ అడ్వకేట్ ముక్తాల యాదయ్య గౌడ్.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ప్రత్యేక తెలంగాణ ఉద్యమం తరహాలో రాష్ట్రంలో బీసీల కోసం మరో పోరాటం తప్పదని సీనియర్ అడ్వకేట్ ముక్తాల యాదయ్య గౌడ్ అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు కోసం రాష్ట్రంలో భూకంపమే సృష్టిస్తామని హెచ్చరించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ తెచ్చిన కామారెడ్డి డిక్లరేషన్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుతో పాటు మొత్తం 40 అంశాలు పెట్టారని, వాటిని అడ్డం పెట్టుకుని గత ఎన్నికల్లో గెలిచి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలును పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. అసెంబ్లీలో బిల్లు పెట్టినట్టు చేసి, తూతూ మంత్రంగా కేంద్రానికి బిల్లు పంపి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. కేవలం జీవో వల్ల ఆ బిల్లుకు చట్టబద్ధత రాదని తేల్చిచెప్పారు. జీవో విడుదల చేసి, మళ్లీ ఎవరితోనో కోర్టులో కేసులు వేయించి, మోసం చేయాలని చూడటం తగదని హితవు పలికారు. టిఆర్పి పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీసీ సంఘం అధినేత ఆర్ కృష్ణయ్య, మేధావుల ఫోరం అధ్యక్షుడు చిరంజీవులు, జస్టిస్ ఈశ్వరయ్య గౌడ్ బీసీల కోసం పోరాటం చరిత్రలో నిలుస్తుంది అని కొనియాడారు. ఈ సమాజంలో బీసీల సత్తా ఏంటో చూపిస్తాం, స్టే విధించడం చాలా దురదృష్టకరం, ప్రతి గ్రామాన బీసీల కోసం బీసీ ప్రజలను ఏకం చేసి బీసీ నినాదాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈనెల 14న బిసి బంద్ తో పాటు రాబోయే రోజుల్లో రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.

# విద్యార్థులకు నక్షత్రశాల షో తో

## సాంకేతిక పరిజ్ఞానం ఉజ్వల భవిష్యత్ కు మార్గం





**అక్షరవిజేత,రాయికల్**

పట్టణంలోని విజ్డం హై స్కూల్ లో శనివారం రోజు రోబో చాంప్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లానిటోరియం షో ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులకు అంతరిక్షంలో గల వాతావరణం,గ్రహాలు, నక్షత్రాలు, చంద్రుడి మీద ఉండే వాతావరణం, ఉపగ్రహాల ప్రయోగం,సముద్రం లోపల నివసించే జీవులు, సముద్ర గర్భంలో ఖనిజాలు, శిలాజాలు,నీటి యొక్క అలజడుల గురించి ఈ షో ద్వారా పూర్తి అవగాహన కల్పించారు. విద్యార్థులు అందరూ నిజమైన అనుభూతిని పొందామని, తరగతి లో పాఠాలు వినడం తో పోలిస్తే ఎంతో పరిజ్ఞానం పొందగలిగామని సంతోషం వ్యక్తం చేసారు.పాఠశాల కరెస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం తో ప్రపంచం రోజు రోజుకి కొత్త పుంతలు తొక్కుతుందని,దానితో పోటీ పడాలంటే విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం తప్పనిసరి అని, తద్వారా విద్యార్థుల ఆలోచన విధానం, పరిధి పెరుగుతుందని,భవిష్యత్ రోజుల్లో నూతన ఆవిష్కరణలకు పాఠశాలలో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు పునాది అని అన్నారు. సాంకేతికతను చెడు కోసం కాకుండా, మంచి పనులకు ఉపయోగించుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

అక్షర విజేత



## నాగారంలో ప్రమాదకరమైన మ్యాన్ హెూల్స్

**భయం గుప్పెట్లో నాగారం ప్రజలు..**






**అక్షర విజేత, కీసర నాగారం :** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ లో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న మున్సిపల్ అధికారులు. ఈరోజు 1 గంట ప్రాంతం లో మున్సిపల్ ఆఫీస్ లో డి ఈ సార్ కి పిర్యాదు చేయడం జరిగింది.సార్ సాయంత్రం వరకు పని పూర్తి చేపిస్తానని చెప్పడం జరిగింది.అయినా ఇప్పటివరకు కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదు.ఆ మ్యాన్ హెూల్ చూడండి ఎంత భయంకరంగా ఉందో.చిన్నపిల్లలు తెలవక అందులో కాలు వేస్తే పరిస్థితి ఏంటి దానికి ఎవరు బాధ్యత వహిస్తారు.సమస్య ఉంది అని చెప్పినా కూడా సమస్య పరిష్కరించకపోవడం చాలా దారుణం.ఇప్పటికైనా నాగారం మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకోవాలని జాయింట్ యాక్షన్ కమిటీ కోరుకుంటుంది.

## అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు ఆరోగ్యం పై అవగాహన సదస్సు నిర్వహించిన సీడిపిఓ శాంతశ్రీ





**అక్షర విజేత మహేశ్వరం :** ఐసిడిఎస్ ప్రాజెక్టు మహేశ్వరం సీడీపీఓ శాంతి శ్రీ ఆధ్వర్యంలో తుక్కుగూడ సెక్టార్ రావిరాల అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది .ఈ పోషణ మాసం యొక్క ముఖ్య ఉద్దేశం కుటుంబాలకు పోషణ ఆరోగ్యం పై అవగాహన కలిగించడం, ఇందులో భాగంగా సిడిపిఓ శాంతి శ్రీ, గంటలోపు ఇచ్చే ముర్రుపాల లాభాల గురించి ఆరు నెలలు నిండిన తర్వాత ఇచ్చే అనుబంధ ఆహారం గురించి ఇంట్లో తయారు చేసుకునే పోషణ ఆహారాన్ని ప్రత్యక్షంగా పురుషులతో తయారు చేయించి తల్లులకు చూపించడం జరిగింది ప్లాస్టిక్ వస్తువులు వాడడం వల్ల వచ్చే అనారోగ్యాల గురించి వివరించడం జరిగింది .ఈ కార్యక్రమానికి హాజరైన వారు సీడీపీఓ శాంతి శ్రీ , సూపర్వైజర్ విద్యావతి, అంగన్వాడీ టీచర్స్ కవిత, అనురాధ ,విజయ ,దేవమ్మ, ఆశ శోభ .తల్లులు, కిషోర బాలికలు , పురుషులు హాజరైనారు.

## భద్రాచలం లో భద్రగిరి ప్రదక్షిణ లో రామ హనుమ భక్తులు పాల్గొనండి

**చెల్పూర్ శ్రీరామదాసు భక్తమండలి వ్యవస్థాపకులు**


**రామదాసు తిరుపతి పటేల్**



**అక్షర విజేత,గణపురం :** గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో రామదాసు తిరుపతి పటేల్ భద్రాచలంలో భద్రగిరి ప్రదక్షిణ ఆత్మ ప్రదక్షణ విగ్రహ ప్రదక్షణ, క్షేత్ర ప్రదక్షణ, గిరి ప్రదక్షణ వేటికి అవే ప్రత్యేకమైనవి గిరి ప్రదక్షణ ఉత్తమమైనదని పండితులు తెలిపారు. ఈనెల తేది 14-10-2025 మంగళవారం శ్రీరామచంద్రుని జన్మనక్షత్రాన్ని పురస్కరించుకుని దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన సాక్షాత్తు ఆ సీతారామ చంద్రుడు నడయాడిన భద్రాచల సీతారామచంద్ర స్వామి పుణ్యక్షేత్రం భద్రాచలంలో భక్త రామదాసు కంచర్ల గోపన్న బాటలో నడుస్తూ రామనామ వ్యాప్తికి కృషి చేస్తున్న భక్త రామదాసు పదవతరం వారసులు కంచర్ల శ్రీనివాసరావు పుణ్య దంపతుల ఆధ్వర్యంలో భక్త రామదాసు ట్రస్ట్ కొత్తగూడె ద్వారా భద్రగిరి ప్రదక్షిణ కార్యక్రమం కన్నుల పండుగగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్నారని శ్రీరామదాసు భక్త మండలి చెల్పూర్ వ్యవస్థాపకులు శ్రీరామదాసు తిరుపతి పేర్కొన్నారు కావున హైందవ ధర్మ పరిరక్షకులు భగవత్ బంధువులు అందరూ పూనుకొని అశేష భక్తజన వాహిని ఈ మహెూన్నత ధార్మిక కార్యక్రమంలో పాల్గొని లక్ష్మణ సహిత భద్రాచల సీతారామచంద్ర స్వామి వారి ఆంజనేయ స్వామి వార్ల ఆశీస్సులు పొందగలరని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడం సంఘటన్ శ్రీజన్ అభియాన్ ప్రధాన ఉద్దేశం:ఏఐసీసీ అబ్జర్వర్ నరేష్ కుమార్

**ప్రజల ఆశలను నెరవేర్చగల ఏకైక శక్తి కాంగ్రెస్ పార్టీకే ఉంది**






**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి :-** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అబ్జర్వర్ నరేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారిని నాయకులు మరియు కార్యకర్తలు శాలువాతో ఘనంగా సన్మానించారు జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్న ఈ సమావేశంలో అబ్జర్వర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీలను మరింత సమర్థవంతంగా బాధ్యతాయుతంగా తీర్చిదిద్దడం కార్యకర్తలతో సమన్వయం పెంచడం పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడం ఈ అభియాన్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు నాయకత్వ మార్పుతో పాటు ప్రతి కార్యకర్తకు బాధ్యతాభారాన్ని పెంపొందించడమే కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు రాహుల్ గాంధీ ఆలోచనలు ఏఈసిసి ఆదేశానుసారం జిల్లా అధ్యక్షులు ఎంపిక మరియు పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరితో ఎఇసిసి అబ్జర్వర్ అందరి అభిప్రాయాలు తీసుకొని .పార్టీ ఆలోచనలను గ్రామ స్థాయి వరకు తీసుకో వెళ్లేందుకు మహిళలకు మరింత అవకాశాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆశలను నెర వేర్చగాల ఏకైక శక్తి ఉందని పేర్కొన్నారు ఈ కార్య క్రమంలో పీసీసీ అర్గనైజార్లు పులి అనిల్ కుమార్ అధువల జ్యోతి బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్సీ దండే విట్టల్ డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావ్ టీపిసిసి ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ నియోజక వర్గ ఇన్చార్జి శ్యామ్ నాయక్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు పలువురు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తది తరులు పాల్గొన్నారు

# దుందుడుకు ట్రంప్



అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికై అతి త్వరలో పదవీ బాధ్యతలు చేపట్టబోతున్న డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న ప్రకటనలు అంతకంతకూ వివాదాస్పదం అవుతున్నాయి. దేశాల మధ్య సంబంధాల్లో ఉండే దౌత్యపరమైన గౌరవాలు, మర్యాదలు బేఖాతరుకు గురవుతున్న పోకడలు కనిపిస్తున్నాయి. ట్రంప్ ధోరణి నిజానికి మొదటి నుంచీ సంప్రదాయాలకు భిన్నంగానే ఉంటున్నది. అది ఇప్పుడు దుందుడుకు, దుస్సాహసిక వాగ్ధాటితో మరింతగా శ్రుతి మించుతున్నదని చెప్పక తప్పదు. ట్రంప్ విస్తరణవాద తరహాలో మాట్లాడుతుండటం ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్నది. అమెరికా పొరుగు దేశమైన కెనడాను 51వ రాష్ట్రంగా కలిపేసుకుంటామని ట్రంప్ బాంబు పేల్చారు. కెనడాకు అమెరికా సైనికంగా, ఆర్థికంగా చాలా సాయం చేస్తున్నదనీ, అందుకు బదులుగా ఏమీ పొందడం లేదనీ అంటున్నారు. కెనడాను కలిపేసుకునేందుకు 'ఆర్థిక శక్తి'ని ఉపయోగిస్తామనీ చెప్తున్నారు. కెనడా ఉత్పత్తులపై 25 శాతం టారిఫ్ పెంచుతామనీ బెదిరిస్తున్నారు. దీనిపై కెనడాలో సహజంగానే గగ్గోలు బయలుదేరింది. ఇదిలా ఉండగానే పనామా కాలువ చార్జీలు ఎక్కువగా ఉంటున్నాయనీ, ఆ నౌకా మార్గాన్ని అమెరికా స్వాధీనం చేసుకుంటుందనీ మరో దౌత్య వివాదానికి ట్రంప్ తెరతీశారు. ట్రంప్ చేస్తున్న ప్రతిపాదనలు కొంత హాస్యాస్పదంగానూ ఉంటున్నాయి. ట్రంప్ ప్రకటనలు కొన్ని దేశాల మధ్య ఉద్రిక్తతలకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా గ్రీన్‌ల్యాండ్ వ్యవహారం. ప్రస్తుతం డెన్మార్క్‌లో స్వయంపాలిత ప్రాంతంగా ఉన్న ఆ ద్వీపాన్ని స్వాధీనం చేసుకుంటామని ట్రంప్ ప్రకటించారు. ఇందుకు సైనికచర్య ఉపయోగించే అవకాశాన్ని కాదనలేమనీ అంటుండటమే అసలు సమస్య. యూరప్‌లో పలుకుబడి కలిగిన జర్మనీ, ఫ్రాన్స్ వంటి దేశాలు దీనిపై ప్రతికూలంగా స్పందించాయి. దేశాలు చిన్నవైనా, పెద్దవైనా పరస్పర సార్వభౌమాధికారాన్ని గౌరవించుకోవాలని జర్మనీ చాన్సలర్ హితవు చెప్పడం గమనార్హం. అమెరికా నేతృత్వంలోని సైనిక కూటమి నాటోలో జర్మనీ, ఫ్రాన్స్ కీలక సభ్య దేశాలనేది తెలిసిందే. అటు డెన్మార్క్ కూడా గ్రీన్ ల్యాండ్‌పై తుది నిర్ణయాధికారం అక్కడి ప్రజలదేనని ట్రంప్ ప్రకటనను ఖండించడం వివాదం ముదరడాన్ని సూచిస్తున్నది. నాటోలో ఉక్రెయిన్‌ను చేర్చుకునే ప్రతిపాదనలపైనా ట్రంప్ నీళ్లు చల్లారు. తన పక్కలో బల్లాన్ని రష్యా ఎందుకు అంగీకరిస్తుందని ఆయన చేసిన ప్రకటన అమెరికాలోని ఆయన సమర్థకులను సైతం విస్మయానికి గురిచేసింది. దేశాలను, ప్రాంతాలను స్వాధీనం చేసుకోవడం గురించే కాకుండా భౌగోళికంగా సుప్రసిద్ధమైన పేరు మార్పిడి మీద కూడా ట్రంప్ ప్రకటనలు చేస్తున్నారు. మెక్సికో అఖాతం పేరు అమెరికా అఖాతంగా మార్చాలని సంచలనం కలిగించారు. పరిపాలన పగ్గాలు చేపట్టక ముందే ధోరణి ఇలా ఉంటే తర్వాత ఇంకెలా ఉంటుందోనని ట్రంప్ గుబులు పుట్టిస్తున్నారు. ఇప్పటికే అనేక యుద్ధాలతో, ఘర్షణలతో ప్రపంచం కునారిల్లుతున్నది. తీవ్ర పర్యవసానాలకు దారితీసే విషయాలపై ట్రంప్ అలవోకగా ప్రకటనలు చేస్తుండటం విశ్వశాంతికి విపత్కరమని చెప్పక తప్పదు. ప్రపంచ పెద్దన్నగా వ్యవహరించాల్సిన ఏకైక అగ్రరాజ్యం ఉద్రిక్తతలకు ఆజ్యం పోయడం ఏ మాత్రం శ్రేయస్కరం కాదు.

# ఇదీ.. రేవంత్ మార్క్ ఎమర్జెన్సీ



గతం వర్తమానాన్ని, వర్తమానం భవిష్యత్తును నిర్దేశిస్తుంది అంటారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ఎమర్జెన్సీ నడుస్తున్నది. గతంలో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీని చూసిన ఈ దేశం నాటి నియంతృత్వం, అరాచకత్వంపై పుంఖానుపుంఖాలుగా చర్చించుకుంటున్నది. వామ్మో.. ఇందిరమ్మ ఇంత దౌర్జన్యమా అనే వేల పుస్తకాలు, లక్షల రచనలు అచ్చయి, నాటి చరిత్రను ఇప్పటికీ సజీవంగా కండ్ల ముందు కదలాడేలా చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెస్తమన్న రోజే ఇక్కడి బుద్ధి జీవులు ఇందిరమ్మ రాజ్యపు అరాచకాలు, అమానవీయ ఘటనలను గుర్తు చేసుకున్నారు. కానీ, అదే పార్టీలో కొందరు మార్పు, ప్రజాపాలన అని రకరకాల గజకర్ణ, గోకర్ణ విద్యలతో పాటు అలవికాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వస్తూనే ఆరు గ్యారెంటీలతో పాటు స్వేచ్ఛా స్వాతంత్ర్యం అనే ఏడో గ్యారెంటీని సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేస్తామని చెప్పారు. నిజానికి, ఆ ఆరు గ్యారెంటీలను పాతరేసి ఆయన ఇప్పుడు ఏడో గ్యారంటీపై ప్రధా న దృష్టిని కేంద్రీకరించినట్టున్నారు. ఇందిరమ్మ రాజ్యాన్ని తలదన్నే తరహాలో తన నిరంకుశ, నియంతృత్వ, అపరిపక్వ పాలనతో నయా ఎమర్జెన్సీ అనే పాలసీని తు.చ. తప్పకుండా అమలు జరిపిస్తున్నరు. వ్యక్తిగత కక్షలు, ప్రతీకారం ఉండదని ప్రమాణం చేసి పదవీ బాధ్యతలు చేపట్టిన ఏడాదిలో ఆయన ఆలోచన పోకడలు చూసి తెలంగాణ సమాజం నివ్వెరబోతున్నది. ప్రధాన ప్రతిపక్ష నేతలను వేటాడి వెంటాడి కేసుల్లో ఇరికిస్తుండటం ఒక ఎత్తయితే, నక్సలైట్లపై కాల్పులు, హత్యలు, ఆత్మహత్యలు, మానభంగాలు, ఆకలిచావులు, విద్యార్థులు విషాహార మారణ హెూమాలపై, నిత్యం తల్లడిల్లుతున్న తెలంగాణపై ప్రశ్నిస్తున్న ప్రజాస్వామికవాదులపై కేసులు, నిర్బంధపు ఉచ్చు మరో ఎత్తులా పరిణమిస్తున్నది. ప్రధానంగా అధికారంలోకి వచ్చే ముందు మ్యానిఫెస్టో ద్వారా ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై మాట్లాడే ప్రతీ గొంతుకను ఏడో గ్యారెంటీని అడ్డుపెట్టి మరీ కోసేస్తున్నారు. ప్రగతిభవన్ పేరును ప్రజాభవన్‌గా మార్చి గొప్పలు చెప్పుకొంటున్న ప్రభుత్వం నేడు ప్రజాభవన్‌లోకి అం దరినీ స్వేచ్ఛగా అనుమతిస్తున్నదా? ఓ జిల్లా నుంచి ఎవ్వరైనా సచివాలయం వస్తే పోలీస్ నిర్బంధం లేకుండా స్వేచ్ఛగా అనుమతించే పరిస్థితి ఉన్నదా..? సచివాలయం 6వ అంతస్థులోకి కంచెలెందుకే సారు. సీఎంను ఓ సామాన్యుడు గానీ, ఎమ్మెల్యే గానీ అనుమతి లేకుండా కలిసే పరిస్థితి ఉన్నదా%ౌ% ఇలాంటి స్వీయ ప్రశ్నలకు రేవంత్‌రెడ్డి నుంచి సమాధానం రావాలి. ధర్నా చౌక్ నిషేధం ఎత్తివేశామనీ, అదే ఓ పెద్ద విశాలమైన ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని నమ్మబలుకుతున్నారు. కానీ, నిజానికి ధర్నాచౌక్ ఎప్పుడూ నిషేధంలో లేదు. స్వయంగా సీఎం హెూదాలో కేంద్రంపై కేసీఆర్ నిరసనకు దిగింది ధర్నా చౌక్ వద్దే. కేసీఆర్ సర్కార్‌లో నిత్యం ధర్నాచౌక్ ఓ ప్రజాస్వామ్య వేదికగా ఉండేది. కానీ, ఇప్పుడు ఏడాదిలో పోలీసు రాజ్యమే నడుస్తున్నది. ఇవాళ ధర్నాచౌక్‌లో ధర్నాలు చేద్దామని దరఖాస్తు చేస్తే సవాలక్ష ఆంక్షలు. ఇటీవల బీసీల కోసం భారత జాగృతి ఆధ్వర్యంలో ధర్నా కోసం దరఖాస్తు చేస్తే కోర్టు మెట్లెక్కాల్సిన దుస్థితి. పౌరహక్కుల సంఘం యాభై ఏండ్ల మహాసభల సందర్భంగా గత మార్చిలో ఊరేగింపు జరపడానికి అనుమతి ఇవ్వలేదు. ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో జనవరి 13న అంతర్జాతీయ పాలస్తీనా సంఘీభావ ప్రదర్శన రోజున, ట్యాంక్‌బండ్ మీద మఖ్దూం విగ్రహం దగ్గర ప్రదర్శన జరుపబోతే విపరీతంగా పోలీసులను మోహరించి విద్యార్థి యువజనులను అరెస్టు చేశారు. భువనగిరిలో హైస్కూలు విద్యార్థినులు భవ్య, వైష్ణవిల అనుమానాస్పద మరణాలపై సరైన దర్యాప్తు కోరుతూ చైతన్య మహిళా సంఘం ధర్నా తలపెడితే పోలీసులు దాన్ని విచ్ఛిన్నం చేశారు. హైదరాబాద్ గాంధీనగర్‌లో గ్రూపు పరీక్షలకు తయారవుతున్న ఒక నిరుద్యోగ యువతి ఆత్మహత్య చేసుకుంటే, అక్కడ చేరిన నిరుద్యోగులు ఆందోళనకు దిగకుండా చెదరగొట్టారు. హైదరాబాద్ శివార్లలో ఒక చర్చిని మతోన్మాదులు ధ్వంసం చేసిన ఘటనలో సమస్యను పరిష్కరించకపోగా, తమ సమస్యలు చెప్పుకోవడానికి ప్రయత్నించిన బాధితులనే అడ్డుకున్నారు. ఏడాదిలో ఆధిపత్య శక్తులకు వ్యతిరేకంగా వార్తలు రాసినందుకు జర్నలిస్టుల మీద దాడుల వార్తలు వస్తూనే ఉన్నాయి. శాసనసభలో మీడియా పాయింట్ దగ్గర ప్రతిపక్ష సభ్యులు మాట్లాడకుండా అడ్డుకున్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి పోలీసుస్టేషన్‌లో గిరిజన యువకుడి లాకప్‌డెత్ జరిగింది. ఏడాదిలోనే మంత్రి సీతక్క ఇలాఖాలోనే మూడు ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఇక ఎన్‌ఐఏ, ఈడీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు, పొరుగు రాష్ట్రాల పోలీసుల సోదాలు, దాడులు, మనుషులను ఎత్తుకుపోవడం నిత్యకృత్యమవుతున్నాయి. జైలు నిర్బంధంలో ఉన్న లగచర్ల రైతులకు బేడీలు, ఫార్మా కంపెనీల పేరుతో భూములను లాక్కోవడం వంటి ఘటనలూ సహజమైపోతున్నాయి. ఇక తన పాలనలో రాష్ట్రం పూర్తిగా నేరమయిపోయిందనడానికి తాజాగా తెలంగాణ డీజీపీ జితేందర్‌రెడ్డి విడుదల చేసి వార్షిక క్రైం రేట్ లెక్క లే నిదర్శనం. 2,945 అత్యాచారాలు, 241 హత్యలు, 379 ఆత్మహత్యలతో ఓవరాల్ క్రైం రేటు దాదాపు 10 % పెరిగింది. గతేడాది 2,13, 121 కేసులు నమోదైతే, 2024లో 2,34,158 కేసులు నమోదయ్యాయి. ఇక సైబర్ క్రైం గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిపోయింది. వీటన్నింటిపై అజమాయిషీగా నిర్వహించాల్సిన ప్రభుత్వం చేష్టలుడిగి వ్యవహరిస్తూ కేవలం ప్రధాన ప్రతిపక్ష నేతలనే టార్గెట్ చేస్తున్నది. పదే పదే ఇందిరమ్మ రాజ్యం అంటున్న ఈ సర్కారులో పోలీస్ రాజ్యమే నడుస్తున్నది. ఆరు గ్యారెంటీలపై ప్రశ్నిస్తున్న ప్రధాన ప్రతిపక్ష నేతలను సీఎం రేవంత్ టార్గెట్ చేసి కేసుల్లో ఇరికిస్తున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై 10 కేసులు నమోదు చేసి అరెస్ట్ సాకుల కోసం అనేక రకాలుగా రంధ్రాన్వేషణ సాగిస్తున్నారు. కేసీఆర్‌పై రాజకీయ కక్ష పెంచుకొని రాజకీయాలను పూర్తిగా ప్రతీకారాత్మకంగా మార్చేయడం గమనార్హం. బీఆర్ఎస్ సీనియర్ నేత, ఫైర్ బ్రాండ్ హరీశ్‌రావు గొంతు నొక్కే ప్రయత్నం అడుగడుగునా జరుగుతున్నది. ఆయనపై ఆరు కేసులు నమోదు చేసి రాక్షసానందం పొందుతున్నారు. సిద్దిపేటలో బీఆర్ఎస్ ఆఫీస్‌పై దాడి చేయడమే కాకుండా, ఎక్కడ ఏ ఘటన జరిగినా, ఎవ్వరే కేసుల్లో ఇరుకున్నా హరీశ్‌నే రోజూ గృహ నిర్బంధం చేయడం పరిపాటిగా మారింది. సీఎం రేవంత్ తన పాలనా కాలమంతా కేటీఆర్ అరెస్ట్, హరీశ్‌పై కేసులు, మాజీ సీఎం కేసీఆర్ పై విచారణలకే కేటాయిస్తుండటం తెలంగాణ సమాజం నిశితంగా గమనిస్తున్నది. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సహా ఎర్రోళ్ల శ్రీనివాస్ వంటి ఉద్యమకారులపై కావాలని కేసులు పెట్టి సెలవు రోజుల్లో అరెస్టు చేస్తూ సీఎం వికృత ఆనందాన్ని పొందుతున్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఏ వర్గమూ సంతోషంగా లేదనడానికి అనేక ఉదాహరణలున్నాయి. రైతులను ఈ సర్కారు మోసం చేసిందనడానికి రైతు రుణమాఫీ, రైతు భరోసాలే ప్రత్యక్ష ఉదాహరణలు. కేసీఆర్ సర్కారు ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుబంధు దేశవ్యాప్తంగా ఒక రోల్ మాడల్‌గా నిలిచింది. దీని పేరును రైతు భరోసాగా మార్చి ఏడాదికి 10 వేలు కాకుండా 15 వేలు ఇస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలందరూ ప్రజల దగ్గరకు వెళ్లి పదే పదే చెప్పారు. వరంగల్‌లో జరిపిన భారీ బహిరంగ సభలో రైతు డిక్లరేషన్ పేరిట 15 వేలు ఇస్తామని రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రాహుల్‌గాంధీ మాత్రమే కాదు, ప్రియాంకాగాంధీ, మల్లికార్జున ఖర్గే వంటివారు కూడా పాల్గొన్న ప్రతి సభలో రూ.15 వేలు ఇస్తామని చెప్తూనే వచ్చారు. ఇక ప్రగల్భాల రేవంత్‌రెడ్డి అయితే 'కేసీఆర్ ఇచ్చే ముష్టి 10 వేలు ఎందుకు? మా ప్రభుత్వం రాగానే ఎకరాకు 15 వేలు ఇస్తామని' ఊరూరా తిరిగారు. రాహుల్‌గాంధీ సహా కాంగ్రెస్ అగ్రనేతలందరూ చెప్తున్నారు కాబట్టి అమలు చేస్తారని ప్రజలు అమాయకంగా వీరి మాటలు నమ్మారు. దగా చేయటం కాంగ్రెస్ డీఎన్‌ఏలో ఉన్నదనే విషయాన్ని తెలంగాణ రైతాంగం మర్చిపోయింది. ఎన్నికలు అయిన తర్వాత వాయిదాల పర్వం ప్రారంభమైంది. సోనియాగాంధీ పుట్టినరోజుకు కానుకగా ఇస్తామన్నారు. రాష్ట్రానికి అప్పులు ఉన్నాయి కాబట్టి తర్వాత ఇస్తామన్నారు. వాయిదాలు వేసి వేసి ఇప్పుడు రూ.15 వేలు కాదు, రూ.12 వేలు మాత్రమే ఇస్తామని రేవంత్‌రెడ్డి సర్కారు నిసిగ్గుగా ప్రకటించింది. అది కూడా వ్యవసాయయోగ్యమైన భూములకు అని కొందరు మంత్రులు బహిరంగంగా చెప్తున్నారు. కానీ, వ్యవసాయ యోగ్యమైన భూములంటే ఏమిటో చెప్పటం లేదు. అంతేకాదు, సాధారణంగా రైతులకు వానకాలం నాట్లకు పెట్టుబడులు అవసరమవుతాయి. ఆ సమయంలో ప్రభుత్వం భరోసా ఇవ్వకుండా రూ.11 వేల కోట్లు ఎగ్గొట్టింది. ఇప్పుడు యాసంగిలో షరతులతో కూడిన పంపిణీ చేస్తానంటున్నది. తెగించి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాపాడుకునేందుకు కాంగ్రెస్ కబంధహస్తాల నుంచి బయటపడేవరకు ఎత్తిన పిడికిలి దించకుండా కాంగ్రెస్ పోకడలపై యుద్ధానికి సిద్ధం కావాలి. తెలంగాణ మట్టి బిడ్డలకు తెలంగాణ తల్లి ఉగ్గుపాలతోనే ప్రశ్నించడం నేర్పింది. ప్రపంచంలో ఎన్నో విప్లవ సామాజిక ఉద్యమాలకు నాయకత్వం వహిస్తుంది నేటికీ తెలంగాణ బిడ్డలే. వర్గ పోరాటమైనా, వర్ణ పోరాటమైనా భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ప్రపంచంలోనే పోరాటం చేసిన చరిత్ర తెలంగాణకున్నది. ఇట్లా కొట్లాడిన తెలంగాణ బిడ్డలను ప్రశ్నిస్తే అరెస్టు చేస్తా, ప్రశ్నిస్తే జైలుకు పంపిస్తా అంటే తెలంగాణ సమాజం ఎన్నిసార్లు జైలుకెళ్లడానికైనా, ఎన్నిసార్లు కేసులు ఎదుర్కోవడానికైనా సిద్ధంగా ఉన్నదని తెలుసుకోవాలి తెలంగాణ సర్కారు పెద్దలు. ప్రజా పరిపాలన అని చెప్పి ఈ రోజు తెలంగాణలో రేవంత్ ఎమర్జెన్సీ నడుస్తున్నది. నాడు దేశంలో ఇందిరమ్మ ఎమర్జెన్సీ, నేడు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఎమర్జెన్సీ.. బుద్ధిజీవులు, శ్రమజీవులు, శ్రామికులు, విద్యార్థులు, యువకులు ప్రశ్నించాల్సిన మోకా వచ్చింది.




## మరణం మరింత దూరం

**క్రయోప్రిజర్వేషన్ వ్యవస్థ అభివృద్ధి**

**ప్రాణాంతక వ్యాధులు ఉన్న వారిని ఇందులో సంరక్షించే అవకాశం**

ప్రాణాంతక వ్యాధుల బారిన పడ్డ వారి ఆయుష్షు పెంచేందుకు ఉపయోగపడే ప్రపంచంలోని మొదటి క్రయోప్రిజర్వేషన్ వ్యవస్థను శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ఏఐ శాస్త్రవేత్త, యాంటీ ఏజింగ్ పరిశోధకుడు డాక్టర్ అలెక్స్ ఝూవోరోన్కోవ్, మాలిక్యూలర్ బయాలజిస్ట్ హషేమ్ అల్ ఘైలి కలిసి 'టైమ్‌షిఫ్ట్' పేరుతో ఈ వ్యవస్థను అభివృద్ధి చేశారు. ప్రాణాంతక వ్యా ధుల బారిన పడ్డ వారిని ఈ క్రయోప్యాడ్‌లలో పెడితే వారి ఆరోగ్యం మరింత క్షీణించకుండా చూడొచ్చని, వారి న్యూరోడీజెనరేటీవ్ వ్యాధులు, క్యాన్సర్ల అభివృద్ధిని తగ్గించవచ్చని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. కొన్నేండ్ల పాటు మనుషులను వీటిల్లో పెట్టవచ్చని, తద్వారా వారికి అందించాల్సిన చికిత్సను అభివృద్ధి చేసేందుకు పరిశోధకులకు సమయం లభిస్తుందని తెలిపారు. ఈ క్రయోప్యాడ్‌లలో -196 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుంది. ఇంత తక్కువ ఉష్ణోగ్రతలో మంచు ఏర్పడకుండా కొన్ని గ్యాస్‌లను, క్రయోప్రొటెక్టన్స్‌లను వాడతారు. సాధారణంగా మృతదేహాన్ని ఎక్కువకాలం భద్రపరచడానికి ఇలా తక్కువ ఉష్ణోగ్రతల్లో భద్రపరుస్తారు. తాము మొదటిసారి జీవించి ఉన్న మనుషులను కాపాడేందుకు ఈ క్రయోప్యాడ్‌లను తయారుచేసినట్లు శాస్త్రవేత్తలు చెప్పారు. మనిషి ఈ ప్యాడ్‌లో ఉన్నప్పుడు వారి సన్నిహితులు మాట్లాడటానికి ఒక ఏఐ ఆధారిత అవతార్‌ను సైతం తయారు చేస్తామని తెలిపారు.

# మానని గాయానికి మందు




వినాశనం, విస్పోటనం మధ్య చిక్కుకున్నది మానవ జీవితం. ఇలాంటి పరిస్థితుల్లో ఎలా చిక్కుకున్నామని ఒక్కసారి మనల్ని మనం ప్రశ్నించుకుంటే.. మనుషులకు మధ్య దూరం ఎలా పెరిగిందో సులభంగా అర్థమవుతుంది. మనిషి మూర?త్వ ఆలోచనలే ఇందుకు కారణం. దీనివల్ల ఈ ఆధునిక కాలంలో కూడా కొన్ని సమూహాలు ఇంకా నలిగిపోతూనే ఉన్నాయి. అలాంటి వారి గాయాలకు పసునూరి కథలు మందు రాస్తాయనడంలో సందేహం లేదు. పసునూరి రచనల్లో శ్రమైక జీవన సౌందర్యం ఉన్నది. కథల్లో జీవం ఉన్నది కాబట్టే అతని రచనలు అంత చిక్కగ ఉంటాయి. శ్రమజీవుల నుంచి పుట్టిన ప్రతీ వాక్యం సజీవంగా ఉంటుంది. కొన్నేండ్ల పాటు కాదు, కొన్ని తరాలనే శాసిస్తుంది. అట్లా పసునూరి రచించిన 'కండీషన్స్ అప్లయ్' పుస్తకంలోని కథలు ఆధునిక దళితుల గోసలను కండ్ల ముందుంచుతాయి. 2జీ నుంచి 5జీకి వచ్చినా మారిందేమీ లేదు. జనరేషన్ మారిందే తప్పా.. మనిషిలో ఇసుమంత కూడా మార్పు రాలేదు. ఇక్కడ కులోన్మాదం అనే మాయరోగం కరోనా కంటే వేగంగా విస్తరిస్తోందనే చేదునిజాన్ని చాటుతున్నాయి 'కండీషన్స్ అప్లయ్' పుస్తకంలోని కథలు. పాదం కింద ఒక నినాదం మొలుస్తుందనేది అక్షర సత్యం. ఊరు కాని ఊరు. దేశం కాని దేశం దాటి మనుషులను ముక్కలుగా చేస్తుంది. మనిషికి మనిషికి మధ్య దూరాన్ని పెంచుతోంది. ప్రయోగశాలలు, వైద్యాలయాల్లో కూడా అంటరానితనం ఇంకా అలానే ఉందనడంలో సందేహం లేదు. అద్దె గర్భం ద్వారా పుట్టే బిడ్డను కూడా కులమతాలతో వేరు చేస్తున్నారు ఈ కులోన్మాదులు. అమ్మతనాన్ని సైతం మైక్రోస్కోప్‌తో పరీక్షించే తరహాలో ఉంది నేటి సమాజం. తన కులానికి చెందినవారి ద్వారానే దాన్ని కొనేందుకు ప్రయత్నిస్తుంది కులోన్మాదం. కడుపుకే కనులుంటే కడుపు కోత అనుభవించేదా? అని ప్రశ్నించేదే ఇందులోని 'కండీషన్స్ అప్లయ్' కథ. ఊరిలో అంబేద్కర్ విగ్రహం పెట్టనివ్వకుండా దొర కుట్ర చేస్తే బహుజనులు తిప్పికొట్టిన ఒక ఉద్యమానికి స్ఫూర్తినిచ్చింది 'ధమ్కీ' కథ. ఆకలిని తట్టుకోలేక ఆకులు తిన్న లింగడిని ఆదుకోవాల్సింది పోయి, అతని ఆకలిని దైవత్వంతో పోల్చడం సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయం. ఇలాంటి సంఘటనను చూపించిందే 'లీఫ్ మ్యాన్' కథ. పల్లె నుంచి పట్నం దాకా, పాఠశాల నుంచి విశ్వవిద్యాలయాల వరకు కులోన్మాద విషం ఎంతలా విస్తరించిందో 'ప్యూర్లీ నాన్ వెజిటేరియన్' కథ వివరిస్తుంది. కట్టుకథలు, అసత్య ప్రచారాలతో మతకల్లోలాలు జరుగుతాయని చెప్పేదే 'వాట్సప్ స్టేటస్' కథ. ఇట్లా 'కండీషన్స్ అప్లయ్' పుస్తకంలో మొత్తం 19 కథలున్నాయి. మొదటి కథ 'లీఫ్ మ్యాన్' కాగా, ఆఖరిది 'వెంటాడే పాట'. నిన్ను నువ్వు నిరూపించడానికి సాహసిస్తే, నువ్విక ఒంటరిగా మిగలవంటూ ధైర్యాన్నిస్తాయని చెప్తుందీ పుస్తకం.

# ఇది కదా ఐలమ్మ ఆశయం!



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తికావడంతో ఇటీవల ఘనంగా విజయోత్సవాలు జరుపుకొన్నది. అధికారంలోకి రాగానే చే(ఆరు) గ్యారెంటీల అమలుపై దృష్టిపెట్టిన కాంగ్రెస్ సర్కార్ వాటిలో ఒక్కటి, రెండు మాత్రమే, అవి కూడా అరకొరగా అమలుచేసింది. దీంతో ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. పాలకులం కాదు, సేవకులమని కాంగ్రెస్ నాయకులు మొదటినుంచీ చెప్తున్నారు. తమది ప్రజా పాలన అని చెప్తూ ప్రజాదర్బార్‌లు కూడా నిర్వహించారు. ఇది ప్రజాపాలనకు నిదర్శనమని వందిమాగధులు వంత పాడుతున్నారు. ముఖ్యమంత్రి కూడా ప్రజల్లో కాంగ్రెస్‌ప్రాబల్యం తగ్గకుండా చూసేందుకు ప్రయత్నిస్తున్నా రు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం న్యూయార్క్ వలె మారబో తున్నదని ప్రకటించారు. అంతేకాదు, మన దేశంలోని రాష్ట్రాలతో కాదు, ఇతర దేశాలతో తాము పోటీ పడుతున్నామని కూడా సెలవిచ్చారు. గత ప్రభుత్వం ప్రకటించిన నోటిఫికేషన్ల ద్వారా 55 వేల ఉద్యోగాలు భర్తీచేసి అపాయింట్‌మెంట్ ఆర్డర్లకు ఎల్బీ స్టేడియాన్ని అడ్డాగా మార్చారు. అయితే, మాటలు చెప్పడం సులువే, అమలు, ఆచరణే కష్టం. చాకలి ఐలమ్మ వర్ధంతి సభలో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా ఆమె మనమరాలును నియమిస్తున్నామని సీఎం ప్రకటించారు. ప్రతిష్టాత్మక కోఠి మహిళా కళాశాలకు ఐలమ్మ పేరు పెట్టడం ఆమెకు నిజమైన నివాళి అని ముఖ్యమంత్రి చెప్పారు. బడుగు, బలహీన వర్గాలకు ఇది కొంతవరకు ఊరటే. దొరల గడీలను బద్దలుకొట్టి, పెత్తం దారీతనానికి పాడె కట్టిన ధీరవనిత ఐలమ్మ. వెట్టిచాకిరికి వ్యతిరేకంగా ఆమె పోరాడారు. భూస్వామ్య వ్యవస్థను నిర్మూలించాలనే లక్ష్యంతో పోరు సలిపారు. ఐలమ్మకు కావాల్సింది పేరు కాదు, వట్టి హామీలు, మాటల గారడీతో ఈ వర్గాలను మభ్యపెట్టడం అసలు కానే కాదు, ఆయా వర్గాలకు భూములు పంచి, జీవనోపాధి కల్పించి వారి సామాజిక హోదాను పెంచడమే ఐలమ్మ సంకల్పం. అయితే, ఈ వర్గాల బలహీనతలను సొమ్ము చేసుకొని అసలైన అధికారాన్ని భూస్వాములైన పెట్టుబడిదారులు అనుభవిస్తున్నారు. భూమిని పునఃపంపిణీ చేయడం ద్వారా సామాజిక న్యాయాన్ని సాధించవచ్చు. తద్వారా భూ యాజమాన్యంలో ఉండే అసమానతలను రూపుమాపవచ్చు. అందుకే, 'ఒట్టి మాటలు కట్టిపెట్టవోయి గట్టిమేలు తలపెట్టవోయి' అన్న గురజాడ మాటల సాధన చాకలి ఐలమ్మకు అసలైన నివాళి. అదే ఆమె ఆశయం కూడా. 1948 సెప్టెంబర్‌లో భారత్‌లో తెలంగాణ విలీనమైనప్పటికీ, ఎస్టేట్ల చట్టం రద్దయినప్పటికీ, 1973లో అప్పటి కాంగ్రెస్ సర్కార్ భూ పంపిణీ చట్టాన్ని తీసుకువచ్చి, 1975లో ఆ చట్టాన్ని అమలుచేసింది. ఈ రెండేండ్లలో భూస్వాములందరూ తమ భూములను బినామీ పేర్లపై మార్చుకున్నారు. తద్వారా చట్టాల పరిధిలోకి భూములు రాకుండా తప్పించుకున్నారు. దీనికి అప్పటి అధికార, ఉద్యోగ యంత్రాంగం తోడ్పడింది. ప్రస్తుతం పట్టణ భూ పంపిణీ చట్టాలను పూర్తిగా రద్దుచేశారు. దీంతో కొంతమంది భూస్వాములు వందల ఎకరాలను ఆక్రమించి ఫ్యాక్టరీలు, ఫామ్‌హౌజ్‌లు నిర్మించుకొని భూమిని అట్టిపెట్టుకున్నారు. అదే సమయంలో కార్పొరేట్ సంస్థలు ఉనికిలోకి వచ్చాయి. ఇది పాతకాలం నాటి జమిందారీ వ్యవస్థను తలపిస్తుంది. ధరల నిర్ణయంతో పాటు, భూముల కేంద్రీకరణ అంశం ఈ కార్పొరేటీకరణలో ప్రధానంగా ముందుకువచ్చింది. దీన్ని సమర్థిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలు కూడా తీసుకువచ్చాయి. తెలంగాణలో ఎస్సీలు సుమారు 14.28 శాతం మంది ఉన్నారు. బీసీలు 40 శాతానికి పైగా ఉన్నారు. ఇతర బలహీనవర్గాలు 20 శాతం వరకు ఉండవచ్చు. మొత్తంగా ఈ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల జనాభా 75 శాతం వరకు ఉంటుంది. కానీ, వీరిలో 29.97 శాతం మంది చేతుల్లో అసలు భూమే లేదు. అయితే, మిగిలిన 45 శాతం మంది చేతుల్లో 30 శాతం సేద్యపు భూమి మాత్ర మే ఉన్నది. మిగిలిన 70 శాతం సేద్యపు భూమి 25 శాత మే ఉన్న భూస్వాముల చేతుల్లో ఉన్నదని సెస్సు ఒక అధ్యయనంలో వెల్లడించింది. ఇది భూస్వామ్య వ్యవస్థను పరిరక్షించడమే. ప్రపంచంతో పోటీ పడాలంటే దక్షిణ కొరియాలో మాదిరిగా భూ గరిష్ఠ పరిమితిని ఏడున్నర ఎకరాలుగా నిర్ణయించాలి. చైనా వలె 17 రోజుల్లో భూ పంపిణీ చట్టాలను అమలుచేయండి. మన దేశంలో పంచిన మొత్తం భూమిలో ఒక్క పశ్చిమబెంగాల్‌లోనే 20 శాతం పంచా రు. మన రాష్ట్రంలో వామపక్ష సిద్ధాంతాలకు కాలం చెల్లకుండా ఉండాలంటే భూ పంపిణీపై పోరాటం చేయాలి. అదే చాకలి ఐలమ్మకు అసలైన నివాళి. భూ పంపిణీ చేసి సామాజిక తెలంగాణ తేవాలి. అప్పుడే ఐలమ్మ ఆశయం నెరవేరుతుంది.

# వారంపాటు అసెంబ్లీ శీతాకాల సమావేశాలు?

అసెంబ్లీ శీతాకాల సమావేశాలను వారం రోజులపాటు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం. ఈ నెల 9న అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైనప్పటికీ, సోమవారం వరకు వాయిదా పడిన విషయం తెలిసిందే. సోమవారం ఉదయం సమావేశాలు పునఃప్రారంభమైన తర్వాత తొలుత సభ్యుల మౌఖిక ప్రశ్నోత్తరాలు నిర్వహించనున్నారు. అనంతరం బీఏసీ (బిజినెస్ అడ్వయిజరీ కమిటీ) సమావేశం కానున్నది. సభను ఎన్ని రోజులు నిర్వహించాలి? ఏయే బిల్లులు ప్రవేశపెట్టాలి? వంటి అంశాలపై బీఏసీలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. సభ సమావేశాలను వారంపాటు నిర్వహించాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించినట్టు సమాచారం. పంచాయతీరాజ్, మున్సిపల్ వ్యవహారాలు సహా పలు శాఖల బిల్లులు సభకు వచ్చే అవకాశాలున్నట్టు తెలిసింది. కాగా, గత సోమవారం సమావేశాల ప్రారంభం రోజే తెలంగాణతల్లి నూతన విగ్రహం, రూపురేఖలు వంటి అంశాలపై సభలో చర్చించారు. అయితే, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ సభ్యులను ఉభయసభల్లోకి ఉద్దేశపూర్వకంగానే రాకుండా చేసి, ప్రభుత్వం చర్చ పెట్టిందనే విమర్శలు వినిపించాయి. తెలంగాణ ప్రజలు ఆరాధించిన తల్లిని కాదని, అభయహస్తం తల్లిని ఉద్దేశపూర్వకంగా రుద్దాలనే కుట్రను ప్రభుత్వం చేసిందని, ఆ బండారం అంతా తాము బయటపెడతామనే భయంతోనే తమను ముందస్తుగానే సభకు రాకుండా అరెస్టు చేయించిందని బీఆర్ఎస్ ఆరోపించింది. ఈ నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాలపై సర్వత్రా ఆసక్తి, ఉత్కంఠ నెలకొన్నది.



## నేడు క్యాబినెట్ భేటీ

రాష్ట్ర మంత్రివర్గం సోమవారం భేటీ కానున్నది. శాసనసభ ప్రాంగణంలోని అసెంబ్లీ కమిటీ హాల్-1లో మధ్యాహ్నం రెండు గంటలకు క్యాబినెట్ సమావేశం కానున్నది. అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న పలు బిల్లులపై క్యాబినెట్‌లో చర్చించి, ఆమోదించనున్నారు.

# మనసూ.. మస్తిష్కాలను మేల్కొల్పే కథ



మనిషి మాటలు నేర్చినప్పుడే కథ పుట్టింది. అక్షరాలతో పెరిగింది. అమ్మ చెప్పింది కథ. ఊహాశక్తికి రెక్కలు తొడిగింది కథ. బతుకుకు అద్దం పట్టింది కథ. ఇంతకూ కథాక్రమం బెట్టిదనిన.. సాహిత్యాన్ని కాలం, రచనా విధానాల ఆధారంగా చూసినప్పుడు అది ప్రాచీన, ఆధునిక సాహిత్యంగా విభజించబడుతుంది. కథా సాహిత్యంపై పూర్తి అవగాహన లేనివారు కథను ఆధునిక సాహిత్యంగానే పరిగణిస్తారు. అలా కథా పరిధిని, సాహిత్యంలో దాని స్థాయిని సరిగా అర్థం చేసుకోలేకపోతున్నారు. ఒక అంశం/ విషయం గురించి వివరించాలంటే దానిగురించి కొంత తెలిస్తే సరిపోతుంది. కానీ, ఒక అంశాన్ని విమర్శించాలంటే మాత్రం దాని పుట్టుక, పరిధి, విస్తృతి గురించి క్షుణ్ణంగా తెలుసుకోగలగాలి. అప్పుడే ఆ విమర్శకు విలువ ఉంటుంది. కథ గురించి పూర్తి అవగాహన రావాలంటే మొదట దాని పుట్టుక గురించి తెలుసుకోవాలి. అందరూ అనుకుంటున్నట్టుగా కథ అనేది ఆధునిక సాహిత్యం కాలంలో పుట్టిన పసిపాప కాదు. సాహిత్యం ఊపిరి పోసుకోవటానికి ముందే పుట్టి, ప్రపంచాన్ని, ప్రజల మనో సామ్రాజ్యాన్ని పాలించిన నిత్యనూతన అమర చక్రవర్తి. కథ గురించిన మొదటి ప్రస్తావన మనకు అగ్ని పురాణంలో కనపడుతుంది. అందులో సహజమనిపించే అసహజమే కథ అని వర్ణించబడింది. దీన్నిబట్టి చూస్తే కథ అనేది లిఖిత పురాణేతిహాస సాహిత్యం కంటే ప్రాచీనమైనదని తెలుస్తుంది. అంతేకాకుండా అందులో కథను ఏడు రకాలుగా వర్గీకరించారు. అవి కథ, ఆఖ్యాయిక, పరికథ, ఖండ కథ, ఉప కథ మొదలైనవి. ఇందులో ఆఖ్యాయిక వాస్తవిక ఇతివృత్తం గలది అని, కథ అంటే కల్పిత ఇతివృత్తం కలది అని వర్ణించబడింది. అక్షరయుత భాష సైతం నేర్వకమునుపే భావప్రసారమే సాధనంగా ఉండే కాలంలో మానవుడు తనలోని కళాత్మకతను వ్యక్తీకరించడానికి ఎన్నుకున్న సాధనమే కథ. తను చూసిన విడివిడి పూసల వంటి సన్నివేశాలు, సంఘటనలకు తనలోని ఊహాశక్తి సూత్రాన్ని జోడించి దాన్ని ఒక మంచి హృదయాకర్షణీయమైన రూపంగా సృష్టించగలిగాడు. ఆ ఊహాశక్తి కథుకుడి ఆలోచనలకు సంతృప్తి ఇచ్చినప్పటికీ, ఎక్కువ కాలం శ్రోతల మనసును ఆకట్టుకోలేకపోయింది. అందువల్ల అతడు కథను మరింత రసవత్తరంగా తీర్చిదిద్దేందుకు అందులో సందర్భోచితంగా అందమైన, మనసును ఆకట్టుకునే అల్లికలను, వర్ణనలను మిళితం చేయసాగాడు. అలా కథకు రూపం ఇచ్చే అల్లికలు 'రచయిత మెదడుకు సానపడుతూ, శ్రోత మనసును మరింతగా ఆకట్టుకోసాగాయి'. కథకు ప్రాణం పోసే వర్ణనలు 'రచయిత మనసులోని అనుభూతులకు ఒక సజీవ రూపాన్ని కల్పిస్తే, శ్రోతను ఊహా లోకంలోకి ఎత్తుకెళ్లి, మధుర జ్ఞాపకాలను అందించసాగాయి.' అంతేకాక కథ ప్రసరణ ముఖ్యంగా ఆశు రూపంలోనే సాగుతుంది. అలా కథ సారాంశాన్ని గుర్తుంచుకొని, తమదైన ఊహల్ని, అనుభూతులను, తమలోని చిలిపి ప్రణయ భావాలను కొత్తగా జత చేస్తూ, దానిని నిరంతరం సరికొత్తగా ముస్తాబు చేస్తుంటారు. అందుకే కథ అనేది 'మనసు (అనుభూతులు) %-% మెదడు (ఆలోచనలు)ల మేలిమలుపుగా' అభివర్ణించబడుతుంది. మొదట్లో వచనం రూపేణా మాత్రమే ప్రసరణ జరిగిన కథ తదనంతర కాలంలో క్రమబద్ధమైన పదవిరుపుల చేత లయను పొంది, మధురమైన గాత్రరూపేణా పాటలుగా తన ఉనికిని మెరుగుపరుచుకుంది. అలా కథ జనాకర్షణకు అవసరమైన మార్పులను అందిపుచ్చుకుంటూ, తన అస్తిత్వాన్ని పదిలపరుచుకున్నది. ఇదంతా అక్షర రూపం పొందని భాషా ప్రయోగం కంటే ముందే జరిగింది. అంటే కథ అనేది లిఖిత సాహిత్యం కంటే ప్రాచీనమైనది, సంఘ మానవుని తొలి కళాభివ్యక్తి రూపంగానూ ప్రసిద్ధమైనది. కథ అంటే వర్ణనలు, కథనం కూర్చటమే కాదు, కాలాతీతంగా మనసులను హత్తుకోగలిగి ఉండాలి. బృహత్కథ, చందమామ, పేదరాశి పెద్దమ్మ, భట్టి విక్రమార్క కథలే అందుకు ఉదాహరణ. నిర్మాణాత్మకత దృష్ట్యా మరికొన్ని కథలు కథకు నిదర్శనంగా గుర్తుండిపోతాయి. అందులో తొలి వరసలో నిలువదగినది బృహత్కథ. తెలుగువాడైన గుణాఢ్యుడు రాసిన బృహత్కథ ప్రపంచ కథా సాహిత్యానికే నడకలు నేర్పిన సూత్రప్రాయ ఉద్గ్రంథం. లిఖిత అక్షర జ్ఞానం పొందిన తర్వాత పురాణేతిహాసాలు కావ్యాదులు వెలువడ్డాయి. పురాణేతిహాసాలలో దైవత్వ అంశాలు, ఆముష్మిక జీవితాంశాలు ప్రధాన ఇతివృత్తాలుగా, కారణజన్ములు, చక్రవర్తుల జీవితాలు, ప్రణయ తత్వాలు ఇతివృత్తాలుగా కావ్యాదులు వెలువడ్డాయి. అంతేకాక ఈ సాహిత్యం జటిల గ్రాంథిక భాషలో ఉండటం, సామాన్యుల ప్రజల జీవితాలను స్పర్శించకపోవడం వల్ల ఇవి సామాన్య జన బాహుళ్యంపై అంతగా ప్రభావం చూపలేకపోయాయి. దాంతో సామాన్యుల జీవితాలను, వారి సంస్కృతిని ప్రపంచానికి చాటిచెప్పడానికి, లిఖిత సాహిత్య జ్ఞానాన్ని సామాన్యులకు పరిచయం చేయడానికి సాహిత్యకారులకు కనపడిన ఒకే ఒక్క మార్గం కథ. అలా మొదటగా కథలు కావ్య ప్రక్రియలో ప్రవేశించి, కథా కావ్యాలుగా పరిణతి చెందాయి. ఆ పరంపరలో తొలిసారి కేతన దశ కుమార చరిత్ర అనే కావ్యంను కథా రూపేణా అనువదించారు. కథలను కావ్యాలలో ప్రవేశపెట్టి కథా కావ్యాలుగా మార్చే క్రమంలో ఒక పెద్ద సవాలు ఎదురైంది. అదే అటు లిఖిత సాహిత్యకారులను, ఇటు నిరక్షరాస్యులను ఆకట్టుకోవాల్సి రావటం. అందుకోసం రచనా ప్రకారం అందులో సాహిత్య నియమాలను జొప్పించి అటు శిష్ట సాహిత్యవేత్తలను, ఇతివృత్తంలో సామా న్య జీవన విధానాలను, వారి సంస్కృతి సంప్రదాయాలను మిళితం చేస్తూ, ఇటు జానపదులను మెప్పించటంలో కథా కావ్యాలు మరింత సఫలమయ్యాయనే చెప్పవచ్చు. అందుకు జక్కన రాసిన విక్రమార్క చరిత్రను సజీవసాక్ష్యంగా చూపించవచ్చు. విక్రమార్కుడి జీవితాన్ని అద్భుతమైన వర్ణనలతో వివరిస్తూనే, అతడి సాహస గాథలను, అద్భుతమైన మానవాతీత శక్తులను సామాన్య జీవన విధానం, సంస్కృతులతో సందర్భోచితంగా ముడిపెడుతూ ఎంత గొప్ప కథాకావ్యంగా తీర్చిదిద్దారంటే ఎన్ని శతాబ్దాలు గడిచినప్పటికీ విక్రమార్కుని పేరు తెలియనివారు ఉండరనటం అతిశయోక్తి కాదు అనేంతలా. అలా ప్రజాదరణ కోసం, తమ అస్తిత్వాన్ని పదిలపరుచుకోవడం కోసం అనేక ప్రక్రియలు, రచనలు కథారూపంలోకి మార్చబడినాయి. ఉదాహరణకు రాజశేఖరుడి విద్దసాల భంజిక అనే నాటకం తర్వాతి కాలంలో మంచన కేయూరబాహు చరిత్రగా, భాగవత పురాణం జన వ్యవహారంలో హరికథలుగా మారడమే. తొలినాళ్లలో పురాణేతిహాస కావ్య ప్రబంధాల వలనే కథలో కూడా కొన్ని రసాలు నిబద్ధం చేయబడ్డాయి. అవి ఆది- భయానక, మధ్య-కరుణ, అంత్యంలో అద్భుతం. కానీ, జానపదులు వీటితో పాటు మరో రసం కూడా కథలో చేర్చుకున్నారు. అదే వీర రసం. ఒక రకంగా చెప్పాలంటే అదే వారి కథల్లో ప్రధానాంశం. సమాజంలో ఉన్న అన్యాయాన్ని ఎదిరించినవారిని, మంచి కోసం, సమాజం కోసం, జన్మభూమి కోసం ప్రాణాలు సైతం లెక్కచేయక పోరాడిన వీరులను దేవుళ్లుగా అభివర్ణిస్తూ, వారి సాహసాలను, పోరాటాలను, పూర్తి జీవితాన్ని ఒక కథగా కూర్చుతూ, భవిష్యత్తు తరాలకు ఉగ్గు పాలతో నేర్పిస్తారు. అవే వీరగాథలు. ఉదాహరణకు పండుగ సాయన్న మియ్యసాబ్ కథలు. వీరు ఆ వీరుల త్యాగాలను, స్ఫూర్తిని మరుగున పడకుండా, వారు చూపిన ధైర్య సాహసాలను భావితరాలు అలవర్చుకోవాలని వాటిని గానం కట్టి పాటలుగా పాడుతారు, అవే వీరగాథ గేయాలు. తర్వాత వాటిని ప్రదర్శన రూపాలుగా మలిచి, రంగస్థలంపై కూడా ప్రదర్శించసాగారు. ఆ వీరగాథ ప్రదర్శన కళారూపమే బుర్రకథ. ప్రాచీనకాలంలో వర్ణన ప్రధానంగా సాగిన సాహిత్యం తర్వాతికాలంలో భావ ప్రధానంగా పరిణామం చెందింది. అలాగే వర్ణన ప్రధానంగా ఉన్న కథ కూడా నవల రూపేణా విషయ ప్రధానంగా మారి, కథానికగా పరిణతి చెందింది. నాటి అద్భుత, వీర సమన్వయ గర్భిత కాలం నుంచి నేటి విషయ వ్యక్తీకరణ కాలం వరకు కథ భౌతిక రూపంలో ఎన్ని మార్పులు వచ్చినప్పటికీ రచన, కూర్పు, వ్యక్తీకరణ, పాఠక ఆకర్షణ మొదలైన అంశాల సఫలత అనేది మనసు (అనుభూతులు)- మెదడు (ఆలోచనలు)లతో పెనవేసుకున్న అవినాభావ సంబంధాన్ని మాత్రం అవిరళంగా కొనసాగిస్తూనే ఉన్నది.

# బతుకమ్మ లేని తల్లిని ఊహించలేం

'ఉద్యమకారులు, కవులు, కళాకారులు, మేధావుల ఏకాభిప్రాయంతో 'తెలంగాణ తల్లి' ఇలా ఉండాలని నిర్ణయించి నాడే ఆ తల్లిని హుందాగా రూపొందించారు. నేడు ఆ ఆకృతిని బోసిపోయినట్టుగా మార్చడం రాష్ట్రానికే సిగ్గుచేటు. కేసీఆర్ ఆనవాళ్లను లేకుండా చేస్తానని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి ఆ దిశగానే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నట్టుంది' అని తెలంగాణ ఉద్యమకారుడు, నాగర్‌కర్నూల్‌కు చెందిన కవి వనపట్ల సుబ్బయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన 'నమస్తే తెలంగాణ'తో ముచ్చటించారు.



**తెలంగాణ తల్లి మార్పు విషయంలో ఓ కవిగా మీ అభిప్రాయం ఏమిటి?**

వనపట్ల సుబ్బయ్య: బతుకమ్మ లేని తెలంగాణ తల్లిని ఓ అభిమానిగా, ఓ కవిగా ఊహించుకోలేకపోతున్నా. ఓ రాజకీయ పార్టీనో లేక ఓ రాజకీయ నాయకుడో పెట్టింది కాదు బతుకమ్మ. తెలంగాణ లో అనాది నుంచి వారసత్వంగా వస్తున్న సంప్ర దాయం. 50 ఏండ్ల పాటు తెలుగు తల్లిగా ఉన్నటువంటి తెలంగాణలో మనకంటూ ఒక 'తెలంగాణ తల్లి' ఉండాలనే ఆలోచన చేసిన మొట్ట మొదటి వ్యక్తి కేసీఆర్. అలాంటి తెలంగాణ తల్లి విగ్రహంలో నాటి ఉద్యమకారులు బతుకమ్మకు ప్రముఖ స్థానం కల్పించారు. అలాంటి బతుకమ్మను నేటి తెలంగాణ తల్లి నుంచి వేరు చేయడం సిగ్గుచేటు.

**తెలంగాణ తల్లి విగ్రహం ఎప్పుడు వెలుగులోకి వచ్చింది? ఎప్పుడు, ఎక్కడ ఆవిష్కరించారు?**

తన చేతిలో బతుకమ్మ పెట్టుకొని ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం తొలిసారిగా 2006లో కరీంనగర్ జిల్లా సిరిసిల్లలో ఆవిష్కరింపబడింది. ఆ త ర్వాత తెలంగాణ తల్లి మనకు ఆరాధ్య దైవమైంది. ఏ తల్లయినా బట్టలు చినిగిపోయి ఉండాలని కోరుకోదు. అందుకే నాటినుంచి ఆభరణాలు, కిరీటం చేయించి అమ్మగా కొలుచుకుంటున్నాం.

**తెలంగాణ తల్లి రూపుమార్చాలనే ఆలోచన కాంగ్రెస్ పార్టీకి ఎందుకొచ్చిందంటారు.?**

తెలంగాణ తల్లి విగ్రహాన్ని మీరు అధికారంలో ఉండి పెట్టలేకపోయారు. అందుకే, ఇప్పుడు మేము పెడుతున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలకు పోతున్నది. కానీ అది వాస్తవానికి విరుద్ధం. 2006లోనే రాష్ట్ర వ్యాప్తంగా వేలకొద్దీ తెలంగాణ తల్లి విగ్రహాలు కొలువుదీరాయి. అమరవీరుల స్తూపం వద్ద ఏర్పాటుచేసిన విగ్రహం కావచ్చు, ప్రపంచ తెలుగు మహాసభలలో ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా పూజలందుకున్న తెలంగాణ తల్లి కావచ్చు.. ఇవన్నీ గతంలో ఏర్పాటుచేసినవే. రాష్ట్రంలో మూలమూలన తెలంగాణ తల్లి విగ్రహాలున్నప్పటికీ మళ్లీ పెట్టాలనే ప్రభుత్వ ఆలోచన వెనుక కేసీఆర్ ఆనవాళ్లను చెరిపివేయాలనే కుట్రలు కనపడుతున్నాయి.

**అంటే సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడమే మంచిదని మీ అభిప్రాయమా?**

నూటికి నూరు శాతం నా అభిప్రాయం అదే. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయం ఎదురుగా ప్రతిష్ఠించుకుందామనుకొని, అందుకోసం స్థలాన్ని కూడా సేకరించుకొని పెట్టుకున్నది. ఆలోపు అసెంబ్లీ ఎన్నికలు రావడంతో ఆ పనికి ఆగిపోయింది. ఆ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి అవకాశం ఇచ్చారు. ఆ అవకాశాన్ని కాంగ్రెస్ నాయకులు సద్వినియోగం చేసుకోకుండా ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. అందుకు ఉదాహరణే సచివాలయం ముందు రాజీవ్‌గాంధీ విగ్రహ ప్రతిష్ఠాపన. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించాల్సిన చోట, అసలు తెలంగాణకు, తెలంగాణ ఉద్యమానికి ఏ మాత్రం సంబంధంలేని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రతిష్ఠించడం తెలంగాణ అస్తిత్వాన్ని అణగదొక్కాలని చూడటమే. దానితోనే ఆగకుండా తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని కూడా మార్చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. తెలంగాణ తల్లి, బతుకమ్మలను వేరు చేయడం ఇంకా విచారకరమైన విషయం.

**కాంగ్రెస్ రూపొందించిన తెలంగాణ తల్లి మీకెందుకు నచ్చడం లేదు?**

సచివాలయంలో పెట్టిన తెలంగాణ తల్లి విగ్రహం చేతిలో అభయహస్తం ఉంది, అది చేయిగుర్తును పోలినట్టుగా ఉన్నది. ఆ చేతిలో బతుకమ్మ ఉంటే మాకు, తెలంగాణ ప్రజలకు గౌరవంగా ఉంటుంది. బతుకమ్మ లేని తెలంగాణ తల్లిని ఒక కవిగా నేను ఊహించుకోలేకపోతున్నా.

**ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠించిన కొత్త తెలంగాణ తల్లి విగ్రహం వెనుక పరాయి కుట్రలేమైనా దాగున్నాయని మీకు అనిపిస్తున్నదా?**

వంద శాతం అనిపిస్తున్నది. తెలంగాణ ఉద్యమ సమయంలో రెండు కండ్ల సిద్ధాంతాన్ని ప్రదర్శించిన చంద్రబాబు ప్రస్తుతం ఆంధ్రప్రదే శ్‌కు సీఎంగా ఉన్నాడు. ఆయన శిష్యుడు రేవంత్‌రెడ్డి ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా ఉన్నారు. గత పదేండ్లలో కేసీఆర్ చేసిన అభివృద్ధి ఆనవాళ్లను ఈ ఇద్దరు కలిసి తుడిచేయాలనే కుట్రలు చేస్తున్నట్టు ప్రస్ఫుటంగా అర్థమవుతున్నది. ఆ కుట్రలో భాగమే ఉద్యమ సమయంలో తయారు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం మార్చివేసి అబాసుపాలవుతు న్నది.

**సచివాలయం లోపల తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడం మంచి నిర్ణయమేనా?**

సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడమనేది హర్షించదగిన విషయం ఎంతమాత్రమూ కాదు. ఎందుకంటే రాష్ట్రంలోని నలుమూలల నుంచి ప్రజలు నగరానికి వస్తుంటారు, పోతుంటారు. ఆ తల్లి విగ్రహాన్ని చూడాలనుకున్నప్పుడు సచివాలయ పోలీసు సిబ్బంది వారిని లోపలికి అనుమతించే ఆస్కారం ఉండదు.

**అమరజ్యోతి గురించి మీరేమైనా చెప్పదలచుకున్నారా?**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడాలనే కోరిక నాదే కాదు, నాలుగుకోట్ల తెలంగాణ ప్రజలది కూడా. అరువై ఏండ్లు పోరాడినా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించకపోవడంతో, ఇక తెలంగాణ రాష్ట్రం రాదేమోనని, మేము ఆత్మబలిదానాలు చేసుకుంటేనైనా తెలంగాణ ప్రకటిస్తారేమోనన్న ఆశతో కొంతమంది యువకులు ఆత్మహత్య చేసుకున్నారు, అగ్నికి ఆహుతయ్యారు. వారి ఆశయాలకనుగుణంగా ఇవ్వాళ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. అలాంటి తెలంగాణ రాష్ట్రంలో బంగారు బాటగా దూసుకెళ్తున్న క్రమంలో పరాయి శక్తులు మళ్లీ తెలంగాణపై పడ్డాయి. అందులో భాగంగానే తెలంగాణ తల్లి విగ్రహ రూపంలో మార్పు, ఆ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేయడమే. ఇది తెలంగాణకు క్షేమదాయకం కాదు. ప్రభుత్వం ఇకనైనా పునరాలోచించుకొని తెలంగాణ తల్లి విగ్రహ మార్పులో వెనక్కి తగ్గాలి. లేకుంటే తెలంగాణ ప్రజలు సహించరు.

# కాలం ముందుకీ వెనక్కీ


ఇన్ఫోగ్రాఫిక్





మానవాళి దైనందిన జీవితం అంతా సూర్య గమనం మీదే ఆధారపడి ఉంది. తూర్పు కనుమల్లో సూర్యుడు ఉదయించింది మొదలు పడమటి కోనలోకి జారుకునే వరకు మానవాళి జాగృతమై ఉంటుంది. అయితే సూర్యోదయం, అస్తమయం, రాత్రి, పగటి వేళలు ఒక్కోదేశంలో ఒక్కోరకంగా ఉంటాయి. ప్రాంతాలను బట్టి వీటిల్లో హెచ్చుతగ్గులు ఉంటాయి. సూర్యుడి శక్తిని సంపూర్ణంగా వినియోగించుకోవాలనే లక్ష్యంతో కొన్ని దేశాల్లో గడియారంలో కాలాన్ని ముందుకీ, వెనక్కీ మార్చేస్తుంటాయి. దాన్నే 'డే లైట్ సేవింగ్ టైమ్' అని పిలుస్తుంటారు. అమెరికాతోపాటు ప్రపంచవ్యాప్తంగా సుమారు 72 దేశాలు ఈ 'డే లైట్ సేవింగ్ టైమ్' విధానాన్ని అనుసరిస్తున్నాయి. ప్రతి సంవత్సరం వేసవిలో ఈ దేశాల వాళ్లు గంట ముందుంటారు. మళ్లీ శీతకాలం ప్రారంభంలో మళ్లీ యథాప్రకారం కాలాన్ని సెట్ చేసుకుంటారు. అమెరికాలో మార్చి నెల రెండో ఆదివారం అర్ధరాత్రి 1.59.59 గంటల తర్వాత రెండు గంటలు కాకుండా గడియారంలో సమయాన్ని 3 గంటలుగా మారుస్తారు. అలా ఒక గంట సమయాన్ని ముందుకు జరుపుతారు. మళ్లీ నవంబర్ మాసం మొదటి ఆదివారం 1.59.59 గంటల తర్వాత సమయాన్ని మళ్లీ ఒంటిగంటకు సెట్ చేస్తారు. డే లైట్ సేవింగ్ టైమ్ విధానాన్ని అనుసరిస్తున్న దేశాలన్నీ కాస్త అటూఇటూగా ఇదే నెలల్లో సమయాన్ని ముందుకీ, వెనక్కీ జరుపుతుంటాయి. గడియారాల్లో మాన్యువల్‌గా సమయాన్ని మారుస్తారు. కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్స్ లాంటి పరికరాల్లో టైమ్ ఆటోమేటిక్‌గా మారిపోతుంది. ప్రజలు పగటి సమయాన్ని, సూర్యకాంతిని విస్తృతంగా ఉపయోగించుకోవాలని ఆయాదేశాలు ఈ విధానాన్ని పాటిస్తున్నాయి. సాధారణంగా ఉద్యోగులు, కార్మికులు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తారు. వేసవిలో సమయాన్ని గంట ముందుకు జరపడం వల్ల ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల మధ్య పని చేసి తొందరగా ఇంటికి వెళ్తారు (గడియారం పరంగా ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు). సాయంత్రం ఇంకా వెలుగు ఉంటుంది కాబట్టి కుటుంబంతో బయటికి విహారానికి వెళ్తారు. తద్వారా ఇండ్లలో విద్యుత్ వినియోగం తగ్గుతుంది. అలాగే సాయంత్రం వేళ విహారానికి వెళ్లే కుటుంబాల వల్ల మార్కెట్‌లో కొనుగోళ్లు పెరుగుతాయి. అలా ఆర్థిక వ్యవస్థ కూడా మెరుగవుతుంది. ఈ ఉద్దేశంతోనే పలు దేశాలు ఈ విధానాన్ని అమలు చేస్తున్నాయి. 1895 సంవత్సరంలో జార్జ్ హడ్సన్ అనే శాస్త్రవేత్త ఈ విధానాన్ని ప్రతిపాదించాడు. వేటకు వెళ్లడం ఆయన అభిరుచి. ల్యాబ్‌లో పనిముగిసే సమయానికి చీకటి పడుతుండటం ఆయనకు విసుగు తెప్పించింది. దీంతో గడియారంలో సమయాన్ని ఓ గంట ముందుకు జరిపితే.. సాయంత్రం పెందరాలే పని ముగించుకొని వెలుతురు ఉన్నప్పుడే వేటకు వెళ్లొచ్చని భావించాడట. అలా 'డే లైట్ సేవింగ్ టైమ్'కు శ్రీకారం చుట్టాడు. 1784 ప్రాంతంలో అమెరికాకు చెందిన శాస్త్రవేత్త, రాజకీయ నాయకుడు 'డే లైట్ సేవింగ్ టైమ్'ను ప్రతిపాదించాడని కొందరు చెబుతారు. 'డే లైట్ సేవింగ్ టైమ్' విధానాన్ని తొలిగా అమలుపరిచిన దేశం జర్మనీ అని చెబుతారు. 1916లో మొదటిసారి ఈ సమయ మార్పులను అమలుచేసింది. తర్వాత ఆస్ట్రియా, అమెరికా, యూరప్ దేశాలు కూడా ఈ పాలసీని పాటించడం మొదలుపెట్టాయి. ఇప్పటికీ మార్చి, నవంబర్ నెలల్లో టైమ్ అడ్జస్ట్‌మెంట్ చేస్తున్నాయి. ఇండియా సహా ఆసియా, ఆఫ్రికా దేశాలేవీ దీన్ని పాటించడం లేదు. అమెరికాలోని ఆరిజోనా, హవాయి రాష్ట్రాలు కూడా ఈ 'డే లైట్ సేవింగ్ టైమ్'ను పాటించడం లేదు.

# ఆక్స్‌ఫర్డ్ హెచ్చరిక బ్రెయిన్ రాట్



అలా ఫోన్ చూస్తూ కూర్చుంటే మెదడు పుచ్చిపోతుంది అనే తిట్లు ప్రతి ఇంట్లో వినిపిస్తూనే ఉంటాయి. ఫోన్ ఎక్కువ సేపు చూస్తున్నావంటూ పెద్దలు.. పిల్లల్ని తిట్టినప్పుడల్లా 'హోంవర్క్ కోసం' అని వాళ్లు సర్దిచెప్పే ప్రయత్నం చేయడం కామన్. 'నువ్వు కూడా ఫోన్ చూస్తున్నావ'ని పిల్లలు పెద్దల్ని నిలదీసినప్పుడు 'అది ఆఫీసు పని మీద అని మభ్యపుచ్చడమూ' చూస్తున్నాం! ఒక్క మాట మాత్రం వాస్తవం. లోకం అంతా ఇప్పుడు ఫోన్ అనే వ్యసనంతోనే జీవిస్తున్నది. డేటా చవకగా మారిపోవడంతో ఆ వ్యసనం నానాటికీ విస్తరిస్తున్నది. ఇంతకీ ఈ తెలిసిన విషయాన్నే మళ్లీ గుర్తుచేసుకోవడానికి ఓ కారణం ఉంది. ఆంగ్ల నిఘంటువుల్లో తలమానికం అయినా ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ సోషల్ మీడియా వల్ల కలిగే అనర్థాన్ని సూచించే 'బ్రెయిన్ రాట్' అనే పదాన్ని 'వర్డ్ ఆఫ్ ది ఇయర్'గా ప్రకటించింది.

## ఏమిటీ వర్డ్ ఆఫ్ ది ఇయర్?

నిఘంటు నిర్మాణంలోనో, భాష చుట్టూ అల్లుకునో పనిచేసే చాలా సంస్థలు ఏటా ఒక ముఖ్యమైన పదాన్ని 'వర్డ్ ఆఫ్ ది ఇయర్'గా ప్రకటిస్తుంటాయి. దాదాపు 50 ఏళ్ల క్రితం మొదలైన ఆనవాయితీ ఇది. కేంబ్రిడ్జ్, కొలిన్స్, వెబ్‌స్టర్‌లతోపాటుగా ఆక్స్‌ఫర్డ్ కూడా ఏటా ఈ ప్రక్రియ చేపడుతుంది. గత ఏడాదిలో ఆ పదాన్ని ఉపయోగించిన తీరు, భావప్రకటన సంస్కృతులను అది ప్రతిబింబించిన విధానం ఆధారంగా ఈ పదాన్ని నిర్ణయిస్తారు. ఆక్స్‌ఫర్డ్ కోసం నిష్ణాతులైన సంపాదకులు, భాషా నిపుణులు ఉన్నప్పటికీ వేల మంది పాఠకుల నుంచి వచ్చిన ఓటింగ్ ఆధారంగానే ఈ పదాన్ని నిర్ణయిస్తారు. డెమ్యూర్, డైనమిక్ ప్రైసింగ్, స్లాప్, లోర్ లాంటి ఎన్నో పదాలను దాటుకుని 'వర్డ్ ఆఫ్ ది ఇయర్ కిరీటాన్ని' అందుకుంది బ్రెయిన్ రాట్. 2000 సంవత్సరం తర్వాత పెరుగుతున్న ఇంటర్నెట్ వాడకానికి దీన్ని అన్వయించడం మొదలుపెట్టారు. 2023తో పోలిస్తే గత ఏడాది ఈ పదం వాడకం 230 శాతం పెరగడం గమనించారు. దీన్ని కేవలం ఓ నిందగానే కాకుండా, సోషల్ మీడియా వల్ల కలిగే అనర్థాలను సూచించడానికి కూడా వాడటం మొదలుపెట్టారు. అందుకే ఈ పదం వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచింది.


## కొత్తదేమీ కాదు!

బ్రెయిన్ రాట్ అనే పదాన్ని ఈమధ్య కాలంలో విస్తృతంగా వాడుతున్నారు కానీ, దీనికి 170 ఏండ్ల చరిత్ర ఉంది. ప్రముఖ రచయిత, తత్వవేత్త హెన్రీ డేవిడ్ థోరో తన వాల్డెన్ పుస్తకంలో ఈ పదాన్ని ఉపయోగించారు. ఆలోచనా స్థాయి రోజురోజుకీ దిగజారడానికి సూచనగా ఈ పదాన్ని వాడారు. అయితే 2000 సంవత్సరం తర్వాత పెరుగుతున్న ఇంటర్నెట్ వాడకానికి దీన్ని అన్వయించడం మొదలుపెట్టారు. 2023తో పోలిస్తే గత ఏడాది ఈ పదం వాడకం 230 శాతం పెరగడం గమనించారు. దీన్ని కేవలం ఓ నిందగానే కాకుండా, సోషల్ మీడియా వల్ల కలిగే అనర్థాలను సూచించడానికి కూడా వాడటం మొదలుపెట్టారు. అందుకే ఈ పదం వర్డ్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచింది.

## దీని భావమేమి?

ఏమీ తోచడం లేదనో, చేతిలో ఫోన్ ఉందనో, అలవాటు మానుకోలేకనో సోషల్ మీడియాను అలా గంటల తరబడి చూస్తూ ఉండిపోవడం నేటి తరం రివాజుగా మారింది! ఎలాంటి ఆలోచనలూ, అనుభూతులూ లేకుండానే ఫోన్ మీద వేలును ఆడిస్తూ స్తబ్ధుగా ఉండిపోవడం పిల్లల నుంచి పెద్దల వరకూ అలవాటైంది. ఎంత పనిలో ఉన్నా.. ఒక్కసారి రీల్స్‌లోకి తలదూరిస్తే.. అరగంట స్వాహా! నిద్ర ముంచుకొచ్చే వేళ ఒక్క షార్ట్ కంటపడిందా.. ఇక అంతే సంగతులు. స్మార్ట్ స్క్రీన్ మీద వేలు తైతక్కలాడటమూ, షార్ట్స్ పరంపర కొనసాగటమూ పరిపాటుగా మారింది. దీని వల్ల పనికిరాని కంటెంట్ కూడా మెదడులోకి చేరిపోతున్నది. ప్రతికూల విషయాలూ మనసును కబళించేస్తున్నాయి. అది వ్యక్తుల ఆరోగ్యం మీద, సమాజం పోకడ మీద ఎలాంటి ప్రభావం చూపిస్తుందన్న భయాన్ని ప్రకటించేదే ఈ బ్రెయిన్ రాట్. ఆక్స్‌ఫర్డ్ ప్రకటించే వర్డ్ ఆఫ్ ది ఇయర్‌కి ఓ ప్రత్యేకత ఉంది. అది కేవలం ప్రచారంలో ఉన్న పదం మాత్రమే కాదు. సమాజంలో వస్తున్న మార్పులకు కూడా చిహ్నంగా నిలుస్తుంది. అందుకే ట్క్లైమెట్ ఎమర్జెన్సీ, గోబ్లిన్ మోడ్, రిజ్ ఇలా ఏటా ప్రకటించే ఆక్స్‌ఫర్డ్ పదాలను లోకం జాగ్రత్తగా గమనిస్తుంది. ఆ విషయంలో కాస్త అవగాహన మొదలవుతుంది. అలా బ్రెయిన్ రాట్ కూడా డిజిటల్ వ్యసనం గురించి అందరినీ హెచ్చరిస్తుందని భావిద్దాం. బ్రెయిన్ రాట్ నుంచి బయటపడి శారీరకంగా, మానసికంగా రాటుదేలాలని ఆశిద్దాం!!

# కాంగ్రెస్ పతనావస్థకు బీజం



ఇందిరాగాంధీ తర్వాత కాంగ్రెస్‌కు 'బ్రహ్మాస్త్రం'గా ఆ పార్టీ నేతలు, మీడియా అభివర్ణించిన ఎంపీ ప్రియాంకాగాంధీ వాద్రా పార్లమెంట్‌లో శుక్రవారం చేసిన తొలి ప్రసంగం తుస్సుమంది. వయనాడ్ ఉప ఎన్నికలో గెలిచాక ఆమెపై కాంగ్రెస్ నేతలు భారీగా అంచనాలు పెట్టుకున్నారు. కానీ, ఆమె ప్రసంగంలో కొత్తదనం గాని, దూకుడు గాని ఎక్కడా కనిపించలేదు. కాంగ్రెస్ సభ్యుల హర్షధ్వానాలు మినహా పెద్దగా చెప్పుకోవడానికి గట్టి పాయింట్ ఏదీ కనిపించలేదు. రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన చర్చను ప్రతిపక్షాల తరఫున తొలిసారి ఎంపీగా గెలిచిన ప్రియాంకతో ప్రారంభించడమే కాంగ్రెస్ వైఖరి మారదని చెప్పేందుకు నిదర్శనం. అదే రోజు ఉదయం టాలీవుడ్ హీరో అల్లు అర్జున్‌ను రాష్ట్ర పోలీసులు అరెస్టు చేయడంతో ప్రియాంక ప్రసంగం మరుగున పడిపోయింది. సహజంగానే 'పుష్ప' నిర్బంధం, కోర్టు, ఆస్పత్రికి తరలింపు దృశ్యాలు ప్రేక్షకులను ఎక్కువగా ఆకట్టుకున్నాయి. 2004లో తొలిసారి లోక్‌సభకు ఎన్నికైన రాహుల్.. టైమ్స్ ఆఫ్ ఇండియా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'ప్రధాని కుర్చీ ఎక్కడం పెద్ద విషయం కాదు' అని అహంభావంతో సమాధానమిచ్చారు. తమ కుటుంబంలోని ముగ్గురు సభ్యులు ప్రధాని పీఠం ఎక్కి ఉండవచ్చు. అంతమాత్రాన తొలిసారి ఎంపీగా ఎన్నికైన వ్యక్తి అలా మాట్లాడటం దిగ్భ్రాంతికరం. నెహ్రూ-గాంధీ కుటుంబం మాత్రమే త్యాగాలు చేసినట్టు, దేశ ప్రజలకు వారే శిరోధార్యం అన్నట్టుగా వారు మాట్లాడటం సబబు కాదు. అయినా బయటివారు ప్రశంసించాలే గాని, ఆ కుటుంబ సభ్యులే స్వోత్కర్షతో మాట్లాడితే వారు నడిపే రాజకీయపక్షానికే నష్టం. తన తొలి ప్రసంగంలో నెహ్రూ, ఇందిర దేశానికి ఎంత మేలు చేశారనే విషయానికే ప్రియాంక ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. దేశంలో అనేక కీలక సంస్థలకు నెహ్రూ పునాదులు వేశారని చెప్పారు. అయితే, ఈ సంస్థలన్నీ స్వాతంత్ర్యం వచ్చాక జాతి లేదా దేశ నిర్మాణంలో భాగంగా అన్ని ప్రభుత్వ వ్యవస్థల సమష్టి కృషితో రూపుదిద్దుకున్నాయి. నెహ్రూ వంటి గొప్ప నేత స్మృతికి దీని వల్ల నష్టమే తప్ప మేలు జరగదు. ఇంకా చెప్పాలంటే ఈ ప్రచారమే దివంగత నేతలపై వ్యతిరేకతను పెంచుతున్నది. దాదాపు 17 ఏండ్లు ప్రధానిగా కొనసాగిన నెహ్రూ వంటి బడా నేతల విషయంలో భిన్నాభిప్రాయాలు ఉండటం సహజం. అందరూ తమ ముత్తాత ఘనతను తన మాదిరిగా గుర్తించాలని, కీర్తించాలని ప్రియాంక కోరితే అది జరగదు. సోనియా అయినా తన జీవితానుభవం నుంచి ఈ విషయం గురించి కూతురికి చెప్పాలి. 2004లో యూపీఏ సర్కారు అధికారం చేపట్టినప్పుడు ప్రియాంక మెట్టిన కుటుంబం తమ ఇంటిపేరు 'వధేరా'ను 'వాద్రా' గా మార్చుకుంది. అప్పట్లో ఒక ప్రభుత్వ కార్యక్రమానికి ప్రియాంక కుటుంబానికి పంపిన అధికార ఆహ్వాన పత్రికలో ఆమె పేరును ప్రియాంకాగాంధీ వధేరా అని రాశారు. అం దుకు ఒక అధికారిని బాధ్యుడిని చేస్తూ అతనికి కేంద్రం నోటీసు జారీచేసింది. ఈ వార్త మీడియాలో హల్‌చల్ చేయడంతో వెంటనే దాన్ని వాపసు తీసుకున్నది. ఈ ఘటన ప్రియాంక దూకుడు వ్యవహారశైలికి తార్కా ణం. ఈ 20 ఏండ్లలో ప్రియాంక, రాహుల్ ఇంకా నేల మీద నడవకుండా అదే ధోరణిలో వ్యవహరించడం ఆ కుటుంబ దీనావస్థను గాక వారు సారథ్యం వహించే కాంగ్రెస్ పతనావస్థకు అద్దం పడుతున్నది. గతవారం లోక్‌సభలో అరగంట పాటు సాగిన ప్రియాంక ప్రసంగం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపలేకపోయింది. ఆమె నాయనమ్మ ఇందిర ప్రధాని పదవి చేపట్టిన మొదట్లో మాట్లాడేందుకు ఇబ్బంది పడ్డారు. అందుకే సోషలిస్టు దిగ్గజం రామ్ మనోహర్ లోహియా ఆమెను తరచూ 'గూంగీ గుడియా' (మూగబొమ్మ) అని అభివర్ణించేవారు. కాలక్రమంలో ఇందిర గంభీరంగా, పద్ధతిగా మాట్లాడటం అలవర్చుకున్నారు. మాజీ ప్రధానులు చంద్రశేఖర్, పీవీ నరసింహారావు, వాజపేయి వంటి గొప్ప వక్త కాకున్నా పార్లమెంటులో ఇందిర బాగానే నెట్టుకురాగలిగారు. ప్రియాంక తన వాగ్ధాటితో జాతిని ఉర్రూతలూగిస్తారని ఎవరూ ఆశించలేదు. కానీ, మరీ పాత రికార్డు వేసినట్టు మాట్లాడతారని కాంగ్రెస్ నేతలే ఊహించలేదు. సోమవారం నాడు ప్రియాంక పార్లమెంటుకు వెళ్లినప్పుడు ఆమె భుజంపై నుంచి వేలాడుతూ ఉన్న అందమైన సంచిపై ఆంగ్లంలో 'పాలస్తీనా' అని రాసి ఉన్న అక్షరాలు కనిపించాయి. పెద్దగా శ్రమ లేకుండా పేరు సంపాదించాలనే ఆమె ధోరణిని అవి సూచిస్తున్నాయి. కష్టపడకుండా రాజకీయాల్లో ఎదగడం కష్టమనే వాస్తవాన్ని ప్రియాంకకు కాంగ్రెస్ సీనియర్లు చెప్తే మంచిది. లోక్‌సభలో తొలి ప్రసంగంతోనే ఆమె రాజకీయ సత్తా ఏంటో అంచనా వేయడం న్యాయం కాదు. కానీ, 1998లో రాయ్‌బరేలీ స్థానంలో ప్రచారంతో ప్రియాంక రాజకీయ జీవితం ప్రారంభమైందనేది వాస్తవం. ఇప్పటికే ఆమె ఐదు దశాబ్దాల జీవన ప్రయాణాన్ని దాటారు. ఈ విషయాన్ని గుర్తిస్తే కాంగ్రెస్‌కే కాదు, భారత ప్రజాస్వామ్య వ్యవస్థకూ మేలు జరుగుతుంది.

# జమిలి ఎన్నికలు

సార్వత్రిక ఎన్నికల్లో సంపూర్ణ మెజారిటీ రాకపోవడంతో బీజేపీ ఈసారి 'ఒకే దేశం ఒకే ఎన్నిక' వంటి క్లిష్టమైన కార్యాలను తలకెత్తుకోదని అనుకున్నారు. సంకీర్ణ సర్కారు ఏర్పాటు చేయాల్సిరావడమే అందుకు కారణం. అయితే, ఈ అంచనాలను పటాపంచలు చేస్తూ ప్రధాని మోదీ గత ఆగస్టు 15 నాటి ప్రసంగంలో ఏకకాల ఎన్నికల గురించి ప్రస్తావించారు. అంతులేని ఎన్నికల చక్రభ్రమణంలో నుంచి దేశాన్ని బయటపడేయాల్సి ఉందని నొక్కిచెప్పారు. అన్నట్టే బిల్లులను సిద్ధం చేసి ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ప్రవేశపెట్టడం, సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) పరిశీలనకు పంపడం చకచక జరిగిపోయాయి. అయితే, నాలుగు చట్ట సవరణలు, 18 రాజ్యాంగ సవరణలు చేస్తే గానీ జమిలి ఎన్నికలు సాధ్యం కావనే విషయం గమనార్హం. మాజీ రాష్ట్రపతి కోవింద్ అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ, గత మార్చిలో సమర్పించిన నివేదికలో 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' భావనను బలంగా సమర్థించింది. ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించడం వల్ల పాలనాపరమైన సుస్థిరత, విధానపరమైన స్పష్టత ఏర్పడి దేశానికి మేలు కలుగుతుందని ఆ కమిటీ అభిప్రాయపడింది. ఈ ప్రక్రియ ఓటర్లకు సౌకర్యంగా ఉంటుందని, అనవసరమైన హైరానా తప్పుతుందని, అధిక ఓటింగ్ నమోదుకు అవకాశం ఉంటుందని, దేశంపై ఎన్నికల నిర్వహణ వ్యయభారం కూడా తగ్గుతుందని ఆ కమిటీ సూచించింది. పార్లమెంటుకు, అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరపాలని, అదేవిధంగా 100 రోజులలోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని సిఫారసు చేసింది. సూత్రప్రాయంగా అనేక పార్టీలు ఈ మార్పులకు అనుకూలమే అయినప్పటికీ అవి జరిగే తీరుతెన్నులపైనే అనేక అనుమానాలున్నాయి. వాటి నివృత్తికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలి. బిల్లులు ఓటింగ్‌కు వచ్చేది బడ్జెట్ సమావేశాల్లోనే కనుక దేశంలోని అన్ని వర్గాల అభిప్రాయాలను రాబట్టాలి. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల అనుసంధానం ఎప్పుడు, ఎలా జరుగుతుందనే విషయంలో స్పష్టత రావాలి. అందుకు దేశవ్యాప్తంగా లోతైన చర్చ జరగాలి. నిజానికి ఏక కాల ఎన్నికల విషయమై దేశంలో ఏకాభిప్రాయం లే దు. దీన్ని సమర్థించేవారు ఉన్నట్టుగానే వ్యతిరేకించేవారు కూడా బహుళ సంఖ్యలో ఉన్నారు. ఎన్నికల వ్యయం తగ్గడం మొదలుకొని ప్రభుత్వ పరిపాలనా సౌలభ్యం దాకా పలు కారణాలను దీని సమర్థకులు చూపిస్తుంటారు. ప్రాంతీయ




అస్తిత్వాలు, ఆకాంక్షలు వెనుకతట్టు పడతాయని, సమాఖ్యవాదానికి ముప్పు ఏర్పడుతుందని, లోక్‌సభతో పాటు అసెంబ్లీలకూ ఎన్నికలు జరిపితే జాతీయవాద ఎజెండా ముందుకువచ్చి రాష్ట్రాల ప్రాధాన్యాలు నిర్ణయాత్మకం కాకుండా పోతాయనేవి వ్యతిరేకుల ప్రధాన అభ్యంతరాలు. ఈ నేపథ్యంలో జమిలి వంటి సుదూర పర్యవసానాలు కలిగిన మార్పుల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆచితూచి అడుగువేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

### ముందు ఈసీకి ఎన్నికలు పెట్టండి

'ఒకే దేశం- ఒకే ఎన్నిక' సంగతి తర్వాత గానీ, ముందు ఎలక్షన్ కమిషన్‌కు ఎన్నికలు నిర్వహించండి. రాష్ట్రపతిని ఎన్నికల ద్వారా నియమిస్తున్నప్పుడు ఎన్నికల కమిషనర్లను ఎందుకు ఎన్నుకోకూడదు?

# ఈ ఎలుకలు డ్యామ్ కట్టేస్తాయి!













ఇదిగో ఇక్కడ కనిపిస్తుందే ఆ డ్యామ్ కట్టేసరికి తలప్రాణం తోకకి వచ్చిందనుకో అన్నది తోకను నిమురుకుంటూ ఓ పెద్ద ఎలుక. ముఖ్యంగా పిల్లర్ల కోసం ఆ పెద్ద దుంగలు నరికే సరికి.. సారీ కొరికే సరికి దుంప తెగిందనుకో అంది మరో మధ్య వయసు నారింజ పండ్ల ఎలుక. ఏదేమైనా అందరం కట్టగట్టుకొని ఆనకట్ట కట్టడం భలే ఆనందం అబ్బా ఇంక మన ఇండ్లకు ఏ కాలమైనా సమస్యే లేదు అంది ఓ చిట్టి ఎలుక. ఇదేం కార్టూన్ సినిమా కథ కాదండీ. నిజంగానే ఈ ఎలుకలు సమష్టిగా పనిచేసి నదుల దగ్గర డ్యామ్‌లు కడతాయి. జీవావరణ ఇంజినీర్లుగా వీటికి పేరుంది. ఇంతకీ ఇవి ఎందుకిలా చేస్తాయో ఇక్కడి చిత్రాల్లో కనిపిస్తున్న ఎలుకలను బీవర్‌లుగా పిలుస్తారు. అమెరికాతో పాటు, యురేషియా ప్రాంతంలో అంటే ఉత్తరార్ధగోళంలో ఎక్కువగా నివసించే వీటి నైపుణ్యాలు అచ్చెరువొందిస్తాయి. పారే నదులు, నదీ పాయలు, సెలయేళ్లలో ఇవి నివసిస్తాయి. డోమ్‌ల ఆకృతిలో ఉండే వీటి ఇండ్లను నిర్మించుకోవడం కోసం తామే ఆ ధారలో ఓ చోట మడుగులను ఏర్పాటు చేసుకొంటాయి. అందుకోసం నదీ ప్రవాహ వేగాన్ని తగ్గించేందుకు ముందుగా నీటి ప్రవాహం అంచున ఉన్న పెద్దచెట్లను తన బలమైన నారింజ రంగు పండ్లతో కొరికి నేల కూలుస్తాయి. ఇవి తమ పళ్లతో 148 అడుగుల ఎత్తు, 45 అంగుళాల చుట్టుకొలత కలిగిన పెద్ద చెట్లను సైతం పడేసినట్టు రికార్డులున్నాయి. వీటి పళ్లలో ఇనుము ఎక్కువగా ఉండటం వల్ల వీటికా రంగు వస్తుందట. ఆ తర్వాత అన్నీ కలిసి ఆ దుంగలను నీటి ప్రవాహం వైపు నెట్టుకొస్తాయి. దుంగలు నిలబడటానికి తమ రెండు చేతులతో గుండ్రాళ్లు, మట్టిని పోగుచేసి ఒక దగ్గరికి తెస్తాయి. అవన్నీ కుదురుకుని నీటి ప్రవాహం నెమ్మదించాక చెట్ల కొమ్మలు, గులక రాళ్లు, ఇసుక, పుల్లలు, గడ్డి ఇలా అన్నింటినీ వేస్తూ ఒక ఆనకట్టను నిర్మిస్తాయి. దీంతో ఆ భాగం ఇండ్లు కట్టుకోవడానికి అనుకూలంగా మారుతుంది. ఇందులో పుల్లలు, రాళ్లూ ఏరుకొచ్చి బోర్లించిన గూడులా తమ ఇండ్లను కట్టుకుంటాయి. తినడానికి, ఉండటానికి, చలికాలం ఆహారం నిల్వ చేసుకునేందుకు వీలుగా విడివిడి భాగాలుగా నిర్మించుకుంటాయి. వీటి ద్వారాలు మాత్రం నీటిలోపలి నుంచి వెళ్లగలిగేలా మాత్రమే ఉంటాయి. అంటే నేల మీది వీటి శత్రువుల నుంచి తప్పించుకోవడానికన్నమాట. ఇక, ఇలా ఆనకట్ట కట్టి నీటి కొలను ఏర్పరచుకోవడం వల్ల నీటి మట్టం నియంత్రణలో ఉంటుంది. దాంతో గడ్డకట్టే చలిలోనూ అడుగున నీరు ఉండి వీటి రాకపోకలకు ఇబ్బంది ఉండదు. ఇవి ఇలా ఆనకట్ట కట్టడం వల్ల ఆ ప్రాంతంలో చేపలు, కప్పలు, పురుగులతో చక్కటి జీవావరణ వ్యవస్థ కూడా ఏర్పడుతుందట. చలికాలం ముందు డ్యామ్ మెయింటెనెన్స్ పనులను చేసుకుంటాయట బీవర్లు. ప్రకృతిలో ఎన్ని వింతలో కదూ!

# మహిళలను పీడిస్తున్న బోన్‌లాస్ అస్థికి సుస్తీ



కొద్దిపాటి బరువు ఎత్తినా, బలం ప్రయోగించి పని చేసినా, చిన్న దెబ్బ తగిలినా కొంతమందికి ఎముక పుటుక్కుమంటుంది. ఆ పని కష్టమైనది కాదు. కానీ, ఎముక ఏ పనికీ సహకరించలేనంత బలహీనంగా మారిపోతే అలా జరుగుతుంది. అప్పటి దాకా ఏ నొప్పీ లేకుండా ఉన్న ఎముక ఎప్పటి నుంచో బలహీనపడుతూ వస్తుందని విరిగాకే తెలుస్తుంది. ఎందుకిలా జరుగుతుందో? ఎవరికిలా జరుగుతుందో? ఈ వారం ఊపిరిలో తెలుసుకుందాం. పుట్టినప్పటి నుంచి ఎముక పెరగడమే కాదు బలంగా తయారవుతూ ఉంటుంది. సుమారు పాతికేళ్ల వయసుకు అటూ ఇటూ రెండు, మూడేళ్ల తేడాతో ఎముక బలపడటం ఆగిపోతుంది. ఇది అందరిలో జరిగేదే. ఎముకలు క్యాల్షియంతో తయారవుతాయి. ఆ క్యాల్షియం సాంద్రత ఎంత ఎక్కువ ఉంటే ఎముకలు అంత బలంగా ఉంటాయి. క్యాల్షియం సాంద్రత తగ్గుతూ ఉంటే ఎముకల్లో సూక్ష్మ రంధ్రాలు ఏర్పడుతూ ఉంటాయి. అప్పుడు ఎముక స్పాంజ్‌లా మారిపోతుంది. కాబట్టి దీనిని ఆస్టియోపోరోసిస్ అని వైద్యులు పిలుస్తున్నారు. దీనిని బోలు వ్యాధి అని కూడా అంటారు. బోలు వ్యాధి వల్ల ఎముకలు పటుత్వం కోల్పోతాయి.

**ఆస్టియోపోరోసిస్ లక్షణాలు:**

ఎముకలు విరిగే వరకు తెలియదు.

వెన్నుపూస వంగిపోతుంది.

రోగి ఎత్తు తగ్గిపోతుంది.

బోలు వ్యాధికి కారణాలను బట్టి వైద్యులు దీనిని రెండు రకాలుగా పరిగణిస్తారు.

1. ప్రైమరీ ఆస్టియోపోరోసిస్
2. సెకండరీ ఆస్టియోపోరోసిస్

ప్రైమరీ ఆస్టియోపోరోసిస్

కొంతమంది రోగాల బారినపడినప్పుడు వాడిన మందుల ప్రభావం వల్ల క్యాల్షియాన్ని శరీరం సంగ్రహించలేదు. కొన్ని రోగాల బారినపడినప్పుడు హార్మోన్ల సమస్యలు వస్తాయి. వాటివల్ల ఎముకలు గుల్ల బారిపోతే దానిని 'ప్రైమరీ ఆస్టియోపోరోసిస్' అంటారు. ఇది ఎముకల ఫార్మేషన్ తగ్గిపోవడం, రిసాప్షన్ వల్ల వస్తుంది. ఈ ప్రైమరీ ఆస్టియోపోరోసిస్ వ్యాధిని రెండు రకాలు.. ఒకటి 'పోస్ట్ మెనోపాజ్ ఆస్టియోపోరోసిస్', రెండోది 'ఫెనాయిల్ ఆస్టియోపోరోసిస్'.

**1. పోస్ట్ మెనోపాజ్ ఆస్టియోపోరోసిస్**

పురుషుల కన్నా మహిళలే ఎక్కువగా బోలు వ్యాధి బారిన పడుతున్నారు. దీనిని మహిళలకు సాధారణంగా వచ్చే వ్యాధిగా వైద్యులు పరిగణిస్తున్నారు. మహిళల్లో రుతుస్రావం ఆగిపోయిన మహిళల్లో ఈస్ట్రోజన్ (స్త్రీ లింగ హార్మోన్స్) తగ్గిపోతుంది. హార్మోన్‌ల విడుదలలో జరిగే మార్పుల వల్ల బోన్ రిసాప్షన్‌కు గురవుతుంది. అప్పుడు ఎముకల్లోని క్యాల్షియం శరీరంలోకి చేరుతుంది. ఎముకల్లోని క్యాల్షియం సాంద్రత తగ్గుతుంది. అందువల్ల ఆస్టియోపోరోసిస్ బారినపడతారు. సాధారణంగా 50 ఏళ్లు దాటిన మహిళల్లో ఈ విధమైన మార్పులు మొదలవుతాయి. పోస్ట్ మెనోపాజ్ ఆస్టియోపోరోసిస్ రోగిలో ఎలాంటి లక్షణాలు బయటపడవు. ఏదైన దెబ్బ తగిలినా లేదా కింద పడినా ఎముక విరగడం వల్ల ఈ వ్యాధి బయటపడుతుంది. కొంతమందిలో 45-50 ఏళ్ల మధ్య వయలోనే రుతుక్రమం ఆగిపోతుంది. మెనోపాజ్‌కు దగ్గరవుతున్న (రుతుక్రమానికి దూరమవుతున్న) మహిళల్లో ఎముకలు పటుత్వం కోల్పోయి, బలహీనమవుతాయి. మహిళలు 50 ఏళ్లకు ముందే మెనోపాజ్ దశకు చేరుకుంటే, పోస్ట్ మెనోపాజ్ ఆస్టియోపోరోసిస్ కూడా ముందే వచ్చేస్తుంది.

**చికిత్సా పద్ధతి**

పోస్ట్ మెనోపాజ్ ఆస్టియోపోరోసిస్ రోగులకు హార్మోనల్ రీప్లేస్‌మెంట్ థెరపి (హెచ్‌ఆర్‌టి) ద్వారా చికిత్స అందిస్తారు. ఇది కాకుండా పారా థైరాయిడ్ హార్మోన్‌తో కూడా చికిత్స చేయవచ్చు. ఈ చికిత్స పోస్ట్ మెనోపాజ్ ఆస్టియోపోరోసిస్‌తో పాటు ఫెనాయిల్ ఆస్టియోపోరోసిస్ రోగులకు సైతం ఇవ్వవచ్చు. ఈ చికిత్సలో ఇచ్చే హార్మోన్ల వల్ల ఎముకల నుంచి క్యాల్షియం బయటికి పోకుండా అడ్డుకోవచ్చు. ఆస్టియోపోరోసిస్‌ని నియంత్రించవచ్చు. ఇది సైలెంట్ ఎపిడిమిక్ అయినందున వ్యాధి పట్ల అవగాహనతో జీవన విధానంలో మార్పులు చేసుకుంటే దీని నుంచి తప్పించుకోవచ్చు.

**2. ఫెనాయిల్ ఆస్టియోపోరోసిస్**

ఫెనాయిల్ ఆస్టియోపోరోసిస్ వయసుతో సంబంధం ఉన్న వ్యాధి. పురుషులు, మహిళలు దీని బారినపడతారు. వయసు 30 ఏళ్లు దాటిన తర్వాత ఎముకల బలపడే స్థితి ఉండదు. 70 ఏళ్ల నుంచి ఎముక తయారీ తగ్గుతుంది. వృద్ధాప్యంలో ఎముకలు క్రమంగా బలహీనపడటాన్ని ఫెనాయిల్ ఆస్టియోపోరోసిస్ అంటారు.

**సెకండరీ ఆస్టియోపోరోసిస్**

కొన్ని రకాల జబ్బుల కారణంగా వచ్చే ఆస్టియోపోరోసిస్ లేదా బోలు ఎముకల వ్యాధిని 'సెకండరీ ఆస్టియోపోరోసిస్' అంటారు. లుకేమియా, డయాబెటిస్, ఉదరకుహర (సెలియక్) వ్యాధి, హైపర్ థైరాయిడిజం, మూత్రపిండ వ్యాధులు, అనోరెక్సియా, ఎస్టియోజెనెసిస్, సిస్టిక్ ఫైబ్రోసిస్ వంటి వ్యాధులతో బాధపడే వాళ్లలో ఎముకలు గుల్లబారే ప్రమాదం ఉంది. దీనిని సెకండరీ ఆస్టియోపోరోసిస్ అంటారు. ఈ సెకండరీ ఆస్టియోపోరోసిస్ వ్యాధి పిల్లల్లోనూ కనిపిస్తుంది. ఇలా పిల్లల్లో కనిపించే ఆస్టియోపోరోసిస్‌ను 'జువెనైల్ ఆస్టియోపోరోసిస్' అంటారు. మెనోపాజ్‌తో సంబంధం లేకుండా నడి వయసులో రావడానికి గల కారణాలు శరీరంలో క్యాల్షియం జీవక్రియ తగ్గడం డి-విటమిన్ లోపం ఆహారంలో క్యాల్షియం లేకపోవడం వ్యాయామం చేయకపోవడం మద్యపానం, ధూమపానం నియంత్రణలేని థైరాయిడ్, మధుమేహం స్టిరాయిడ్స్ వాడకం నిర్ధారణ పరీక్షలు ఆస్టియోపోరోసిస్ వ్యాధిని గుర్తించేందుకు ముందుగా రోగి ఆరోగ్యస్థితిపై మెడికల్ ఎగ్జామిన్ చేయాలి. ఆ తర్వాత వారి కుటుంబంలో ఎవరికైనా వ్యాధి ఉన్నదేమో తెలుసుకోవాలి. అనంతరం రోగికి 'డెక్సా స్కాన్' ద్వారా ఏ రకమైన ఆస్టియోపొరాసిస్ వ్యాధి ఉందోకచ్చితంగా నిర్ధారించవచ్చు. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం ఈ వ్యాధిని టి-స్కోర్ ద్వారా నిర్ధారిస్తారు. ముందస్తు జాగ్రత్తలు క్యాల్షియం ఉండే ఆహారాన్ని ప్రతిరోజూ తీసుకోవాలి. రోజూ ఉదయం 20 నుంచి 25 నిమిషాల పాటు చర్మానికి సూర్యరశ్మి సోకేలా ఉండాలి. 45 నిమిషాలు వ్యాయామం చేయాలి. లేదా ఆటలు ఆడాలి. లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలి 40 ఏళ్లు దాటిన మహిళలు క్రమం తప్పకుండా 'బోన్ హెల్త్ చెకప్' చేయించుకోవాలి.

**పీక్ బోన్ మాస్..**

ఫెనాయిల్ ఆస్టియోపోరోసిస్, పోస్ట్ మోనోపాజ్ ఆస్టియోపోరోసిస్ సమస్యలను అధిగమించాలంటే 'పీక్ బోన్ మాస్' కీలకం. 'పీక్ బోన్‌మాస్' అంటే ఎముకల సాంద్రత గరిష్ఠ స్థాయికి చేరుకోవడం. అంటే ఎముకల ఎదుగుదల గరిష్ఠ స్థాయిలో జరగడమన్నమాట. ఈ పీక్ బోన్ మాస్ అనేది 30 ఏళ్ల వయసులో వస్తుంది. స్త్రీ, పురుషుల్లో వయసు పెరిగే కొద్దీ ఎముకలు బలపడుతుంటాయి. ఎముకల ఎదుగుదల 30 ఏళ్ల నాటికి గరిష్ఠ స్థాయికి చేరుకుంటుంది. ఒక్కమాటలో చెప్పాలంటే 30 ఏళ్లకు ఎముకల్లో క్యాల్షియం నిలువలు అధిక మొత్తంలో డిపాజిట్ అవుతాయి. అందుకే ఈ వయసులో ఏర్పడిన ఎముకల ఎదుగుదలను బ్యాంక్ డిపాజిట్‌లా భావిస్తారు. దీనివల్ల ఏర్పడిన ఎముకల పటుత్వం మహిళల్లో మెనోపాజ్ తర్వాత, పురుషుల్లో 70 ఏళ్లు పైబడిన తర్వాత ఏర్పడే ఆస్టియోపోరోసిస్ అధిగమించడానికి దోహదపడుతుంది. ఫెనాయిల్ దశలో బోన్ ఫార్మేషన్ తగ్గిపోయినప్పుడు పీక్ బోన్‌మాస్ ఆదుకుంటుంది. దీనివల్ల ఆస్టియోపోరోసిస్ నుంచి తప్పించుకోవచ్చు. పీక్ బోన్‌మాస్ అనేది ప్రధానంగా నాలుగు అంశాలపై ఆధారపడి ఉంటుంది. అందులో 1. పౌష్టికాహారం 2. శారీరక శ్రమ 3. జన్యు కారణాలు 4. గొనాడల్ యాక్టివిటిస్ అంటే కొన్ని రకాల హార్మోన్‌ల పనితీరు.

**నడి వయసు దాటక ముందే..**

ఈ మధ్యకాలంలో 78 శాతం మహిళలు 50 ఏళ్లలోపే ఆస్టియోపోరాసిస్ (బోలు ఎముక వ్యాధి), కీళ్ల నొప్పులకు గురవుతున్నారు. దీనికి ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయి. మొదటిది మహిళలు తమ ఆరోగ్య సంరక్షణపై దృష్టిపెట్టకపోవడం. రెండోది.. ముందే మెనోపాజ్ దశకు చేరుకోవడం.


**పీక్ బోన్‌మాస్ సమృద్ధిగా ఉండాలంటే**

వయసు పెరిగేకొద్ది ఎముకల్లో క్యాల్షియం నిలువలు అధికస్థాయిలో జమవుతుంటాయి. అతి తక్కువ స్థాయిలో విత్‌డ్రా అవుతాయి. 30 ఏళ్ల వరకు ఇలా జరుగుతుంది. 30 ఏళ్ల తరువాత ఎముకల్లో క్యాల్షియం జమ కావడం క్రమంగా తగ్గుతుంది. విత్‌డ్రా కావడం పెరుగుతుంది. ఎముకల్లో క్యాల్షియం నిలువలు అధికంగా ఉండాలంటే బాల్య దశ నుంచే పౌష్టికాహారం, క్యాల్షియం అందించే ఆహారంతో పాటు చర్మానికి సూర్యరశ్మి సోకేలా పిల్లలను ఎండలో కనీసం 20 నిమిషాల పాటు ఉంచాలి. దీని వల్ల శరీరంలో విటమిన్-డి సమృద్ధిగా ఉత్పత్తి అవుతుంది. వీటితో పాటు శరీరానికి మంచి వ్యాయామం కల్పించే ఆటలు ఆడించాలి. వయసు 30 ఏళ్లు వచ్చేసరికి వారిలో పీక్ బోన్‌మాస్ స్థాయిలు గరిష్ఠంగా ఉంటాయి. సహజంగానే మహిళల్లో ఈ 'పీక్ బోన్ మాస్' తక్కువగా ఉంటుంది. అందుకే వారు చిన్నప్పటి నుంచే పౌష్టిక ఆహారంపై ఎక్కువగా దృష్టి పెట్టాలి.





# మేధావుల గొంతులో ఆర్బీఐ వెలక్కాయ




తెలంగాణలో మేధావులు అనబడేవారు ఏ విషయం గురించి ఏమంటారా అని సమాజం ఎదురుచూస్తుంటుంది. ఆ విధంగా, 2014-15 నుంచి 2023-24 మధ్య పదేండ్ల కాలంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి విషయమై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తన హ్యాండ్‌బుక్‌లో కొద్దిరోజుల క్రితం పేర్కొన్న వివరాల గురించి వారు ఏమంటారోనని కూడా సమాజం ఆసక్తిగా ఎదురుచూస్తూనే ఉండి ఉంటుంది. కానీ, కనీసం ఇంతవరకైతే వారి నుంచి ఎటువంటి వ్యాఖ్యానాలు వినిపించలేదు. హ్యాండ్‌బుక్ చెప్పిన లెక్కలను ఇంకా పరిశీలిస్తున్నారో, లేక వారి మౌనానికి మరేదైనా కారణం ఉందో తెలియదు. "రిజర్వ్ బ్యాంక్ నివేదికపై మేధావుల అభిప్రాయాలను సమాజం తెలుసుకోవాలనుకోవటానికి సాధారణమైన ఆసక్తి మాత్రమే గాక ఒక ప్రత్యేక కారణం ఉన్నది. పైన పేర్కొన్న పదేండ్ల కాలంలో పాలించిన బీఆర్ఎస్ కాలంలో చాలా అభివృద్ధి జరిగిందని ఆ పార్టీ చెప్తుండగా, జరిగిందంతా సర్వనాశనం, ఆర్థిక విధ్వంసం, అంతా అప్పుల కుప్ప, యాభై ఏండ్లు వెనుకకుపోవటమని కాంగ్రెస్ విమర్శిస్తూ వస్తున్నది. ప్రజల స్వానుభావాలు ఏమిటన్నది అట్లుంచితే, ఇటువంటి పరస్పర విరుద్ధ ప్రచారాలు వారిలో కొందరికి అయోమయాన్ని సృష్టించాయి. అట్లాంటి పరిస్థితి తలెత్తినప్పుడు, తటస్థులుగా, సమాజం పక్షాన నిలిచేవారిగా, స్వతంత్ర పరిశీలనలు చేసి ప్రజలకు వాస్తవాలను తెలియజేసే బాధ్యత మేధావులు అనబడే వారిపై ఉంటుంది. తమ నుంచి సమాజం ఆశించేది అదే. ఆ పని చేయనప్పుడు వారి ఉనికికే అర్థం ఉండదు. లేదా వారు కపటపు మేధావులనే పేరు తెచ్చుకుంటారు. కనుక, మేధావి బృందాలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుంటూ, రిజర్వ్ బ్యాంక్ నివేదికపై రాగల రోజులలోనైనా తమ ఆలోచనలను వెల్లడించగలరని ప్రజలు ఆశిస్తారు. అయితే, గత పదేండ్లుగా వారి రికార్డులను గమనించినప్పుడు మాత్రం అటువంటి ఆశాభావం అంతగా కలగటం లేదు. ఈ మాట అనేందుకు కొన్ని కారణాలున్నాయి. మొదటిది, బ్యాంక్ వారు పదేండ్ల లెక్కలన్నింటిని క్రోడీకరించి హ్యాండ్‌బుక్ రూపంలో ఇప్పుడు ప్రకటించి ఉండవచ్చు. కానీ, ఆ వివరాలు ఇప్పుడు అకస్మాత్తుగా వెలుగులోకి వచ్చినవి కావు. జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాలు ఆ కాలమంతా ఎప్పటికప్పుడు కండ్ల ఎదుట కనిపిస్తుండినవే. అప్పటి ప్రభుత్వం ప్రకటిస్తూ వచ్చినవే. అదిగాక, ఆర్బీఐ తరహాలోనే కేంద్ర ఆర్థిక శాఖ, ఇతర కేంద్ర మంత్రిత్వ శాఖలు, నీతి ఆయోగ్, పలు జాతీయ, అంతర్జాతీయ వేదికలు, ప్రైవేట్ వ్యాపారసంస్థల సంఘాలు, వాటి ప్రముఖులు చెప్తూ వచ్చినవే. ఈ సమస్తం కూడా నిజం కాదని ఒకవేళ మేధావులు భావించి ఉంటే తమ వైపు నుంచి స్వతంత్ర పరిశీలనలు చేసి వాస్తవాలేమిటో ప్రజల ముందు ఉంచవచ్చు. వారికి ఒకవైపు పబ్లిక్ డొమెన్‌లో డేటా కుప్పలుతెప్పలుగా ఉంది. మరొకవైపు క్షేత్రస్థాయి పరిశీలనలకు గ్రామాలు, పట్టణాలు ఎదురుగా ఉన్నాయి. కానీ, వారు అటువంటివేమీ ఎప్పుడూ చేయలేదు. మేధావుల రికార్డు అంటున్నవాటిలో ఇది ఒక అంశం కాగా, వారు మరొక అడుగు ముందుకువెళ్లి కాంగ్రెస్ ఏమి చెప్తే అది తలపై మోసుకుంటూ అప్పటి ప్రభుత్వంపై నానా ప్రచారాలన్నీ చేశారు. సంక్షేమం అరకొర అన్నారు, అభివృద్ధి శూన్యమన్నారు అప్పులు భయంకరంగా పెరిగాయన్నారు. కొందరు మహాశయులైతే, పరిస్థితి ఇంతకన్న ఉమ్మడి రాష్ట్రంలో బాగుండేదని, తెలంగాణ రాకపోయినా బాగుండేదేమోనని అనేంతవరకు వెళ్లా రు. ఇటువంటి గ్యాంగ్‌లో ఎవరెవరున్నారో అందరికీ తెలిసిందే గనుక ఆ పేర్లు ఇక్కడ రాయటం లేదు. మొత్తానికి ఇది రెండవ అంశం కాగా, ఈ బృందం మేధావులు గత ఎన్నికల్లో ఏకంగా కాం గ్రెస్ ప్రచార రథాలకు జెండాలూపే స్థాయికి పతనమయ్యారు. తమ తీరును తమ హక్కుల వేదికలకే చెందిన ఇతర ప్రముఖులు, సభ్యులు వ్యతిరేకించినా వెనక్కి తగ్గలేదు. ఇది మూడవ అంశం. చివరిదైన నాల్గవ అంశం, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంగా వారు తీసుకుంటూ వస్తున్న వైఖరి ఏమిటన్నది. వందరోజుల గడువుతో బాండ్ పేపర్లపై సంతకాలు చేసి ఇంటింటికీ తిరిగి పంచిన హామీల అమలు విషయంలో గాని, ఈ సరికి ఏడాది కాలం కూడా పూర్తయిన పరిస్థితిలో గాని, ఈ మధ్య కాలంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులు, పింఛన్లు, విద్య, వైద్యరంగాలు, సంక్షేమ హాస్టళ్లు, మానవహక్కులు, హైడ్రా, గిరిజనుల భూములు, ఛప్పన్నారు ఇతర హామీలు, నిరంతరం అసత్యపు మాటలు, బుకాయింపుల వంటి విషయాలలో గాని వీరు అసలేమైనా మాట్లాడారా? మాట్లాడితే ఏమిటన్నది ప్రశ్న. వీటన్నింటిలో రెండే రెండు మాత్రం చూద్దాం. వంద రోజుల గడువు హామీల గురించి ఆ తర్వాత కొన్ని నెలలు గడిచిన మీదట ఈ బృందంలోని ఒక ప్రముఖుడిని ఒక పాత్రికేయుడు ప్రశ్నించగా, తలదించుకుని నీళ్లు నములుతూ, వినిపించీ వినిపించని స్వరంతో, ఆర్థిక ఇబ్బందుల గురించి, గత ప్రభుత్వం మిగిల్చిన అప్పుల భారం గురించి మాట్లాడారు. అమలు చేయలేకపోవటానికి తన మేధావితనంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి సాకులు వెతికిపెట్టబూనారు. ఇక్కడ రెండు ప్రశ్నలు తలెత్తుతాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దివాళా తీసిందంటూ ఎన్నికల సమయంలో హోరెత్తించిన ప్రస్తుత పాలకులకు వారి మద్దతుదారులైన ఈ మేధావులకు, వాటి అమలుకు నిధులు కష్టమని అప్పుడు తెలియలేదా? పోతే, అప్పుల భారమన్న ప్రచారమే అబద్ధమని ఇప్పుడు ఆర్బీఐ రిపోర్టుతో తేలుతున్నప్పుడు, ఏలినవారు దిక్కులు చూస్తుండవచ్చుగాని ఈ ఘనమైన మేధావులు ఏమంటారు? ఇక రెండవ ది నిరుద్యోగుల సమస్య. జరుగుతున్నదానిని అదే మేధావితో ప్రస్తావించగా అదేవిధంగా నేల చూపు లు చూస్తూ, ఇది ప్రమాదకరంగా ఉంది, ఏమవుతుందోనని నసుగుతారు. మరొక మేధావి, ఏమి జరుగుతుందో చూసి వచ్చే ఎన్నికల సమయంలో మాట్లాడతామంటారు! ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు అసాధ్యమని వారికి ముందు తెలియదా? నిజాయితీ లేని వారిని అసలు మేధావులు అనవచ్చునా అనే మౌలికమైన సందేహాలు అట్లుంచితే, ప్రస్తుతం తెలంగాణ సమాజం ఎదుట గల రిజర్వ్ బ్యాంక్ హ్యాండ్ బుక్ గణాంకాల గురించి ఈ మేధావి గణాలు ఏమనేదీ వినాలని ఎంతో ఉత్సుకతగా ఉంది. అవి వారి గొంతులో పచ్చి వెలక్కాయ వలె మింగలేని, కక్కలేని విధంగా ఇరుక్కుని ఉన్నాయా? లేక , ఆ లెక్కలన్నీ తప్పంటూ తమ ప్రియమైన పార్టీని, ప్రభుత్వాన్ని ఏ విధంగా సమర్థించాలా అని మేధోమథనాలు చేస్తున్నారా? లేక కనీసం ఇప్పటికైనా నిజాయితీపరులుగా పరివర్తన చెంది తెలంగాణ ప్రజలకు నిజాలను చెప్తూ, తమ ఇంతకాలపు నిజాయితీరాహిత్యానికి క్షమాపణలు ప్రకటిస్తారా? ఆర్బీఐ నిర్ధారించిన వివరాలనేకం ఇదే పత్రిక లో ఈ శని, ఆది, సోమవారాలలో వెలువడినవే అయినందున, అవి ఇక్కడ మళ్లీ రాయవలసిన అవసరం ఉందని భావించటం లేదు. అయినప్పటికీ కొండగుర్తుల వలె రెండు మాటలు చెప్పుకోవాలంటే, ఏడు లక్షల కోట్ల అప్పులనేవి తప్పు లెక్క, అది మూడు లక్షల చిల్లర మాత్రమేనన్న వాస్తవంతో సహా అనేక విషయాలు, ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వపు సోకాల్డ్ శ్వేతపత్రంపై అసెంబ్లీ చర్చ సందర్భంగా మాజీ ఆర్థికమంత్రి హరీశ్‌రావు వెల్లడించినవే. అట్లా వివిధ రంగాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వాన సాధించిన అభివృద్ధి లెక్కలన్నింటికి కూడా బీరుపోని తీరులో ఇప్పుడు రిజర్వ్ బ్యాంక్ తన ఆమో ద ముద్రను వేసిందన్నది ఈ మేధావులు తమ రెండు కళ్ళు తెరుచుకొని చూస్తారా? వంద రోజుల గడువు హామీల గురించి ఆ తర్వాత కొన్ని నెలలు గడిచిన మీదట ఈ బృందంలోని ఒక ప్రముఖుడిని ఒక పాత్రికేయుడు ప్రశ్నించగా, తలదించుకుని నీళ్లు నములుతూ, వినిపించీ వినిపించని స్వరంతో, ఆర్థిక ఇబ్బందుల గురించి, గత ప్రభుత్వం మిగిల్చిన అప్పుల భారం గురించి మాట్లాడారు. అమలు చేయలేకపోవటానికి తన మేధావితనంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి సాకులు వెతికిపెట్టబూనారు.

# ప్రమాదంలో తెలంగాణ అస్తిత్వం



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేండ్లకు కాంగ్రెస్ పార్టీ 'మార్పు' పేరిట ప్రజలను ఏమార్చి అధికారాన్ని చేజిక్కించుకున్నది. ఏడాది అయితే కానీ కాంగ్రెస్ పార్టీ తమను మోసం చేసిందనే విషయం ప్రజలకు తెలియలేదు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి అన్నీ విఫల ప్రయోగాలే. తెలంగాణ ఉద్యమంలో ఏనాడూ పాల్గొన్న చరిత్ర ఆయనకు లేకపోగా, ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన చరిత్ర తనది. ఇక పాలనా విషయానికి వస్తే కనీసం మంత్రిగా చేసిన అనుభవం కూడా లేదు. ఉద్యమంలో తెలంగాణ వ్యతిరేకులతో అంటకాగిన ఆయనకు తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు ఏ మాత్రం తెలియవనేది నూటికి నూరుపాళ్లు నిజం. అందుకే, ఆయన సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే తెలంగాణ అస్తిత్వం ప్రమాదంలో పడ్డది. అందులో భాగమే తెలంగాణ అధికారిక చిహ్నంలో కాకతీయ తోరణాన్ని, చార్మినార్‌ను తొలగించే ప్రయత్నం చేయడం. 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించినప్పటి నుంచి తొలి తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సంస్కృతీ సంప్రదాయాలకు పెద్దపీట వేసింది. బోనాలు, బతుకమ్మ వంటి తెలంగాణ పండుగలకు ప్రాముఖ్యం ఇచ్చింది. అంతేకాదు, తెలంగాణ వంటలు సైతం ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తెలంగాణ కట్టూ బొట్టు ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. హైదరాబాద్ అంటే మొదటగా గోల్కొండనే గుర్తుకువస్తుంది. అలాంటి గోల్కొండ కోట మీద భారతీయ త్రివర్ణ పతాకం జెండా రెపరెపలాడింది. ఉద్యమ నాయకుడు కేసీఆర్ తెలంగాణ కోసం బయల్దేరితే ప్రజలు ఆయన వెన్నంటే నడిచారు. విధిలేక అన్ని రాజకీయ పార్టీలు 'జై తెలంగాణ' అని నినదించక తప్పనిసరి పరిస్థితి నెలకొన్నది. ఆ సమయంలోనే ఉద్యమకారులు, రాజకీయవేత్తలు, మేధావులు కలిసి 'తెలంగాణ తల్లి'ని రూపొందించారు. అయితే తెలంగాణ తల్లి తలపై కిరీటంతో పాటు ఒక చేతిలో మక్కజొన్న కంకి, మరో చేతిలో బతుకమ్మను ఏర్పాటుచేశారు. ఆ తల్లిని చూస్తే యువతలో రక్తం ఉరకలెత్తింది. ఆ తల్లి రూపం ఒక చైతన్య దీపికగా నాటి పోరాటానికి స్ఫూర్తిగా నిలిచింది. అలాంటి తెలంగాణ తల్లి రూపాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చడం ప్రజలను ఏమార్చడమే. పైగా కొత్తగా రూపొందించిన తెలంగాణ తల్లి నుంచి తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక అయిన బతుకమ్మను వేరు చేయడం నిజంగా సిగ్గుచేటు. ఏ వ్యక్తి అయినా తమ తల్లిని గొప్పగా చూడాలనే తపిస్తాడు కానీ, హీనంగా చూడాలని కోరుకోడు. తల్లి వైభవంగా కనిపిస్తే ఆ కుటుంబం సుభిక్షంగా వర్ధిల్లుతున్నట్టే లెక్క. అట్లా ఉన్న తెలంగాణ తల్లి రూపాన్ని మార్చి తెలంగాణ అస్తిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాదంలో పడేసింది. నేటి తెలంగాణ తల్లి పట్టుచీరలో కాకుండా ముతకచీరలో ఉన్నది. ప్రపంచ ప్రసిద్ధి చెందిన, తెలంగాణకు గర్వకారణమైన పోచంపల్లి, గద్వాల్ పట్టుచీరలు కట్టుకునే అర్హత మన తెలంగాణ తల్లికి లేదా? ఇది చేనేత పరిశ్రమలను, మన నేతన్నలను అవమానపరిచినట్టు కాదా? బతుకమ్మ లేని తెలంగాణ తల్లిని ప్రజలు ఆమోదించలేకపోతున్నారు. అంతేకాదు, 'జయ జయహే తెలంగాణ' పాటను ఒక ఆంధ్రా ప్రాంతానికి చెందిన సంగీత దర్శకుడితో, అది కూడా ఒక సినీ పాట తరహా రాష్ట్రగీతంగా ప్రకటించ దం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇది లా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా నిర్వహించిన విజయోత్సవాలు చూసిన తర్వాత తెలంగాణ ఆనవాళ్లు క్రమంగా కనపడకుండా పోతాయేమోనన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి. రాష్ట్రంలోని ప్రజలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే విజయోత్సవాల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం సంబురాలు చేసుకోవడమే విడ్డూరం అంటే, వేదికలపై గాయకులతో సినిమా పాటలు పాడించటం ఆంధ్రప్రదేశ్‌లోని రికార్డు డ్యాన్స్ సంప్రదాయాలను చూసినట్టే ఉన్నది. అంతేకాదు, ఈ సంబురాలు తెలంగాణ సంస్కృతిని అవమానించినట్టుగా ఉన్నాయి. కాబట్టి తెలంగాణ సమాజం జాగృతమై కాంగ్రెస్ నేతల కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఉద్యమ సారథి, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని వింత పోకడలకు పోతున్న సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ ఆనవాళ్లను కనుమరుగు చేయడానికి ప్రయత్నిస్తున్నారనడంలో సందేహం లేదు. ఆయన పాలన తెలంగాణ అస్తిత్వానికే ప్రమాదం తెచ్చేలా ఉన్నది. తెలంగాణ ప్రజలు అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు మళ్లీ ఉద్యమ బాట పట్టాల్సిన అవసరం వస్తుందేమో.

# ఇంకెన్నాళ్లు రైతుల నిర్బంధం?

చట్టం ముందు అందరూ సమానమే. ఈ సంగతి ఎన్నో న్యాయ పోరాటాల్లో నిగ్గుదేలిన సంగతి తెలిసిందే. కానీ, సమానత్వం అనేది చట్టానికి భాష్యం చెప్పే తీర్పరి వ్యవస్థ మీద కొంత, దానిని ప్రభావితం చేసే ప్రభుత్వ వ్యవస్థల మీద కొంత ఆధారపడి ఉంటుంది. ఆ రెండింటి ప్రభావంతో కొన్నిసార్లు హెచ్చుతగ్గులు కనిపిస్తుంటాయి. ముఖ్యంగా బెయిలు విషయంలో ఇది ప్రస్ఫుటంగా కనిపిస్తుంటుంది. నెలరోజులకు పైగా జైలులో మగ్గుతున్న లగచర్ల రైతుల విషయంలో ఈ వ్యత్యాసం మరోసారి మన ముందుకువచ్చింది. సర్కారు వెన్నుపోటు పొడిచిందనే ఆగ్రహంతో తిరగబడ్డందుకు నెల రోజులకు పైగా 24 మంది రైతులు కటకటాల వెనుక బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న సంగతి తెలిసిందే. మొన్నకు మొన్న ఓ రైతు ఖైదీకి గుండెజబ్బు వస్తే పశువులను సంతకు తోలినట్టు సంకెళ్లు వేసి దవాఖానకు తరలించిన దృశ్యం మనం మరచిపోలేం. నిర్బంధంలో వారు ఎదుర్కొంటున్న దుర్భర స్థితిని అది కండ్లకు కట్టింది. రైతులు తమ వద్దకు వచ్చిన అధికారులపై కోపం చూపారు. కానీ, అసలు సిసలు కారకులైన ప్రభుత్వ పెద్దలు మాత్రం తమ ఎజండాను తెరవెనుక నుంచి నడిపిస్తూనే ఉన్నారు. దాడి వల్ల సమస్య తీరకపోగా కేసులు మెడకు చుట్టుకొని రైతుల బతుకు నరకమైపోయింది. రైతుల కుటుంబాల పరిస్థితి ఎక్కే మెట్లు, దిగే మెట్లు అన్నట్టుగా తయారైంది. బెయిలు ఇవ్వడం తప్పనిసరి, జైలుకు పంపడం అనేది మినహాయింపుగా ఉండాలని సుప్రీంకోర్టు పదే పదే చెప్తున్నది. ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కేసులోనూ, ప్రొఫెసర్ సాయిబాబా కేసులోనూ ఇదే సంగతిని పునరుల్లేఖించింది. ఈ లగచర్ల రైతుల బెయిలు కోసం ఎంతగా ప్రయత్నిస్తున్నా లభించడం లేదు. ప్రముఖులు ఇలా వెళ్లి అలా తిరిగివస్తారు. కానీ,



అమాయకులైన అన్నదాతలు మాత్రం దిక్కులేని పక్షుల్లా జైలు గోడల వెనుక దిగులుగా గడుపుతున్నారు. పలుకుబడి కలిగిన వ్యక్తులకు బెయిలు ఇవ్వడంపై ఎవరికీ అభ్యంతరం ఉండదు. లగచర్ల రైతులకు ఎందుకివ్వడం లేదు అనేదే ప్రశ్న. రైతులు కేసును తారుమారు చేస్తారా? నీరవ్ మోదీలా, విజయ్ మాల్యాలా దేశం విడిచి పారిపోతారా? ఊరు దాటితే ఒడ్డున పడ్డ చేపలే కదా.. పోలీస్ స్టేషన్లో, కోర్టులో ధాటిగా మాట్లాడనైనా మాట్లాడలేరు. రేపు న్యాయస్థానం విచారణ జరిపి ఏ శిక్ష వేసినా ఎవరూ కాదనలేరు. దేనికైనా ముందు చార్జిషీటు దాఖలు కావాలి. కానీ, ప్రభుత్వం కుంటిసాకులతో సాగదీత ధోరణి అనుసరిస్తున్నది. బలమైన ఆధారాలుంటే చార్జిషీటు ఎందుకు దాఖలు చేయరనే వాదనలూ వినిపిస్తున్నాయి. తన అభీష్టాన్ని ప్రశ్నించి, ప్రతిఘటించినందుకు వీలైనన్ని రోజులు రైతులను జైల్లోనే మగ్గబెట్టాలనే మంకుపట్టుతో ప్రభుత్వం వ్యవహరిస్తున్నట్టు కనిపిస్తున్నది. ఇది ఏ మాత్రం క్షమార్హం కాదు. సామాజిక మాధ్యమాల్లోనూ దీనిపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. అంతా సమానమే కానీ, కొంతమంది కొంచెం ఎక్కువ సమానమన్న వ్యంగ్యోక్తికి అద్దం పట్టేలా తయారైంది లగచర్ల రైతుల కేసు. సర్కారు ఇప్పటికైనా తన మొండి వైఖరి మార్చుకొని బెయిలుకు మోకాలడ్డు పెట్టడం మానుకోవాలి. తాను వ్యవహరిస్తున్నది సామాన్యులైన రైతులతోననే సోయి తెచ్చుకుంటే మంచిది.

# రూపీ @ 84.91

ఆల్‌టైమ్ కనిష్ఠానికి దేశీయ కరెన్సీ

మరో 11 పైసలు పతనం



రూపాయి విలువ మరింత క్షీణించింది. సోమవారం ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్‌తో పోల్చితే రూపీ మారకం విలువ ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది. ఈ ఒక్కరోజే మరో 11 పైసలు పడిపోయి మునుపెన్నడూ లేనివిధంగా 84.91 స్థాయికి పతనమైంది. పెరిగిన అమెరికా బాండ్ ఈల్డ్స్, దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాలు, దిగుమతిదారుల నుంచి డాలర్లకు డిమాండ్.. రూపీని కూలదోశాయని ఫారెక్స్ ట్రేడర్లు చెప్తున్నారు. ఇక ఉదయం ఆరంభంలో రూపీ ట్రేడింగ్ 84.83 వద్ద మొదలైంది. ఈ క్రమంలోనే ఒకానొక దశలో 84.93 స్థాయికి తగ్గింది. అయితే చివర్లో కాస్త కోలుకొని 84.91 వద్ద స్థిరపడింది. శుక్రవారం కూడా రూపాయి 8 పైసలు కోల్పోయి రికార్డు స్థాయిలో 84.80 వద్ద ముగిసిన విషయం తెలిసిందే. కాగా, గతకొద్ది రోజులుగా ఫారెక్స్ మార్కెట్‌లో డాలర్ ముందు రూపాయి వెలవెలబోతూనే ఉన్నది. దీంతో దేశీయ దిగుమతులు భారంగా మారుతున్నాయి. పరిస్థితులు మరింత దిగజారకుండా రిజర్వ్ బ్యాంక్, కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

# తగ్గిన బంగారం మెరుపులు

మరో రూ.1,150 దిగిన తులం ధర



బంగారం ధరలు క్రమంగా దిగొచ్చాయి. దేశీయంగా పెళ్లిళ్ల సీజన్ ముగియడం, స్టాకిస్టులు, రిటైలర్లు అమ్మకాలకు మొగ్గుచూపడంతో వరుసగా రెండోరోజు సోమవారం కూడా ధరలు భారీగా తగ్గాయి. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.1,150 తగ్గి రూ.79 వేల దిగువకు పడిపోయి రూ.78, 350 వద్ద ముగిసింది. అంతకుముందు ఇది రూ.79,500గా ఉన్నది. బంగారంతో పాటు వెండి కూడా తగ్గింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు నిలిచిపోవడంతో కిలో వెండి రూ.300 దిగి రూ.92,500గా నమోదైంది. గత రెండు సెషన్లలో కిలో వెండి ఏకంగా రూ.4,500 తగ్గినట్లు అయింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ నూతన ఆర్థిక సంస్కరణలతో కొనుగోలుదారుల్లో అనిశ్చిత పరిస్థితి నెలకొన్నదని, దీంతో అమ్మకాలకు మొగ్గుచూపడం ధరలు తగ్గాయని ట్రేడర్ వెల్లడించారు. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 2,678.50 డాలర్లకు చేరుకోగా, వెండి 31.11 డాలర్ల వద్ద ఉన్నది.

# చుట్టుముట్టిన ఫెడ్ భయాలు

సెన్సెక్స్ 385, నిఫ్టీ 100 పాయింట్ల పతనం




దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ నష్టాలోకి జారుకున్నాయి. ఈ వారంలో వడ్డీరేట్లపై అమెరికా ఫెడరల్ రిజర్వు నిర్ణయం తీసుకునే అవకాశం ఉండటంతో మదుపరులు అమ్మకాలకు మొగ్గుచూపారు. ఫలితంగా ఐటీ, మెటల్ రంగ షేర్లు తీవ్ర ఒత్తిడికి గురికావడంతో సెన్సెక్స్ 82 వేల పాయింట్ల దిగువకు పడిపోయింది. వీటికితోడు చైనా ఆర్థిక వ్యవస్థ మరింత బలహీనపడుతుండటం, రూపాయి మారకం విలువ చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోవడంతో మదుపరుల్లో సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీంతో ఒక దశలో 600 పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 384.55 పాయింట్లు కోల్పోయి 81,748.57 వద్ద స్థిరపడింది. మరో సూచీ నిఫ్టీ 100 పాయింట్లు కోల్పోయి 24,668.25 వద్ద ముగిసింది. ఆసియా, యూరోపియన్ మార్కెట్లు నష్టాల్లోకి జారుకోగా, అమెరికా ఫెడ్ సమావేశం నిర్ణయం కోసం మదుపరులు వేచి చూసే దోరణి అవలంభించడం వల్లనే సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయని దలాల్ స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. సూచీల్లో టైటాన్, అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, టీసీఎస్, ఎన్టీపీసీ, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, హెచ్‌యూఎల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ షేర్లు నష్టపోయాయి.

# 40 శాతానికి పైగా రిటర్న్స్ అందించిన ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ ఇవే..!




ప్రతి ఒక్కరూ తమ కుటుంబం, పిల్లల అవసరాల కోసం తమ ఆదాయంలో కొంత మొత్తం పొదుపు చేస్తుంటారు. అలా పొదుపు చేసిన మొత్తం వేర్వేరు పెట్టుబడి, మదుపు పథకాల్లో ఇన్వెస్ట్ చేస్తారు. ప్రత్యేకించి పిల్లల ఉన్నత విద్యాభ్యాసం, ఆడపిల్లల పెండ్లిండ్ల కోసం ఈ పెట్టుబడులు కొనసాగుతాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్లు, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్స్, మ్యూచువల్ ఫండ్స్, ఈక్విటీ మార్కెట్లు, బంగారం కొనుగోళ్లు, రియాల్టీ రంగంలో పెట్టుబడులు పెడుతుంటారు. మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (ఎస్ఐపీ) కింద ప్రతి నెలా క్రమం తప్పకుండా మదుపు చేస్తే గడువు ముగిసే నాటికి మంచి రిటర్న్స్ ఇస్తాయి. 2024లో సుమారు 10 ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో ఎస్ఐపీ పెట్టుబడులపై 40 శాతానికి పైగా రిటర్న్స్ అందించాయి. 150కి పైగా ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ 20 శాతానికి పైగా రిటర్న్స్ అందించాయి. ఈ ఏడాది కాలంలో ఇన్వెస్టర్లు 268 ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో సిప్ పెట్టుబడులు పెట్టారు. మోతీలాల్ ఓస్వాల్ మ్యూచువల్ ఫండ్స్‌లో నాలుగు టాప్ స్కీమ్స్ ఇందులో చోటు దక్కించుకున్నాయి. మోతీలాల్ ఓస్వాల్ మిడ్ క్యాప్ ఫండ్ 60.78 శాతం, మోతీలాల్ ఓస్వాల్ స్మాల్ క్యాప్ ఫండ్ 54.72 శాతం రిటర్న్స్ అందించాయి. మోతీలాల్ ఓస్వాల్ ఈఎల్ఎస్ఎస్ టాక్స్ సేవర్ ఫండ్ 49.23 శాతం, మోతీలాల్ ఓస్వాల్ లార్జ్ అండ్ మిడ్ క్యాప్ ఫండ్ 48.72 శాతం రిటర్న్స్ ఇచ్చాయి. ఇన్వెస్టర్లకు బంధన్ స్మాల్ క్యాప్ ఫండ్ 46.44 శాతం రిటర్న్స్ ఇచ్చింది. మోతీలాల్ ఓస్వాల్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ లో పెట్టుబడులపై 45.99 శాతం రిటర్న్స్ వచ్చాయి. ఇన్ వెస్కో మ్యూచువల్ ఫండ్ లో మూడు స్కీమ్స్ మంచి రిటర్న్స్ అందించాయి. ఇన్వెస్కో ఇండియా మిడ్‌క్యాప్ ఫండ్ 45.06 శాతం, ఇన్ వెస్కో ఇండియా స్మాల్ క్యాప్ ఫండ్ 42.29, ఇన్వెస్కో ఇండియా ఫోకస్డ్ ఫండ్ 40.88 శాతం రిటర్న్స్ ఇచ్చాయి. ఎల్ఐసీ మ్యూచువల్ ఫండ్ స్మాల్ క్యాప్ ఫండ్ 40.03 శాతం రిటర్న్స్ అందించింది. మరో 258 ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ -0.98 శాతం నుంచి 39.84 శాతం మధ్య రిటర్న్స్ అందించాయి.

# ఎడాపెడా రైటాఫ్‌లు






**పదేండ్లలో రూ.12.3 లక్షల కోట్ల రుణాలను రైటాఫ్ చేసిన బ్యాంకులు**

**ఒక్క ఏడాదిలోనే రూ.2.4 లక్షల కోట్ల లోన్లు తొలగింపు**

**అగ్రస్థానంలో నిలిచిన సర్కారీ బ్యాంక్ ఎస్బీఐ**

**పార్లమెంట్‌లో వెల్లడించిన కేంద్రం**

**మొండి బకాయిల ఊబిలో భారతీయ బ్యాంకింగ్ రంగం కూలబడింది. గడిచిన పదేండ్లలో ఆయా బ్యాంకులు రైటాఫ్ చేసిన రుణాల విలువ రూ.12 లక్షల కోట్లపైనే మరి. పార్లమెంట్ సాక్షిగా నరేంద్ర మోదీ సర్కారు చేసిన ఈ ప్రకటన.. దేశంలో బ్యాంకుల అవస్థలకు అద్దం పడుతున్నదిప్పుడు.**

భారతీయ బ్యాంకింగ్ రంగం మెడకు నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ లేదా మొండి బకాయిలు) గుదిబండలా తయారయ్యాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు అత్యంత ప్రధానమైన వాణిజ్య బ్యాంకులు గత పదేండ్లలో వదిలించుకున్న ఎన్‌పీఏల తీరే ఇందుకు నిదర్శనం. కేంద్రంలో నరేంద్ర మోదీ సర్కారు కొలువుదీరిన దగ్గర్నుంచి ఏకంగా రూ.12 లక్షల కోట్లకుపైగా లోన్లను బ్యాంకర్లు రైటాఫ్ చేశారు. 2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరం వరకు దేశీయ కమర్షియల్ బ్యాంకులు రూ.12.3 లక్షల కోట్ల రుణాలను ఖాతా పుస్తకాల నుంచి తొలగించినట్టు తాజాగా పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

### రూ.6.5 లక్షల కోట్లు...

గడిచిన ఐదేండ్లలో బ్యాంకుల్లో జరిగిన రైటాఫ్‌ల్లో అత్యధికం ప్రభుత్వ బ్యాంకులు చేసినవే కావడం గమనార్హం. ఏకంగా రూ.6.5 లక్షల కోట్ల లోన్లను ఎన్‌పీఏలుగా నిర్ధారించి ఖాతా పుస్తకాల నుంచి తీసేశాయి. ఇక గత ఆర్థిక సంవత్సరం (2023-24) బ్యాంకు రుణాల్లో ఒక శాతం రైటాఫ్‌ల కిందికే పోయాయి. ఈ నేపథ్యంలోనే కొత్త రుణాల్లో ప్రభుత్వ బ్యాంకుల వాటా 51 శాతానికి పడిపోయింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2022-23) ఇది 54 శాతంగా ఉన్నది. మరోవైపు ఈ ఏడాది సెప్టెంబర్ ఆఖరునాటికి ప్రభుత్వ బ్యాంకుల మొత్తం రుణాల్లో స్థూల నిరర్థక ఆస్తులు 3.01 శాతానికి పెరిగాయి. ప్రైవేట్ బ్యాంకుల్లో ఇవి 1.86 శాతమే.

### ఎస్బీఐ టాప్...

ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ).. లోన్ రైటాఫ్‌ల్లో టాప్‌లో ఉన్నది. గత పదేండ్లలో ఎస్బీఐ తమ ఖాతా పుస్తకాల నుంచి తీసేసిన రుణాల విలువ రూ.2 లక్షల కోట్లుగా ఉన్నది. ఆ తర్వాత పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) రూ.94,702 కోట్లతో కొనసాగుతున్నది. కాగా, లోన్ రైటాఫ్ అంటే రుణాలను తీసుకున్నవారిని పూర్తిగా వదిలేయడం కాదని, వారి నుంచి రుణ బకాయిలను వసూలు చేస్తామని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి చెప్తున్నారు. రికవరీ ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుందని అంటున్నారు. అయితే ఇచ్చిన రుణం, దానిపై వడ్డీ మొత్తాల్లో ఎంతో కొంతే చివరకు తిరిగొస్తుందని, కొన్ని కేసుల్లో బ్యాంకులు పెద్ద ఎత్తున నష్టపోయిన సందర్భాలూ ఉంటున్నాయని బ్యాంకింగ్ ఇండస్ట్రీ వర్గాలు పేర్కొంటున్నాయి. కోర్టులు, డెట్ రికవరీ ట్రైబ్యునళ్లు, సెటిల్మెంట్లు ఇలా అనేక ఖర్చుల్ని బ్యాంకులు భరించాల్సి వస్తున్నదని కూడా గుర్తుచేస్తున్నారు.

### ఇదీ సంగతి..

సామాన్యులు, సగటు వేతన జీవులు, చిరు వ్యాపారులు రుణాల కోసం వెళ్తే లక్ష ప్రశ్నలతో, సవాలక్ష విచారణలు, పరిశీలనలు చేస్తున్న బ్యాంకులు.. కార్పొరేట్లకు మాత్రం రెడ్ కార్పెట్ పరుస్తున్నాయి. అడిగిందే ఆలస్యం కోట్ల రూపాయల్లో లోన్లను మంజూరు చేస్తున్నారు. ప్రభుత్వాలు సైతం ఇందుకు వంత పాడుతున్నాయి. చివరకు తీర్చలేమని వారు చేతులెత్తేస్తే.. దివాలా ముసుగులో బ్యాంకర్లూ ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడుతున్నది. అవును.. బ్యాంకులు రైటాఫ్ పేరిట ఖాతా పుస్తకాలను క్లీన్ చేసుకుంటున్న రుణాల్లో బడా వ్యాపార, పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్లు పొందిన రుణాలే ఎక్కువ మరి. నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీ, విజయ్ మాల్యా తదితర కేసులే ఇందుకు ఉదాహరణ. బ్యాంకులను మోసం చేసి వేల కోట్ల రూపాయల రుణాలను తీసుకుని వీరంతా దేశం విడిచి పారిపోయిన సంగతి విదితమే. ఈ కేసులను సీబీఐ, ఈడీలు విచారిస్తుండగా.. విదేశీ కోర్టుల్లో న్యాయం కోసం పోరాడాల్సిన దుస్థితి నెలకొన్నది. 2018-19లో గరిష్ఠంగా రూ.2.4 లక్షల కోట్ల రుణాల రైటాఫ్. 2023-24లో 1.7 లక్షల కోట్లు. కొత్తగా రుణాలనిచ్చేందుకు వెనుకాడుతున్న ప్రభుత్వ బ్యాంకులు. ఈ సెప్టెంబర్ 30నాటికి పీఎస్‌బీల జీఎన్‌పీఏ రూ.3,16,331 కోట్లు. ప్రైవేట్ బ్యాంకుల్లో 1,34,339 కోట్లే. ఈ ఏడాది ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య ప్రభుత్వ బ్యాంకుల లోన్ రైటాఫ్ రూ.42,000 కోట్లు.

# ఎగుమతులు బెదుర్స్

## నవంబర్‌లో 5 శాతం తగ్గిన ఎక్స్‌పోర్ట్స్

దేశీయ ఎగుమతులు మళ్లీ నీరసించాయి. అక్టోబర్ నెలలో రెండంకెల వృద్ధిని నమోదు చేసుకున్న ఎగమతులు ఆ మరుసటి నెలలో ప్రతికూలానికి పడిపోయాయి. గత నెలలో ఎగుమతుల్లో వృద్ధి మైనస్ 4.85 శాతం తగ్గి 32.11 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ఇదే సమయంలో దిగుమతులు ఏడాది ప్రాతిపదికన 27 శాతం ఎగబాకి 69.95 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. వంటనూనెలు, ఎరువులు, పసిడి, వెండి దిగుమతులు పుంజుకోవడంతో వాణిజ్యలోటు చారిత్రక గరిష్ఠ స్థాయి 37.48 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఈ సందర్భంగా వాణిజ్య మంత్రిత్వ శాఖ కార్యదర్శి సునీల్ బర్త్వాల్ మాట్లాడుతూ..చమురు ధరల్లో హెచ్చుతగ్గుదలు కారణంగా ఎగుమతులపై ప్రతికూల ప్రభావం చూపాయన్నారు. గత నెలలో పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు 50 శాతం తగ్గి 3.71 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. చమురేతర ఉత్పత్తుల ఎగుమతులు రికార్డు స్థాయికి చేరుకున్నాయని, దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఎగుమతులు 800 బిలియన్ డాలర్లు అధిగమించే అవకాశాలున్నాయని ఆయన పేర్కొన్నారు.

### పసిడి దిగుమతులు హైజంప్...

పసిడి దిగుమతులు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. గత నెలలో భారత్ 14.86 బిలియన్ డాలర్ల విలువైన పసిడి దిగుమతైంది. క్రితం ఏడాది ఇదే నెలలో చేసుకున్న 3.44 బిలియన్ డాలర్లతో పోలిస్తే నాలుగు రెట్లు పెరిగింది. ముఖ్యంగా పండుగ సీజన్‌తోపాటు పెళ్లిళ్ల సీజన్ కూడా తోడవడంతో బంగారానికి అనూహ్యంగా డిమాండ్ నెలకొన్నదని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు పసిడి దిగుమతులు ఏడాది ప్రాతిపదికన 49 శాతం ఎగబాకి 49 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. గతేడాది ఇది 32.93 బిలియన్ డాలర్లుగా ఉన్నది. బంగారం 25 శాతం వార్షిక రిటర్నులు పంచింది. ప్రస్తుతేడాది అత్యుత్తమ పనితీరు కనబరిచిన ఆస్తులు ఇదే కావడం విశేషం. అంతర్జాతీయ దేశాల్లో అనిశ్చిత




పరిస్థితులు నెలకొనడం, బ్యాంకుల నుంచి డిమాండ్ అధికంగా ఉండటం, పుత్తడిపై దిగుమతి సుంకాలు తగ్గించడం కూడా డిమాండ్ పెరగడానికి ప్రధాన కారణమని విశ్లేషించింది. ప్రస్తుతేడాది బంగారం ధర 23 శాతం ఎగబాకి రూ.78,350కి చేరుకున్నది. ఏప్రిల్ నుంచి నవంబర్ మధ్యకాలంలో ఎగుమతులు 2.17 శాతం పెరిగి 284.31 బిలియన్ డాలర్లకు చేరుకోగా, దిగుమతులు 8.35 శాతం ఎగబాకి 486.73 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. దీంతో వాణిజ్యలోటు 202.42 బిలియన్ డాలర్లుగా ఉన్నది. అంతక్రితం ఏడాది ఇది 170.98 బిలియన్ డాలర్లు. గత నెలలో సర్వీసుల ఎగుమతులు 28.11 బిలియన్ డాలర్ల నుంచి 35.67 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. క్రూడాయిల్ దిగుమతులు 7.9 శాతం అధికమై 16.11 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.

# వ్యాపారాల్లో సవాళ్లు.. 100 బిలియన్ డాలర్ల క్లబ్ నుంచి అంబానీ.. అదానీ ఔట్..!




భారతీయ బిలియనీర్లు ముకేశ్ అంబానీ, గౌతం అదానీ సంపద తగ్గిపోయింది. వారిద్దరూ 100 బిలియన్ డాలర్ల క్లబ్ నుంచి ఔటయ్యారని బ్లూంబర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ పేర్కొంది. వ్యాపార పరంగా వారిద్దరికి ఎదురైన సవాళ్లే కారణమని వెల్లడించింది. రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ వ్యక్తిగత సంపద గత జూలైలో 120.8 బిలియన్ డాలర్లయితే, ఈ నెల 13 కల్లా 96.7 బిలియన్ డాలర్లకు పరిమితమైంది. రిలయన్స్ అనుబంధ రిటైల్, ఎనర్జీ రంగాలు ఆశించిన మేరకు రాణించక పోవడంతో ముకేశ్ అంబానీ వ్యక్తిగత సంపద తగ్గిందని బ్లూంబర్గ్ బిలియనీర్స్ తెలిపింది. ఇక అదానీ గ్రూప్ చైర్మన్ గౌతం అదానీ సంపద 122.3 బిలియన్ డాలర్ల నుంచి 82.1 బిలియన్ డాలర్లకు దిగి వచ్చింది. సౌర విద్యుత్ సరఫరా ఒప్పందాల కోసం భారత్ లోని వివిధ రాష్ట్ర ప్రభుత్వాల అధికారులకు ముడుపులు ఇచ్చారని అమెరికాలో కేసు నమోదు కావడంతో అదానీ గ్రూప్ సంస్థల షేర్లు భారీగా పతనం అయ్యాయి. అంతకు ముందు అమెరికా షార్ట్ షెల్లింగ్ సంస్థ హిండెన్ బర్గ్ రీసెర్చ్ కూడా అదానీ గ్రూప్ సంస్థలపై ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్ తన కంపెనీల షేర్ల విలువ కృత్రిమంగా పెంచిందని హిండెన్ బర్గ్ తెలిపింది. గౌతం అదానీ, ముకేశ్ అంబానీ వ్యక్తిగత సంపద నష్టపోయినా, దేశంలోని టాప్-20 బిలియనీర్ల సంపద 67.3 బిలియన్ డాలర్లు వృద్ధి చెందడం గమనార్హం. వారిలో ప్రముఖ పారిశ్రామికవేత్త శివ్ నాడార్ 10.8 బిలియన్ డాలర్లు, ఉక్కు పారిశ్రామికవేత్త సావిత్రి జిందాల్ 10.1 బిలియన్ డాలర్ల సంపద పెంచుకున్నారు.వ్యాపారాల్లో సవాళ్లు.. 100 బిలియన్ డాలర్ల క్లబ్ నుంచి అంబానీ.. అదానీ ఔట్..!

భారతీయ బిలియనీర్లు ముకేశ్ అంబానీ, గౌతం అదానీ సంపద తగ్గిపోయింది. వారిద్దరూ 100 బిలియన్ డాలర్ల క్లబ్ నుంచి ఔటయ్యారని బ్లూంబర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ పేర్కొంది. వ్యాపార పరంగా వారిద్దరికి ఎదురైన సవాళ్లే కారణమని వెల్లడించింది.

రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ వ్యక్తిగత సంపద గత జూలైలో 120.8 బిలియన్ డాలర్లయితే, ఈ నెల 13 కల్లా 96.7 బిలియన్ డాలర్లకు పరిమితమైంది. రిలయన్స్ అనుబంధ రిటైల్, ఎనర్జీ రంగాలు ఆశించిన మేరకు రాణించక పోవడంతో ముకేశ్ అంబానీ వ్యక్తిగత సంపద తగ్గిందని బ్లూంబర్గ్ బిలియనీర్స్ తెలిపింది. ఇక అదానీ గ్రూప్ చైర్మన్ గౌతం అదానీ సంపద 122.3 బిలియన్ డాలర్ల నుంచి 82.1 బిలియన్ డాలర్లకు దిగి వచ్చింది. సౌర విద్యుత్ సరఫరా ఒప్పందాల కోసం భారత్ లోని వివిధ రాష్ట్ర ప్రభుత్వాల అధికారులకు ముడుపులు ఇచ్చారని అమెరికాలో కేసు నమోదు కావడంతో అదానీ గ్రూప్ సంస్థల షేర్లు భారీగా పతనం అయ్యాయి. అంతకు ముందు అమెరికా షార్ట్ షెల్లింగ్ సంస్థ హిండెన్ బర్గ్ రీసెర్చ్ కూడా అదానీ గ్రూప్ సంస్థలపై ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్ తన కంపెనీల షేర్ల విలువ కృత్రిమంగా పెంచిందని హిండెన్ బర్గ్ తెలిపింది. గౌతం అదానీ, ముకేశ్ అంబానీ వ్యక్తిగత సంపద నష్టపోయినా, దేశంలోని టాప్-20 బిలియనీర్ల సంపద 67.3 బిలియన్ డాలర్లు వృద్ధి చెందడం గమనార్హం. వారిలో ప్రముఖ పారిశ్రామికవేత్త శివ్ నాడార్ 10.8 బిలియన్ డాలర్లు, ఉక్కు పారిశ్రామికవేత్త సావిత్రి జిందాల్ 10.1 బిలియన్ డాలర్ల సంపద పెంచుకున్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com